జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 02, మార్చి 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

**హూ కిల్డ్ బాబాయ్ అన్నది అందరికీ తెలుసు...**

- హంతకులు నడిపే పార్టీకి ఓటు వేయవద్దన్న డాక్టర్ సునీతా రెడ్డి
- తండ్రి హత్యపై న్యాయం కోరుతూ ప్రజా కోర్టును ఆశ్రయించిన పట్టువదలని వైయస్ వివేకా తనయ
- రంగు మారినా బుద్ధి మారని సాక్షి మీడియా
- బీసీలు అంటే అంత చులకనా జగన్మోహన్ రెడ్డి
- బీసీ మహిళకు టికెట్ అన్నావు... ఇప్పుడు మళ్లీ ఈ బేరసారాలు ఏంటి?
- నరసాపురం ఎంపీ రఘురామకృష్ణం రాజు

## సీబీఐకి తప్ప!

**హైదరాబాద్, మహానాడు:**



హూ కిల్డ్ బాబాయ్ అన్నది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్న నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు, ఒక్క సీబీఐ కి తప్ప అంటూ ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డిని ఎవరు చంపారో అందరికీ తెలిసినప్పటికీ, అందరూ నటిస్తూనే ఉన్నారు. నటనలో జీవిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా

మిగతా.. 2లో

# ఒక చేత్తో ఇచ్చి...
# మరో చేత్తో గిచ్చి

- గతంలో ఒక పేదవాడి కుటుంబ ఖర్చు పదివేలు
- జగన్ జమానాలో అది ఇరవైవేలు దాటింది
- జగన్ నాలుగున్నరేళ్ల పాలనపై భగ్గుమంటున్న జనం
- సంక్షేమం కాదు బాబోయ్ సంక్షోభం అంటున్న ప్రజలు
- ఇచ్చేది బెత్తెడు...తీసుకునేది బారెడు అంటూ గగ్గోలు
- మారిన పరిస్థితిపై ముఖ్యమంత్రికి నివేదిక
- జగన్ ఇటీవలి వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అంటున్న విశ్లేషకులు





(ఎం.ఎస్ రాజు)

ఆంధ్రప్రదేశ్ లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లయింది...మరి కొద్ది నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

ఇలాంటి కీలక తరుణంలో వైసిపి పాలన గురించి ప్రజలు ఏమనుకుంటున్నారు? జగన్ ఎన్నో ఆశలు పెట్టుకున్న సంక్షేమ పథకాలు గురించి ఏమంటున్నారు?

ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలనే ఆసక్తి రాజకీయ నేతలకే కాదు. అందరికీ ఉంటుంది.

మరి ఈ ప్రశ్నలను పార్టీలకు అతీతంగా ఉండే నిఖార్సైన కామన్ మ్యాన్ ని అడిగితే ఏమని సమాధానం చెబుతాడు? అలాగే ఏ ఎన్నికల్లోనైనా పార్టీ గెలుపోటముల్లో కీలకపాత్ర పోషించే మహిళా ఓటర్లను అడిగితే వాళ్లేం జవాబిస్తారు? ఎందుకంటే ఈ రెండు ప్రశ్నలకు వచ్చే సమాధానాల మీదే ..రాబోయే ఎన్నికల్లో వైసిపి భవితవ్యం ఆధారపడి ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

వచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలుపుబాట పట్టించేది సంక్షేమ పథకాలేనని, సిఎం జగన్‌తో సహా వైసిపి అభిమానులంతా ఇప్పటివరకూ ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. మరి జగన్ అంతగా నమ్ముకున్న ఈ సంక్షేమ పథకాల గురించి అసలు జనం ఏమనుకుంటున్నారు? నిజంగానే ఆయన ఆశపడుతున్నట్లు ఈ సంక్షేమ పథకాలే జగన్ ని మళ్లీ గెలుపు బాట పట్టిస్తాయా? మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తాయా? పరిస్థితి అంత సానుకూలంగా ఉందా? అంటే సహజంగా సమాధానం అవునని రావాలి. కానీ ప్రస్తుతం ఎక్కువమంది నుంచి అందుకు విరుద్ధమైన జవాబు వస్తుండటమే, సిఎం జగన్‌ని కలవర పెడుతున్నట్లు అర్థమవుతోంది. ఇటీవల కాలంలో బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న వ్యాఖ్యలు అందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

మొన్నటిదాకా వై నాట్ 175 అంటూ ఊదరగొట్టిన జగన్...ఆ తరువాత ఆ నినాదాన్ని పక్కనపెట్టేశారు. ఆ తరువాత అంతిమ గెలుపు మాత్రం మాదేననే ధీమా మాత్రం వ్యక్తం చేస్తూ వస్తున్నారు. అయితే అలాంటి జగన్ ఉన్నట్టుండి.. తిరుపతిలో జరిగిన ఓ 'ఎడ్యుకేషన్ సమ్మిట్'లో మాట్లాడిన మాటలు ఆ పార్టీ శ్రేణుల్నే నివ్వెరపరిచాయి. జగన్ ఈ వ్యాఖ్యలతో ఇప్పటివరకూ ఊహలపల్లకీలో ఊరేగుతున్న వైసిపి క్యాడర్, ఒక్కసారిగా ఆకాశం నుంచి పాతాళంలోకి పడ్డట్లయింది. కారణం.. తమ అధినేత జగన్ నోటి నుంచి అలాంటి మాటలు ఇప్పుడే కాదు ఎప్పుడూ వస్తాయని వారు ఊహించకపోవడమే! ఇంతకీ ఈ చర్చా వేదికలో సిఎం జగన్ ఏమన్నారంటే..."56 నెలలుగా అధికారంలో ఉన్నాను. నేను బెటర్‌గానే చేశానని అనుకుంటున్నా. ఎలాంటి విచారం లేదు. ఇప్పటికిప్పుడైనా సంతోషంగా దిగిపోతా"అని వ్యాఖ్యానించారు.తమ ప్రియతమ నేత, తమ పార్టీ అధినేత ఒక్కసారిగా అలా అంత బేలగా మాట్లాడటం చూసి ఖంగుతినడం వైసిపి అభిమానుల వంతయింది.

మరి ఉన్నట్టుండి సిఎం జగన్ ఎందుకు అలా మాట్లాడారు?...సహజంగా లోకల్ ఫీడ్ బ్యాక్ ని, జగన్ ఎప్పుడూ పట్టించుకోనరనే విషయం అందరికీ తెలిసిందే. మరి ఏ సోర్స్ ద్వారా ఏ విషయాలు తెలిస్తే జగన్ అలా మాట్లాడారు? అంటే రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజల మనోభావాలు ఎలాఉన్నాయనేది , ఖచ్చితంగా ఏదైనా గట్టి సోర్స్ ద్వారానే ఆయనకి తెలిసి ఉండాలి! అందుకే ఆయన అలా మాట్లాడి ఉండాలని మెడ మీద తల ఉన్న ఎవరైనా

మిగతా.. 2లో

## నిజం కోసమే
## ఈ.. పేపర్

నిజం గెలవాలి. గెలుస్తుంది. ఎప్పుడూ?.. ఏళ్లూ పూళ్లూ అయిన తర్వాత!

ఆలోగా అబద్ధం బాటా చెప్పులేసుకుని ప్రపంచమంతా తిరిగొస్తుంది. అప్పటికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. అది వ్యక్తులకయినా, వ్యవస్థకయినా, సమాజానికయినా! ఆ నష్టం జరగకూడదనే 'మహానాడు" ఈ-పేపర్ ప్రయత్నం. సమాజంలోని కొన్ని వర్గాలు మా ప్రయత్నంతో మారతారన్న వెర్రి భ్రమలు మాకు లేవు. సమాజాన్ని మార్చాలన్న పనికిరాని వృధా ప్రయత్నాలేమీ చేయం. కానీ అక్షరనిజాలు చెప్పడం ద్వారా, వారిలో కొంతమేరకయినా మార్పు తీసుకు రావాలన్నదే మా ప్రయత్నం. పొగడ్తలకు అలవాటుపడే పాలకులకు నిజాలు నచ్చవు. పాలకులకే కాదు. భ్రమల్లో జీవించే వారికీ నిజాలు చేదుగానే అనిపిస్తాయి, విని పిస్తాయి. అయినా సరే మేం "అన్నీ నిజాలే చెబుతాం. అబద్ధం చెప్పం" అన్న ట్యాగ్‌లైన్ తీసుకున్నాం. ఇందులో కష్టనష్టాలుంటాయని తెలుసు. బెదిరింపులు-ఒత్తిళ్లు ఉంటాయనీ తెలుసు. ఎవరికీ భయపడం.

సీఐడీ కేసులూ గట్రాలకు భయపడేది లేదు. ఎవరిపైనా పనిగట్టుకుని బురదచల్లడం మహానాడు లక్ష్యం కాదు. నిజాలు రాయలేని నిస్సహాయ కాలంలో, నిజాలు సమాధి కాకుండా నిలబెట్టి, నిలదీసేందుకు మహానాడు వస్తోంది. ఉన్నది ఉన్నట్లు-విన్నది విన్నట్లు అచ్చొత్తుతాం. అన్నిటికీ సిద్ధపడే ఈ-పేపర్ యుద్ధంలోకి దిగాం. మాకు పాలకులిచ్చే ప్రకటనలు అవసరం లేదు. రాజ్యం విసిరే కాంట్రాక్టులతో పనిలేదు. ఇప్పుడున్న

మీడియా-ఎలక్ట్రానిక్- సోషల్‌మీడియా పోకడలను గమనిస్తూ, సొంత పంథాతో పయనిస్తాం. రొటీన్‌కు భిన్నంగా వెళతాం. ప్రజల అవసరాల మేరకే పత్రిక పయనిస్తుంది. పత్రికంటే ఇలాగే ఉండాలి. ఇన్ని పేజీలు ఉండాలి అనే మూస పద్ధతికి స్వస్తి చెప్పి, కొత్త తరహాలో ప్రజలకు ఏది అవసరమో అది మాత్రమే ఇస్తాం. సోషల్‌మీడియా ఇప్పుడు ప్రజాస్వామ్యానికి ఫిఫ్త్ ఎస్టేట్. ప్రింట్‌మీడియాతో పోలిస్తే ఈ అయిదో స్తంభంతో అద్భుతాలు సృష్టించే అవకాశాలెక్కువగా ఉంటాయి. ఆ సాంకేతికతను అందిపుచ్చుకుని జనక్షేత్రంలో అడుగులేస్తాం. ఇప్పుడు చాలా ఈ-పేపర్లు ఉన్నాయి.

ఇక మహానాడుతో పనేమిటి అనుకునేవారికి... మా అక్షర అస్త్రాలే సమాధానం చెబుతాయి. మాకు కావలసిందల్లా మీ సహకారం మాత్రమే.


సే-లవ్

(మార్తి సుబ్రహ్మణ్యం)

## రాబందులకెందుకు...
## రైతుబంధు?

- బడా పారిశ్రామికవేత్తలు, నేతలు, బిల్డర్లకూ పెట్టుబడి సాయం ఎందుకు?
- వేలు, లక్షల జీతగాళ్లకూ రైతుబంధు ఇస్తారా?
- వందల కోట్లు ఖర్చు పెట్టే నేతలకూ రైతుబంధు ఇవ్వాలా?
- ఆదాయపన్ను చెల్లించే బడా రైతులకెందుకు పెట్టుబడి సాయం?
- 50 ఎకరాలున్న వారికీ రైతుబంధు ఇవ్వడం సమంజసమా?
- ప్రజల సొమ్ము పప్పుబెల్లాల్లా పంచుతున్న పాలకులు
- కష్టం కౌలు రైతులది.. కాసులు బడా రైతులకా?
- పేదరైతులకు పెట్టుబడి సాయం అందిస్తేనే ఫలితం
- రైతుబంధుపై పరిమితులు విధించేందుకు భయమెందుకు?
- 5-10 ఎకరాల రైతులకే రైతుబంధు ఇవ్వడం సమంజసం
- రైతుబంధు పరిమితులపై చర్చకు భయపడుతున్న సర్కార్
- అభిప్రాయసేకరణకు అవకాశం ఇవ్వని పాలకులు
- ఉమ్మడి రాష్ట్రంలో మద్యనిషేధంపై చర్చ పెట్టి నిర్ణయం తీసుకోలేదా?
- రైతుబంధు పరిమితులపై మేధావులు, విద్యావంతులు, రైతుసంఘాలతో చర్చ పెట్టరా?
- ఇంతకూ రైతుబంధు పేద రైతులకా? ధనిక రైతులకా?

4లో..



## షర్మిలతో ఎవరికి లాభం?
## ఎవరికి నష్టం?

- క్రైస్తవ, ముస్లిం ఓట్లు చీలిస్తే టీడీపీకే లాభం
- షర్మిల మాటలతో వైకాపాకు నష్టం
- గతంలో పవన్ వలన టిడిపికి నష్టం జరిగినట్లే... ఈసారి షర్మిల వలన జగన్‌కి నష్టం
- వైకాపా ఉక్కిరిబిక్కిరి

(పిపిఎన్)

2019 ఎన్నికల్లో షర్మిల తెలంగాణలో ఉండే. వైకాపాకు ఆంధ్రా స్టార్ క్యాంపెనర్ ఆమెతో పాటు మోహన్ బాబు, ఆలీ, జీవిత రాజశేఖర్, పృధ్వీ వంటి వారు స్టార్ క్యాంపెనర్. వీరు అన్నకు అనుకూలంగా ప్రచారం చేసిన వారే. తెలంగాణ వ్యక్తులకు

మిగతా.. 2లో



## వివేకా హత్యలో జగన్ పాత్రపై
## విచారణ జరగాలి

- నిర్దోషి అయితే వదిలేయాలి
- నాన్నను గొడ్డలితో చంపారని జగనన్నకు ఎలా తెలుసు?
- జగనన్న పార్టీ వైసీపీకి ఓటు వేయవద్దు
- షర్మిల ఒక్కరే నాకు అండ
- అవినాష్ రెడ్డికి శిక్ష పడాలి.. పడుతుంది
- మీడియాతో వైఎస్ వివేకా కుమార్తె సునీతారెడ్డి

2లో..

## పవన్‌కు మరో ప్రత్యామ్నాయం లేదు!

(భోగాది వెంకట్రాయుడు)

రానున్న సార్వత్రిక ఎన్నికలలో 24 అసెంబ్లీ, 3 లోకసభ స్థానాలకు పోటీ చేయాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయించడం ఆ నిర్ణయాన్ని తాడేపల్లిగూడెం లో మొన్న జరిగిన టీడీపి -జనసేన ఉమ్మడి సభలో పవన్ కళ్యాణ్ గట్టిగా సమర్ధించుకోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తాయి.

ఈ పరిణామం సహజం కూడా. జనసేన పార్టీని స్థాపించిన 2014 లోనే ఈ సంఖ్యను చంద్రబాబు ముందు పవన్ కళ్యాణ్‌పెట్టి

మిగతా.. 4లో



## కాళేశ్వరం కాదు... తెలంగాణ పాలిట శనీశ్వరం

8లో..

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 02, మార్చి 2024

# ఒక చేత్తో ఇచ్చి... మరో చేత్తో గిచ్చి

మొదటిపేజీ తరువాయి..

ఊహించవచ్చు. మరి తాను ఇంతగా కష్టపడి ఇస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ఏమయ్యాయి? ఎంతో సానుకూలంగా ఉండాల్సిన పరిస్థితులు ఎందుకు ఇంత ప్రతికూలంగా మారాయి? అంటే ఈ ప్రశ్నలకు అన్ని వైపుల నుంచి వినిపిస్తున్న సమాధానం ఒకటే. అదేమిటంటే జగన్ పాలన ఒక చేత్తో ఇచ్చి...మరో చేత్తో గిచ్చినట్టు ఉందని!

అదెలాగంటే... జగన్ ప్రభుత్వం గొప్పగా చెప్పే నవరత్నాలు ఉండే ప్రధాన సంక్షేమ పథకాలు... వైఎస్సార్ రైతు భరోసా- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ- అమ్మఒడి- పింఛన్ల పెంపు- పేదలందరికీ ఇళ్లు ఫీజు రీయింబర్స్ మెంట్- వైఎస్సార్ జలయజ్ఞం- మద్యపాన నిషేధం అని తెలిసిందే. అయితే మొదట్లో ఈ పథకాల పట్ల రాష్ట్ర ప్రజల్లో ఉన్న సానుకూలత, క్రమంగా ఆవిరవుతూ వస్తున్న పరిస్థితి. జగన్ సర్కారు సగర్వంగా చెప్పుకొంటున్న సంక్షేమ పథకాలపై, ప్రస్తుతం ఎక్కువ శాతం మంది మహిళలు పెదవి విరుస్తున్నారు. కారణం... జగన్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త కొత్త పన్నులను విధిస్తుండం. రెండు.. ఆ పథకాల అమలులో ఉన్న లోపాలు, ఈ పరిస్థితికి దారితీసినట్లు కనిపిస్తోంది. సరే పథకాల అమలులో లొసుగుల విషయం పక్కనబెట్టినా.. పన్నులు,ధరల విషయంలో జగన్ బాదుడు మామూలుగా లేదని వారు వాపోతున్నారు. అసలు ఈ బాదుడు భరించేకంటే.. ఆ సంక్షేమ పథకాలు తీసేసినా పర్లేదనే వరకు, వారి ఆవేదన చేరిందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

జగన్ ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చెత్త పన్ను తో పాటు.. పెరిగిన ఇంటి పన్నులు,కరెంటు చార్జీలు,బస్ చార్జీలు వైసిపి మద్దతుదారుల్లోనూ అసంతృప్తి సెగలు రేపుతున్నాయి. సిమెంట్, ఇసుక, ఇనుము ధరలు భారీగా పెరిగిపోవడం పై అసంతృప్తి జ్వాలలు భగ్గుమంటున్నాయి. జగన్ సర్కార్ అధిక ధరలతో అందచేస్తున్న చిత్రవిచిత్రమైన బ్రాండ్ల మద్యంతో, అటు ఇల్లూ ఒళ్లూ రెండూ గుల్లయిపోతున్నాయి. సంక్షేమ పథకాలంటూ జగన్ ఒక చేత్తో ఇచ్చినట్టే ఇస్తూ , మరో చేత్తో ఇలా అంతకు పదింతలు తమనుంచి లాక్కుంటూ బతుకులు భారం చేసేశారని మహిళలు మండిపడుతున్నారు.

సంక్షేమ పథకాలంటూ జగన్ బటన్ నొక్కుడేమో గాని.. రాష్ట్రంలో నిరుపేదలు, కార్మికులు,చిరుద్యోగులు,మధ్య తరగతి ప్రజలు ఇలా అన్ని వర్గాల వారికి , బతుకు భారంగా మారిందని వాపోతున్నారు.పెరిగిన ధరలు,పెంచిన పన్నులతో నలుగురు సభ్యులుండే చిన్న కుటుంబానికి .. వైసిపి రాక ముందు నెలకు సుమారు 10 వేలు ఖర్చయితే.. ఇప్పుడు 20 వేలు దాటిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏమి చేసినా ఇంటి ఖర్చు తగ్గించుకోవటానికి వీలు లేకుండా పోయిందని, ఇందుకు జగన్ వైఖరే కారణమంటూ మండిపడుతున్నారు.

ఒకవైపు ప్రతినెలా ఉద్యోగుల జీతాల విడుదల ఒక ప్రహసనంగా మారిపోవడం, మరోవైపు అనేక పథకాలకు బకాయిలు పెండింగ్ లో ఉండటం, సిఎం జగన్ ప్రతిష్టను దారుణంగా దెబ్బతీస్తున్నాయి. ఆసరా పథకాన్నే తీసుకుంటే.. కోటి మంది డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అనేది ఇప్పుడు సోదిలోకే






లేకుండా పోయింది. సంక్షేమ పథకాల లెక్కల ప్రకారం.. ఆసరా పథకం కింద డ్వాక్రా మహిళల ఖాతాలలో జనవరిలో సొమ్ములు జమ కావాల్సి ఉండగా... ఫిబ్రవరి మధ్యకు వచ్చినా వాటి ఊసేలేదు. అలాగే జగనన్న విద్యాదీవెన పథకం నిధుల విడుదల కూడా, వాయిదాల మీద వాయిదాలు పడుతోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఎంతో పేరుతెచ్చిన ఆరోగ్యశ్రీ పథకం అమలు కూడా, జగన్ హయాంలో నామమాత్రంగా మారిపోయిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రైవేటు ఆసుపత్రులకు పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడంతో, అవి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేశాయి. పెండింగ్ బిల్లులు చెల్లిస్తే తప్ప, ఉచిత వైద్యం చేసేది లేదని హూం వేశాయి. ఫలితంగా వైఎస్ ఎంతో గొప్ప లక్ష్యంతో ప్రారంభించిన ఆరోగ్యశ్రీ.. సొంత కొడుకు జమానాలో ఆనారోగ్యశ్రీగా మారటం, కచ్చితంగా వైఎస్‌కు అప్రతిష్టనే నన్నది మనం మనుషులు అన్నంత నిజం!

జగన్ ప్రభుత్వం ఎన్నో ఆశలు పెట్టుకున్న సంక్షేమ పథకాలు ఏదోరకంగా అమలవుతున్నా.. ఆ స్థాయిలో మహిళల్లో అసంతృప్తి సెగలు రేగుతుండటం వైసిపి మద్దతుదారుల్లో ఆందోళన పెంచుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో సానుకూలత అంతా ఆవిరై, ఆగ్రహావేశాలు రగులుతుండటంపై ఏం చెయ్యాలో తోచక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటివరకూ సవాళ్లు- ప్రతిసవాళ్లతో ధీమా కనబర్చిన జగన్, తన ఐటీవలి ఓటమి వ్యాఖ్యలతో అదంతా మేకపోతుగాంభీర్యమేనని తేల్చేసినట్లయింది.

మరి ఈ పరిస్థితిని జగన్ ఎలా అధిగమిస్తారు ? దీనికి జగన్ దగ్గర మంత్రదండం ఏమైనా ఉందా? లేక ఎంతోమంది కాకలు తీరిన రాజకీయ యోధులు సైతం, కాల ప్రవాహంలో కనుమరుగైనట్లు... తాను కూడా ఒన్ టైమ్ వండరర్ గానే మిగిలిపోతారా?...లేక తానే చెప్పుకొంటున్నట్లు అర్జునుడి లాగా విజయ శంఖారావం పూరిస్తారా ?...ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు మరికొద్ది నెలల్లోనే లభించనున్నాయి.

# షర్మిలతో ఎవరికి లాభం? ఎవరికి నష్టం?

మొదటిపేజీ తరువాయి..

ఆంధ్రా ప్రభుత్వం సలహాదారు పదవులు ఇచ్చారు. ఇవన్నీ దాచేసి.. ఇపుడు ప్రాంతీయ తత్వం తెలంగాణ లో ఉండి , ఇక్కడికి వచ్చి పోయేవారు స్టార్ క్యాంపెనర్ అంటూ... మిమ్మల్నే నమ్ముకున్నా.. మీరే స్టార్ క్యాంపెనర్అంటూ.. విలువలు లేని కబుర్లు. షర్మిల వలన ఎవరికి నష్టం అనేది హాట్ టాపిక్. ముందుగా ఓటర్ల రకాలు చూస్తే.. పార్టీ సంస్థాగత ఓటర్లు, ప్రభుత్వ అనుకూల ఓటర్లు, ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లు, అమ్ముడుపోయే ఓటర్లు, తటస్థ ఓటర్లు %d% ట్రెండ్ ఓటర్లు, టిడిపి వైకాపా (గతంలో కాంగ్రెస్) కుల %c% విధానాల పరంగా పార్టీ సంస్థాగత ఓటర్లు ఇరు పార్టీలకు 30% ఉన్నారు. పార్టీ విధానాలతో సంబంధం లేకుండా ఎంత ప్రలోభ పెట్టినా వీరు ఆ పార్టీలకే ఓటు వేస్తారు. బానిస ఓటర్లు అనొచ్చు. అధికార పార్టీ విధానాలు పథకాలు వలన లబ్ధిపొందిన వారు ప్రభుత్వ అనుకూల ఓటర్లు. అధికార పార్టీ విధానాలు/ చెప్పినవి చేయకపోవడం వలన నష్టపోయిన నిరాశపడిన వారు ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లు. చివరి రోజున ఎవరు ఎక్కువ డబ్బు ఇస్తే వారికి ఓటు వేసే వారు అమ్ముడుపోయే ఓటర్లు

ప్రధాన పార్టీల మంచి చెడులు చూసి రాష్ట్ర ప్రయోజన కోణంలో ఓటు వేసే వారు తటస్థ ఓటర్లువి పార్టీ గెలిచే అవకాశం ఉంది అని భావిస్తే ఆ పార్టీ వైపు మొగ్గు చూపే ఓటర్లు ట్రెండ్ ఓటర్లు. ప్రస్తుతం జగన్ సర్కార్ పాలనలో సంక్షేమ పథకాల లబ్ధిదారులు 85% కుటుంబాలే ప్రభుత్వ అనుకూల ఓటర్లు అని పంచిన నగదే తమ బలం అని వైకాపా అంచనా. సంక్షేమ పథకం అందుకున్న ప్రతి కుటుంబంలో, బాధిత వర్గాలు ఆశించి నిరాశ పడిన వర్గాలుగా ఉన్న వారు, ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లు కాబట్టి.. అదే సమయంలో గతం కన్నా ఎక్కువ సంక్షేమం ఇస్తాం అన్నారు కాబట్టి కలిసొస్తుంది అనేది టిడిపి అంచనా. షర్మిల ప్రసంగం వాడిగా వేడిగా ఉంది. నాడు అన్న ప్రతిపక్షం పై ఎక్కుపెట్టిన బాణం.. నేడు ప్రతిపక్షానికి ఆయుధం అయింది. ఒక్కో మాట నిప్పు కణిక. అభివృద్ధి ఇచ్చిన మేనిఫెస్టో హామీలు వైఎస్ ఆశయాలు.. భాజపాతో అంతర్గత పొత్తు, హోదా విభజన హామీలు, దళితులపై దాడులు నమ్మిన వారిని మోసం వంచన వగైరా వంటి అంశాలు.. షర్మిల మాటలు. వాస్తవానికి ఇవి కొత్తవి కాదు. గత నాలుగేళ్లుగా ప్రతిపక్షం చెబుతున్న మాటలు అయితే షర్మిల వలన ఆ %x%ఎజ్ఞాఖి% ఉంటుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిక వలన లేదా జగన్ వ్యతిరేక విధానాల వలన టిడిపికి ఓటు వేయాలి అనుకునే వారు కొందరు, షర్మిలకు వేయడం వలన టిడిపికి నష్టం జరిగే అవకాశం ఉంది అని కొందరి వాదన. షర్మిల ప్రధానంగా సంక్షేమం వైఎస్ ఆశయాలు దళితులు మైనారిటీలు అనే అంశాలపై ఫోకస్ ఎక్కువ కనపడుతోంది. వీరు ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లు కాదు. జగన్ అనుకూల ఓటర్లు. కాస్తో ఇస్తోకో షర్మిల మాటలతో ఓటర్లుగా మారితే అది వైకాపాకు నష్టం. గతంలో పవన్ వలన టిడిపికి నష్టం జరిగినట్లే% ఈసారి షర్మిల వలన జగన్ కి నష్టం కలిగే అవకాశం ఎక్కువ. దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలు చూస్తే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలి అధికార పార్టీకి లబ్ధి అనే సూత్రం పనిచేయడం లేదు. వ్యతిరేక ఓటు %ఏకీఅంశ్రీఅఝ% అవుతోంది. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉంటే, ఆ అధికార పార్టీని ఓడించే పార్టీ వైపు జనం మొగ్గుచూపుతున్నారు. ఇక ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లుగా ఉన్న బాధిత నిరాశపడిన వర్గాల వారు, తమకు న్యాయం జరగాలి అంటే..గెలిచే పార్టీ వైపు ఉంటారు కనుక టిడిపికి పెద్దగా నష్టం ఉండదు. తెలంగాణ ఎన్నికలకు ముందుగానే లేదా ఏదాది క్రితం షర్మిల కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి ఉంటే.. షర్మిల వ్యాఖ్యల వలన రాష్ట్రంలో కచ్చితంగా భారీగా పుంజుకునే అవకాశం ఉండేది. అయితే కాంగ్రెస్ లక్ష్యం ఈ ఎన్నికలు కాదు. వైకాపాను ఓడిస్తే ఆ ఓట్లు తదుపరి ఎన్నికలలో బదిలీ అయ్యేది తమ పార్టీకే గనుక.. ఏ రకంగా అయినా వైకాపాను ఓడించాలి అనేది కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం.

ఆ దిశగా రేవంత్ రెడ్డి సంకేతాలు కూడా పంపారు. వైకాపాలో ఉన్నా ఓడిపోతాం అనుకున్నవారు కాంగ్రెస్ వైపు వెళ్లి, కాంగ్రెస్ లో తమ స్థానం పదిలం చేసుకునే ఆలోచన కూడా కొందరు చేస్తున్నారు. ఈ సంఖ్య ఎంత అనేది వచ్చే నెలలో తెలుస్తుంది. షర్మిల వలన రాయలసీమలో ప్రత్యేకించి రెడ్డి ప్రాబల్యం ఉన్న జిల్లాలలో దళిత రెడ్డి ముస్లిం క్రిస్టియన్ ఓట్లను , షర్మిల చీల్చగలిగితే టిడిపికి అవకాశాలు మెరుగవుతాయి. ఇపుడు రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ షర్మిల. గత ఎన్నికల్లో అన్న వదిలిన బాణం రివర్స్ లో అన్నవైపు దూసుకు వచ్చింది. నిప్పులు మాత్రమే అయితే నీటి బాణం ఎక్కుపెట్టి ఆర్పవచ్చు. కానీ సుదర్శన చక్రం తరహా , ఫ్యాన్ కి మించిన స్పీడుతో రాష్ట్రమంతటా గిరాగిరా తిరుగుతోంది. వైకాపాను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఘాటైన విమర్శలు సంధిస్తుంటే, సమాధానం చెప్పుకోలేని వైకాపా శ్రేణులు.. చెల్లి అని కూడా చూడకుండా వ్యక్తిత్వహననానికి దిగడం, వారి నిక్కచ్చి వైఖరిని జనంలో వేలెత్తి చూపిస్తోంది. జగన్ సర్కార్ ఏమీ చేయకే ఇలా ఒంటి కాస్తో ఇస్తోకో మంచి చేసి ఉంటే, ఇంకెలా ఉండేవారో అనిపిస్తుంది.

## వివేకా హత్యలో జగన్ పాత్రపై

# విచారణ జరగాలి

ఢిల్లీ, మహానాడు:

తన తండ్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తన సోదరుడు, ఏపీ సీఎం జగన్ పాత్ర పై సీబీఐ విచారణ జరపాలని.. జగన్ సోదరి డాక్టర్ సునీతా రెడ్డి డిమాండ్ చేశారు. సీబీఐ కేసు ఇన్నాళ్లు ఎందుకు సాగుతుందో తనకు అర్థం కావడం లేదని ఆమె విస్మయం వ్యక్తం చేశారు. అవినాష్ రెడ్డికి తప్పకుండా శిక్ష పడుతుందని, షర్మిల ఒక్కరే తనకు కష్టకాలంలో అండగా నిలిచారని చెప్పారు తన తండ్రిని గొడ్డలితో చంపారని జగన్ కు ఎలా తెలిసిందని ప్రశ్నాస్త్రం సంధించారు. జగనన్న పార్టీ వైసీపీకి ఎవరూ ఓటు వేయవద్దని, నమ్మించి మోసం చేసేవారిని, సొంత అనుకున్న వారిని మట్టుపెట్టే వారిని శిక్షించాలని ప్రజలను కోరారు.



మీడియాతో సునీతారెడ్డి ఇంకా ఏమన్నారంటే.. మా తండ్రి వైఎస్ వివేకా 2019 మార్చి 14-15 రాత్రి ఐదేళ్ల క్రితం దారుణ హత్యకు గురయ్యారు. హత్య కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఐదేళ్లుగా కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఐదేళ్లు నా కుటుంబం ఎంతో ఇబ్బందిపడింది. నేను ఎక్కడికి వెళ్లినా వివేకా హత్యకేసు గురించే అడుగుతున్నారు. నాకు అండగా నిలిచిన మీడియా, పోలీసు, లాయర్లకు కృతజ్ఞతలు. నాకు సహకరిస్తున్న రాజకీయ నాయకులకు కూడా ధన్యవాదాలు. చంద్రబాబు, మహాసేన రాజేష్, సీపీఐ నేత నారాయణ, సీపీఎం నేత గఫూర్ వంటి చాలా మంది సహకరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల మద్దతు, తీర్పు నాకు కావాలి. సాధారణంగా హత్య కేసు 4, 5 రోజుల్లో తేలుతుంది. ఈ కేసు దర్యాప్తు మాత్రం ఏళ్లుగా కొనసాగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా నాన్న ఓటమి పాలయ్యారు. సొంతవాళ్లే మోసం చేసి ఓడించారని అనుకుంటున్నాం. ఓటమి పాలైన నా తండ్రిని మరింత అణచాలని చూశారు. మార్చురీ వద్ద అవినాష్.. నాతో మాట్లాడారు. పెదనాన్న 11.30 వరకు నాకోసం ప్రచారం చేశారని చెప్పారు. అలా ఎందుకు చెప్పారో అర్థం కాలేదు. ఒక్కోసారి హంతకులు మనమధ్యే ఉంటున్నా తెలియనట్లే ఉంటుంది.

వివేకా హత్యకేసును ఇంతవరకు తేల్చలేకపోతున్నారు. సీబీఐ దర్యాప్తుకు వెళ్లామని జగన్‌ను అడిగా. సీబీఐకి వెళ్తే అవినాష్ బీజేపీకి వెళ్తారని అన్నారు. అరెస్టు, ఛార్జిషీటుకు ఏదాది సమయం పట్టింది. కేసు దర్యాప్తు ఎందుకింత ఆలస్యం జరుగుతుందో అర్థం కావట్లేదు. సీబీఐ పైనా కేసులు పెట్టడం మొదలుపెట్టారు. కేసు దర్యాప్తు అధికారులపైనే కేసులు పెట్టి భయపెట్టారు. నిందితులను పట్టుకోవడంలో ఇంత జాప్యం ఏ కేసులో లేదు .

కర్నూలులో అవినాష్‌ను అరెస్టు చేయడానికి వస్తే ఉద్రిక్త వాతావరణం సృష్టించారు. అవినాష్ రెడ్డి అరెస్టు కోసం వెళ్లినపుడు కర్నూలులో ఏం జరిగిందో అందరికీ తెలుసు. సీబీఐ అరెస్టు చేయడానికి వెళ్లి వెనక్కి వచ్చిన సందర్భం ఎప్పుడైనా చూశామా? వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తు ఇప్పటికీ అక్కడే ఉంది. నాకు ప్రజాకోర్టులో తీర్పు కావాలి. జరిగిన ఘటనలు ప్రజల ముందు ఉంచితే నాకు న్యాయం జరుగుతుంది. ముందు సీబీఐ విచారణకు ఆదేశించిన పిటిషన్ ఎందుకు విత్ డ్రా చేసుకున్నారు?

కొత్త ప్రభుత్వం ఏర్పడక ముందే జగనన్న ఎందుకు విత్ డ్రా చేసుకున్నారు? శివశంకర్ రెడ్డి అరెస్టు తర్వాత మొత్తం కేసు మారిపోయింది. శివశంకర్ రెడ్డి అరెస్టు తర్వాత భయం మొదలైంది. అప్పటి నుంచే సీబీఐపై కేసులు పెట్టడం ప్రారంభించారు. విలువలు, విశ్వసనీయత పదేపదే అంటుంటారు. మాట తప్పను.. మడమ తిప్పను అంటుంటారు. మా నాన్న హత్య కేసులో ఏమయ్యాయి? వివేకాను చంపిన వారిని వదిలిపెడితే ఏం సందేశం వెళ్తుంది ?

మంచి, చెడుకు యుద్ధమంటున్నారు.. ఏది కరెక్టో వాళ్లే చెప్పాలి. పేదలు, పెత్తందార్లకు మధ్య యుద్ధమంటున్నారు. న్యాయం కోసం ఐదేళ్లుగా పోరాడుతున్నా.. పట్టించుకోవట్లేదు. సిబ్బందిపై కేసుల తర్వాత కడప నుంచి సీబీఐ అధికారులు వెళ్లిపోయారు. హైదరాబాద్ కు కేసు బదిలీ అయిన తర్వాతే కేసు విచారణ ప్రారంభమైంది. హత్యా రాజకీయాలు ఉండకూడదు. జగనన్న పార్టీ వైసీపీకి ఓటు వేయవద్దు. వంచన, మోసం చేసిన పార్టీకి ఓటు వేయవద్దు. తమ అనుకునే వాళ్లకే న్యాయం చేస్తారా? అవినాష్, భాస్కర్ రెడ్డి సీబీఐ విచారణలో ఉన్నారు. అవినాష్, భాస్కర్ రెడ్డిని అధికారంలో ఉన్నవాళ్లే రక్షిస్తున్నారు.

జగన్ పాత్రపై విచారణ జరగాలి, నిర్దోషి అయితే వదిలేయాలి. జగన్ కేసుల వల్లే నాన్న హత్య కేసును సాగదీస్తున్నారు. సీబీఐపై ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో నాకు తెలియదు. షర్మిల ఒక్కరే నాకు మొదటి నుంచి అండగా నిలిచారు. నాన్న హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరపాలి. నాన్నను గొడ్డలితో చంపారు అనే విషయం జగనన్నకు ఎలా తెలుసు? జగనన్నకు ఎలా తెలుసో విషయం బయటకి రావాలి. జగన్‌తో భేటీ అయినప్పుడు.. ఆయన మాట్లాడిన విధానం చూసి అప్పుడు అనుమానించలేదు. సొంత కుటుంబం మీద ఎవరికీ అనుమానం రాదు.

కానీ, ఒక్కో వాస్తవం బయటికి వస్తుంటే నమ్మాల్సి వచ్చింది. నా పైనే కేసులు పెట్టారంటే.. ప్రభుత్వం వెనుక ఉంది కాబట్టే పెట్టారు.

అవినాష్ రెడ్డికి శిక్ష పడాలి.. పడుతుంది. తప్పు చేసినవారు తప్పించుకోకూడదు. అందరినీ అనుమానించాల్సిందే.. విచారించాల్సిందే. నన్ను విచారణ చేసినట్లే అందరినీ విచారణ చేయాలి. విచారణ త్వరగా పూర్తి చేసి దోషులను గుర్తించాలి.

# హూ కిల్డ్ బాబాయ్ అన్నది అందరికీ తెలుసు... సీబీఐకి తప్ప!

మొదటిపేజీ తరువాయి..

రఘురామ కృష్ణంరాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... హంతకులకు రన్ చేసే పార్టీకి ఓటు వేయొద్దని వైయస్ వివేకానంద రెడ్డి ని ఎవరు చంపారో డాక్టర్ వైఎస్ సునీతా రెడ్డి చెప్పకనే చెప్పారన్నారు.

అలాగే నేను కూడా ఫలానా వ్యక్తి హత్య చేశారని చెప్పను. డిప్పమోసి అనేది ఉందాలి కదా అంటూ ఎదురు ప్రశ్నించారు. కేసు విచారణ జరుగుతుంటే ఎలా వివరాలు చెబుతారని గతంలో నాపై ఈ దరిద్రులు కేసు పెట్టారని ఆయన మండిపడ్డారు. వైఎస్ వివేకానంద రెడ్డిని ఎవరు చంపారో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమేనని పేర్కొన్న రఘురామకృష్ణంరాజు, ఎవడు ఎవడికి చెప్పి చేయమంటే, వాడు ఎవడికి చెప్పాడో, వాడు ఎవరికీ సుపారి కిల్లింగ్ ఆర్డర్ ఇచ్చాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు పై ఇప్పటివరకు న్యాయస్థానాలలో పోరాడిన డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి, ఇకపై ప్రజా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తా దన్నారు.

ప్రజలు ఐటీవల డబ్బులకు లొంగిపోతున్నారు. అయినా, ఇంకా వారిలో మంచితనం బ్రతికే ఉందేమో... వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు పై తీర్పు కోరడం ద్వారా వారిని పరీక్షించాలన్నారు. వైయస్ వివేకానంద రెడ్డిని ఎవరు వేశారో... ఎందుకు వేశారో అందరికీ తెలిసినప్పటికీ తెలియనట్టే ప్రజలు కూడా నటిస్తున్నారన్నారు. మా చిన్నాన్న ను చంపేశారని గతంలో బావురుమన్న జగన్మోహన్ రెడ్డి , స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సిబిఐ విచారణ ఎదుర్కోవాలని రఘురామ కృష్ణంరాజు డిమాండ్ చేశారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగిన రోజున హైదరాబాదులోని లోటస్ పాండ్ కు ఐదున్నర గంటలకు వచ్చిన ఫోను ఏడు గంటలకు వచ్చినట్టుగా ఎందుకు నాటకాలను ఆదారని ప్రశ్నించారు.

ఐదున్నర గంటలకే ఫోన్ వచ్చినట్లుగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లం రెడ్డి సిబిఐ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలం ఆడియో కోర్టు వద్ద సజీవ సాక్ష్యం గా ఉందన్నారు. ఫోన్ రిసీవ్ చేసుకున్నది ఎవరు?, పైకి రమ్మని పిలిచినది ఎవరు??, ఐదున్నర గంటలకు వచ్చిన ఫోను ను, ఏడు గంటలకు వచ్చిందని చెబితే కుదరదు. ఆ ఫోన్ వచ్చిన తర్వాత కిందకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎవరెవరికి ఫోన్ చేశారో వాటి వివరాలన్నీ ఉన్నాయని, సరైన సమయంలో అవన్నీ బయటకు వస్తాయన్నారు.

ఈ కేసులో ప్రధాన నిందితుడిగా అభియోగాలను ఎదుర్కొంటున్న దస్తగిరి పై రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులను బనాయించి జైల్లో నిర్బంధించింది. జైల్లో ఉన్న దస్తగిరిని వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడిగా అభియోగాలను ఎదుర్కొంటున్న శివశంకర్ రెడ్డి తనయుడు, జైల్లో కలిసి 20 కోట్ల రూపాయల డబ్బు ముట్ట చెబుతామని, సిబిఐ అధికారి రాంసింగ్ వేధింపులు భరించలేక 164 స్టేట్మెంట్ ఇచ్చానని చెప్పాలంటూ ఒత్తిడి చేశారు. శివశంకర్ రెడ్డికి ఈ హత్యతో అసలు సంబంధమే లేదని చెప్పమని కోరగా, దానికి దస్తగిరి నిరాకరించారు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు సునీత రెడ్డి దృష్టికి తీసుకురాగా, కేసును నిర్వీర్యం చేసేందుకు ఇటువంటి కుట్రలు కూడా జరుగుతున్నాయని ఆమె అంగీకరించారన్నారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను సిబిఐకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆయన సోదరి డాక్టర్ వైయస్ సునీత రెడ్డి కలిసినప్పుడు కేసు విచారణ కోసం సిబిఐ కి వెళ్తే ఇప్పటికే నా పైన 11 కేసులు ఉన్నాయి. ఇది 12వ కేసు అవుతుంది. అవినాష్ రెడ్డి బీజేపీలో చేరుతాడని ఎందుకు అన్నారో విజ్ఞులైన ప్రజలు ఆలోచించాలని రఘురామకృష్ణం రాజు కోరారు. ఇప్పటికే నాపై 11 కేసులు ఉన్నాయని, ఇది 12వ కేసు అవుతుందని, జగన్మోహన్ రెడ్డి అన్నారంటే బై మిస్టేక్ ఆయన అంతరాత్మ నిజం పలికిందన్నమాట. సిబిఐ విచారణ కోరాలని అడిగితే, తనపై మరొక కేసు అవుతుందని అనాల్సిన అవసరం ఏమొచ్చింది చెప్మా? అంటూ ప్రశ్నించారు.

అవినాష్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అన్నారంటే, అవినాష్ రెడ్డి ద్వారానే ఈ హత్య చేయించినట్టు చెప్పినట్టే చెప్పారా? అని నిలదీశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సమాధానంతో, డాక్టర్ వైఎస్ సునీత రెడ్డికి అనుమానం వచ్చినప్పటికీ ఆమె బయట పడలేదు. సిబిఐ విచారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జగన్మోహన్ రెడ్డి అభీష్టానికి భిన్నంగా హైకోర్టు కేసు విచారణను సిబిఐ కి అప్పగించింది. సిబిఐ అధికారులు కేసు విచారణ ప్రారంభించి ఒక దశకు తీసుకువచ్చిన సమయంలో విచారణ అధికారిని మార్చారు. విచారణ అధికారిగా రామ్ సింగ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత కేసు పురోగతి అత్యంత వేగాన్ని పుంజుకుంది. కేసువిచారణ ఇదే స్పీడ్ తో కొనసాగితే కుసాలు కదిలిపోవడమే కాకుండా, పైదాకా వస్తుందని భావించి, ఆయన్ని క్యాష్ తో మేనేజ్ చేయాలని చూశారు.

రామ్ సింగ్ ఎటువంటి ప్రలోభాలకు లొంగక పోవడంతో, ఆయనపై రివర్స్ లో చెత్త కేసులను పెట్టి భయపెట్టాలని చూశారు. సిబిఐ డిసెంబర్ 21వ తేదీన పలాయనం చిత్తగించి జనవరి 22వ తేదీ వరకు కేసు విచారణ పురోగతి సాధించలేక పోయింది. దీనితో పట్టు వదలని విక్రమార్క లాగా డాక్టర్ సునీత రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించి, కేసు విచారణను హైదరాబాదుకు మార్చాలని కోరారు. కేసు విచారణను హైదరాబాదుకు మార్చడానికి సుప్రీంకోర్టు అంగీకరించడంతో మళ్లీ కేసు విచారణ ఊపందుకుంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా వైఎస్ భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేసింది.

చార్జిషీట్లో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పేరును కూడా చేర్చింది. వైఎస్ భాస్కర్ రెడ్డి పైన మోపిన అభియోగాలనే వైయస్ అవినాష్ రెడ్డి పై కూడా మోపినప్పటికీ ఆయన్ని అరెస్టు చేయలేదు. ఒకే రకమైన అభియోగాలను ఎదుర్కొన్న వైయస్ భాస్కర్ రెడ్డి, శివ శంకర్ రెడ్డి లను అరెస్టు చేసినప్పటికీ, వైయస్ అవినాష్ రెడ్డి ని అరెస్టు చేయడానికి సిబిఐ వెనుకంజ వేసింది. హత్య గురించి దస్తగిరి చెప్పిన వివరాలను, గూగుల్ టేక్ అవుట్ ఆధారాలతో పోల్చి చూసుకున్న సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయకుండా, ఆయనతో పాటు యుద్ధాన్ని చేశారని రఘురామకృష్ణంరాజు ఫైర్ అయ్యారు. అవినాష్ రెడ్డి కడపలో ఉన్న సమయంలో ఆయన అరెస్ట్ కు సహకరించాలని కడప ఎస్పీని సిబిఐ అధికారులు కోరగా, కష్టమని ఆయన తేల్చేశారు.

అవినాష్ రెడ్డి పెద్ద నాయకుడని ఆయన్ని అరెస్టు చేస్తే, రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని అప్పటి కర్నూలు ఎస్పీ పేర్కొనడంతో సిబిఐ అధికారులు కూడా చేతులెత్తేశారు.

యోధాను యోధుల్ని అరెస్టు చేసిన సిబిఐ, ఆఖరికి జగన్మోహన్ రెడ్డిని కూడా అరెస్టు చేసిన సిబిఐ, అవినాష్ రెడ్డిని అరెస్టు చేయడంలో పూర్తిగా విఫలమయింది. ఆసుపత్రి చుట్టూ పులివెందుల, కర్నూలు జిల్లా కు చెందిన కొందరి పహారా మధ్య అవినాష్ రెడ్డిఅరెస్టు నుంచి తప్పించుకున్నారు. కోర్టు బెయిల్ ఇవ్వగానే ఆయన సేఫ్ అయ్యాడు. తల్లి ఆసుపత్రి నుంచి లేచి ఇంటికి వెళ్ళింది. అప్పటినుంచి కేసును విచారించింది లేదు.

# మహానాడు ఈ పేపర్‌కు ప్రముఖుల శుభాశీస్సులు

పత్రికల మీద అధికారానిది పైచేయి అయిన ప్రస్తుత తరుణంలో ప్రజలకు వాస్తవాలు తెలియచేయడం ఒక సవాల్ గా మారింది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంలా ఉండాల్సిన మీడియా మీద దాడులు పెరిగిపోయాయి.



ఇలాంటి సమయంలో అరాచకాలకు ఎదురు నిలబడి, ప్రజల గొంతుకలా మారేందుకు సీనియర్ పాత్రికేయుడు సుబ్రమణ్యం, పారిశ్రామమికవేత్త బోడేపూడి వెంకటసుబ్బారావు సారధ్యంలో వస్తున్న మహానాడు ఈ పేపర్ విజయవంతం అవ్వాలని ఆకాంక్షిస్తున్నాను.

**- వై.సత్యనారాయణ చౌదరి(సుజనా చౌదరి)**
**కేంద్ర మాజీ మంత్రి**

**సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో, పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావు (బీఎస్ఆర్) నేతృత్వంలో.. 'అంతా నిజమే చెబుతాం. అబద్ధం చెప్పం' నినాదంతో, డిజిటల్ మీడియా రంగంలోకి అడుగుపెడుతున్న మహానాడు ఈ-పేపర్‌కు.. పలు పార్టీల నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు శుభాకాంక్షలు చెప్పారు. డిజిటల్ న్యూస్‌పేపర్లలో అగ్రగామి కావాలని ఆకాంక్షించారు. లఎవరికీ భయపడకుండా నిర్భీతిగా వాస్తవాలు వెలికితీసే ప్రయత్నంలో తమ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రధానంగా సమాజంలో బలహీనంగా వినిపించే ఆపన్నుల కష్టాలు, పాలకులకు వినిపించే వాణిగా మారాలని తమ సందేశాల్లో సూచించారు. మహానాడు డిజిటల్ న్యూస్‌పేపర్‌కు పలువురు ప్రముఖుల సందేశాలు వారిమాటల్లోనే...**

ప్రజాస్వామ్య సౌధానికి నాలుగో స్తంభమైన పత్రికారంగం నేడు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. కారణాలేవైనా వాస్తవాలను ప్రజలకు తెలియజేయలేని దుస్థితి నెలకొనడం దురదృష్టకరం. అరాచకం రాజ్యమేలుతున్న వేళ నిజాలను నిర్భయంగా ప్రజలముందుకు తేవాలనుకోవడం సాహసంతో కూడుకున్న నిర్ణయమే. ఈ



పరిస్థితుల్లో ఎటువంటి ఇజాలకు తావీయకుండా ఉన్నది ఉన్నట్లుగా ప్రజలకు చెప్పేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త బోడేపూడి వెంకటసుబ్బారావు, సీనియర్ పాత్రికేయుడు మార్తి సుబ్రహ్మణ్యం నేతృత్వంలో "మహానాడు" డిజిటల్ పత్రికను ప్రారంభించడం శుభపరిమాణం. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మీవంతు పాత్రను సమర్థవంతంగా పోషించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

అభినందనలతో...

**నారా లోకేష్**
**-టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి.**



నిజాలు చెబితే కష్టాలు ఎదుర్కొంటున్న ఈ కాలంలో, నిజాలు మాత్రమే చెప్పే ధైర్యంతో డిజిటల్ రంగంలోకి అడుగుపెడుతున్న మహానాడు ఈ పేపర్‌కు శు భాకాంక్షలు. నిజం చెప్పడంలో ఉన్న ఆత్మవిశ్వాసం ఏమిటో తెలిసిన వ్యక్తిగా.. అంతా నిజమే చెబుతాం. అబద్ధం చెప్పం అనే నినాదంతో వస్తున్న మహానాడు ఈ పేపర్, అనతికాలంలోనే అనుకున్న లక్షా ్యన్ని చేరుకోవాలని ఆశిస్తున్నా. సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో వస్తున్న మహానాడు ఈ పేపర్, వాస్తవాలకు ప్రతిబింబం అవుతుందనడంలో సందేహం లేదు. ఈ ప్రయత్నంలో భాగస్వామి అయిన పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావుకు అభినందనలు.

**- ఎల్వీ సుబ్రమణ్యం**
**రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్**

**జనం గుండె చప్పుడుగా వస్తున్న మహానాడు మీడియాకు స్వాగతం. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న దారుణ పరిస్థితులలో ప్రజల గొంతుకగా మీడియా పాత్ర ఎంతైనా ఉంది.**

**- కన్నా లక్ష్మీనారాయణ**
**మాజీ మంత్రి**





పాలకుల నిర్ణయాలతో నష్టపోయే బాధితుల పక్షాన మహానాడు ఈ పేపర్ నిలబడాలి. గొంతు లేని వారికి మహానాడు గొంతుక కావాలి. వారికి మీ ఈ పేపర్ వేదిక అవుతుందని విశ్వసిస్తున్నా. ఎవరి పక్షం వహించకుండా నిజాలు నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని ఆశిస్తున్నా. ఈ పేపర్ తీసుకువస్తున్న సీనియర్ పాత్రికేయుడు మార్తి సుబ్రహ్మణ్యం, పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావుకు శుభాకాంక్షలు.

**గిడుగు రుద్రరాజు**
**- మాజీ ఎమ్మెల్సీ**
**సీడబ్ల్యుసీ సభ్యుడు**

డిజిటల్ రంగంలో అడుగుపెడుతున్న మహానాడు ఈ పేపర్ అనతికాలంలో అద్భుత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో, ఈ పేపర్ ప్రజాదరణ పొందుతుందని ఆకాంక్షిస్తున్నా. పత్రిక తీసుకురావడమంటే కత్తిమీద సాము. నిర్వహణ మహా కష్టం. అన్ని వర్గాలను మెప్పించడం అంతతేలికైన అంశం కాదు. ఈ అంశాలను మహానాడు ఈ పేపర్ యాజమాన్యం అధిగమించి, ప్రజాదరణ పొందుతుందని విశ్వసిస్తున్నా. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావుకు నా శుభాశీస్సులు...

**- రావుల చంద్రశేఖర్‌రెడ్డి**
**మాజీ ఎంపి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు**





**ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ప్రజల కోసం నిరంతరం పనిచేసే ఒక మహా వేదికగా మహానాడు మీడియా కావాలని ఆకాంక్షిస్తున్నాను.**

**- నాదెండ్ల మనోహర్**
**మాజీ స్పీకర్**
**జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్**

బడుగు బలహీనవర్గాల సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లడంలో మహానాడు ఈ- పేపర్ కృషి చేస్తుందని నా నమ్మకం. ఎవరికీ భయపడకుండా, జనగళం వినిపించడంలో సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రహ్యణ్యం బృందం విజయం సాధిస్తుందన్నది నా నమ్మకం. వివరణాత్మక విశ్లేషణలు-వ్యాసాలతో పాఠకులను అలరిస్తుందని ఆశిస్తున్నా. ఈ సందర్భంగా ఎండి బోడేపూడి సుబ్బారావుకు శుభాకాంక్షలు.

**- దాడి వీరభద్రరావు**
**మాజీ ఎమ్మెల్సీ**





సమాజంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను మహానాడు ఈ పేపర్ ప్రజల ముందు ఉంచుతుందని విశ్వసిస్తున్నా. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు మహానాడు ఈ పేపర్ గొంతుక కావాలని ఆకాంక్షిస్తున్నా. ప్రభుత్వానికి చేరని ఎన్నెన్నో సమస్యలు వినిపించేందుకు మహానాడు ఈపేపర్ కృషి ఫలించాలి. అన్ని వర్గాల ప్రజల సమస్యలు ప్రతిబింబించే వేదిక అవుతుందని ఆశిస్తున్నా.

**- గరికపాటి మోహన్‌రావు**
**మాజీ ఎంపి**
**బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యులు**

ఎలక్ట్రానిక్ యుగంలో వార్తలు శరవేగంగా వ్యాపిస్తున్న ఈకాలానికి అనుగుణంగా డిజిటల్ న్యూస్ పేపర్ తీసుకురావాలన్న ప్రయత్నం గొప్పదే కాదు. సాహసం కూడా. ఎవరైనా కాలానుగుణంగా మారాల్సిందే. దానిని అందిపుచ్చుకుని ఈ-పేపర్ తీసుకువస్తున్న సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రహ్మణ్యం, పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావును అభినందిస్తున్నా. వారి ప్రయత్నం ఫలించాలని ఆశిస్తున్నా. అనుభవజ్ఞులతో కూడిన ఈ పత్రిక అనతికాలంలోనే అన్ని వర్గాలను చేరువవుతుందన్నది నా విశ్వాసం.

**- పితాని సత్యనారాయణ**
**మాజీ మంత్రి**





నిజాలు చెప్పడమే నేరంగా మారిన ఈ కాలంలో ధైర్యంగా నిజం చెప్పేందుకు డిజిటల్ రంగంలోకి వ స్తున్న మహానాడు ఈ పేపర్‌కు శు భాకాంక్షలు. సీనియర్ పాత్రికేయుడు మారి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో, పారిశ్రామికవేత్త బోడేపూడి సుబ్బారావు తీసుకువస్తున్న మహానాడు ఈ పేపర్ అగ్రస్థానంలో నిలబడాలని ఆశిస్తున్నా. నిజాలు నిర్భయంగా చెప్పడం ద్వారా, మహానాడు డిజిటల్ రంగంలో తనదైన ముద్ర వేస్తుందని భావిస్తున్నా.

**- సుంకర పద్మశ్రీ**
**ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే మా సీనియర్ జర్నలిస్ట్ మార్తి సుబ్రహ్మణ్యం సారథ్యంలో, బోడేపూడి వెంకట సుబ్బారావు చైర్మన్ గా వస్తున్న మహానాడు టివి,ఈ పేపర్ ప్రజల అవసరాలు తీర్చే విధంగా ఉంటుందని నమ్ముతున్నా.

**- టీడీ జనార్ధన్**
**మాజీ ఎమ్మెల్సీ**



జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 02, మార్చి 2024


# టీడీపీ నేతలను టార్గెట్ చేస్తున్నారు

- చట్ట వ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు
- రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు లేఖ
- టీడీపీ నేతలు, కార్యకర్తల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ అక్రమ కేసులు పెడుతోందని లేఖ రాసిన చంద్రబాబు
- ప్రభుత్వం వ్యవస్థలను రాజకీయ కక్షల కోసం వాడుకుంటూ టీడీపీ నేతలను వేధిస్తోందని లేఖ
- మాజీ మంత్రి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్టును ప్రస్తావిస్తూ APSDRI దుర్వినియోగాన్ని లేఖలో తెలియపరిచిన చంద్రబాబు

మంగళగిరి,మహానాడు:

ప్రభుత్వ విభాగాల ద్వారా టీడీపీ నేతలు, కార్యకర్తలపై జగన్ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడు. APSDRI ద్వారా టీడీపీ నేతలను బెదిరించి ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. APSDRIను ప్రతిపక్షాలను వేధించేందుకు ఆయుధంగా ప్రభుత్వం వాడుకుంటోంది.

అధికార పార్టీకి విధేయుడైన చిలకల రాజేశ్వరరెడ్డిని ఆ సంస్థకు ప్రత్యేక కమిషనర్‌గా నియమించుకుని టీడీపీ నేతలను టార్గెట్ చేస్తున్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును కూడా ఈ విభాగం ద్వారా కేసుల పెట్టి ఇబ్బందులు పెట్టారు. మళ్లీ ఇప్పుడు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ ను కేసులో ఇరికించి అరెస్టు చేశారు.

శరత్ పనిచేసిన సంస్థలో కేవలం 68 రోజులు మాత్రమే అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అయినా APSRDI డిప్యూటీ డైరెక్టర్ సీతారామ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో జరిమానా విధించి విచారణ జరుపుతోంది. కేంద్ర సంస్థ అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టి ఇంటలిజెన్స్ విచారణ చేస్తుండగానే మళ్లీ అదే అంశాన్ని ఏపీఎస్‌డీఆర్ఐ విచారణకు స్వీకరించడం ఆశ్చర్యంగా ఉంది.

టీడీపీ నేతలు, కుటుంబ సభ్యులే లక్ష్యంగా తప్పుడు కేసులను ప్రభుత్వం బనాయిస్తోంది. అసలు రాష్ట్రంలో APSDRI ఎందుకు స్థాపించబడింది...దాని లక్ష్యాలు ఏమిటి? కేవలం టీడీపీ నేతలను వేధించడమే APSDRI పనా? APSDRI రాష్ట్రంలో



ఏర్పడ్డాక ఎన్ని కేసులు నమోదు చేసింది? ప్రభుత్వం సీఐడీని జేబు సంస్థగా మార్చుకుని ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ నేతలను కేసుల పెట్టి వేధిస్తోంది.

ఇప్పుడు మళ్లీ కొత్తగా APSDRI ద్వారా ప్రత్యర్థులను ఆర్థికంగా, రాజకీయంగా బలహీనపరిచే కుట్ర చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో APSDRI వేధింపులు భరించలేక పలువురు వ్యాపారవేత్తలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోతుందనే భయంతో టీడీపీ నేతలను టార్గెట్ చేసి వేధిస్తున్నారు. ఇలాంటి చట్ట వ్యతిరేక పనులు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. APSDRIని దుర్వినియోగం చేసే ప్రభుత్వ చర్యను నిలువరించాలని కోరుతున్నా.

# పవన్‌కు మరో ప్రత్యామ్నాయం లేదు!

మొదటిపేజీ తరువాయి..

ఉన్నట్టయితే,. 2014 లోనే జనసేన సభ్యులు శాసన సభలో కుడి కాలు పెట్టి ఉండేవారు . అప్పుడు ఆయన తెలుగు దేశం పార్టీ కి బేషరతుగా మద్దతు ఇచ్చారు గానీ, ఒక్క స్థానం కూడా చంద్రబాబు ను అడగలేదు .

2019 ఎన్నికలు వచ్చేసరికి , ఆయన ఏదో ఊహించుకుని ఏదో చేశారు , ఏదో అయింది . ఇంత పెద్ద జనాకర్షణ కలిగి ఉన్నప్పటికీ , భయంకరమైన చేదు అనుభవం మిగిలింది. ఆయన కూడా ......పోటీ చేసిన రెండు స్థానాల లోనూ గెలవలేక పోయారు. ఎన్నికల్లో గెలవడానికి జనాకర్షణ,. మాస్ ఫాలోయింగ్ , పంచ్ డయలాగులు,. జనం కేరింతలు , ఈలలు, చప్పట్లు పనిచేయవని ఆయనకు అనుభవపూర్వకం గా అర్థమైంది. ఎన్నికల్లో గెలవడానికి -బలమైన పార్టీ కార్యకర్తల యంత్రాంగం, డబ్బు , బలమైన నాయక శ్రేణి,. నాయకత్వంపై జనంలో నమ్మకం మొదలైనవి ఉండాలి.



నిజానికి అవన్నీ అటు జగన్‌కు, ఇటు చంద్రబాబు నాయుడుకు ఉన్నాయి. జనసేనకు ఇవ్మే లేవు. దానికి ఉన్నదల్లా పవన్ కళ్యాణ్ ఒక్కరే. ఆయన ఆంధ్రకు వస్తే, నలుగురు కనపడతారు. లేకపోతే, లేదు.

ఈ విషయం ఆయనకు అర్థం కావడానికి పవన్ కళ్యాణ్ కు పదేళ్లు పట్టింది . కానీ , తెలుగుదేశం సహకారం తో శాసన సభలో అడుగుపెట్టడం తప్పించి, ఆయనకు మరో ప్రత్యామ్నయం లేకపోయింది. ఎందుకంటె - అధికారం లో ఉన్న వైసీపీ పైన , వ్యక్తిగతంగా జగన్ పైన ఆయన తీవ్ర విమర్శలు చేస్తూ వచ్చారు. ఇప్పుడే కాదు , 2014 నుంచీ జగన్ ను విమర్శిస్తూ వచ్చారు .

అయినప్పటికీ, రాష్ట్రంలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితుల్లో .... స్వతంత్రంగా పోటీ చేస్తే, ఏమవుతుందో 2019లో ఆయనకు స్వయంగా తెలిసొచ్చింది. పొత్తు పెట్టు కుందామనుకుంటే , రాష్ట్రంలో మరో పార్టీ లేదు. అయితే, వైసీపీ తో పొత్తు పెట్టుకోవాలి ...లేదా టీడీపీతో పెట్టుకోవాలి.

జనసేనతో పొత్తు కోసం ఎదురుచూసే పరిస్థితులు తెలుగుదేశంలో లేవు. 2019లో జనసేన మద్దతు లేక పోయినప్పటికీ, జగన్ సునామీలో సైతం 39.8 శాతం ఓట్లు టీడీపీకి వచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వ (అంటే వైసీపీ) వ్యతిరేకత గట్టిగా ఉన్నదని టీడీపీ భావిస్తున్నది . అందువల్ల , తనకు 48 కి తక్కువ లేకుండా వోటింగ్ శాతం ఉంటుందనిబీ అరవై సీట్లకు తగ్గవని తెలుగుదేశం లో ఒక అంచనా ఏర్పడింది .

వస్తే .....పవన్ తో కలిసి బీ కుదరక పోతే సొంతం గా ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనకు టీడీపీ వచ్చింది . అందుకే , జనసేన వైపు నుంచి రకరకాల డిమాండ్లు మీడియా ముఖం గా వచ్చినప్పుడు , తెలుగుదేశం పార్టీ లో ఏ స్థాయి లోనూ స్పందన వ్యక్తం కాలేదు . ఒంటి చేతిని గాలిలో ఊపినట్టుగా జనసేన పరిస్థితి తయారైంది .

దీనితో , టీడీపీతో కలిసి వెళ్లక తప్పని అనివార్యతలో జనసేన పడిపోయింది. లేకపోతే , శాసన సభలో కాలు పెట్టాలనే తన కోరిక కార్యరూపం దాల్చడానికి , పవన్ కళ్యాణ్ మరో ఐదేళ్లు ఆగవలసి వచ్చేదేమో !

అందుకే , పవన్ కళ్యాణ్ రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు వెళ్లి , తెలుగుదేశం పార్టీకి సంఘీభావం ప్రకటించారు. తెలుగుదేశంతో పొత్తు పెట్టుకుంటామని ఏకపక్షంగా ప్రక టించారు. తెలుగు దేశం పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదు ర్కొంటున్న సందర్భాన్ని .....బీ పవన్ కళ్యాణ్ ఒక పొత్తు అవకాశం గా మార్చుకున్నారు.

ఒకందుకు పవన్ కళ్యాణ్‌ను రాజకీయాభిలాషులు అభి నందించి తీరాలి. 2009 ఎన్నికల్లో 17,18 సీట్లు గెలిచినప్పటికీ , చిరంజీవి -పార్టీని నడపడం తనవల్ల కాదని కాడి పారేసి , మళ్ళీ సినిమా ప్రపంచం లోకి వెళ్లిపోయారు . తాను పోటీ చేసిన రెండు సీట్ల లోనూ ఓడిపోయినా బీ పవన్ కళ్యాణ్ రాజకీయాలలో మొండిగా కొనసాగుతున్నారు .

ఈ నేపథ్యం లో , క్షేత్ర స్థాయిలో ఆయన బలం ఎంతో ఆయనకు తెలియకుండా ఉండదు కదా ! అందుకే , 24 అసెంబ్లీ స్థానాలకు , 3 లోకసభ స్థానాలకు పోటీ చేయడానికి ఆయన సిద్ధమయ్యారు.

అయిదు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఇంకా 22 మందిని ప్రకటించాలి . అదేమీ చిన్న విషయం కాదు . పోటీ చేసే సమర్థత , స్థాయి కలిగిన 22 మంది అభ్యర్థులు జనసేన లో ఉన్నారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు. పార్టీ పెట్టాలని అనుకున్నప్పుడు గానీ , ఈ పదేళ్లలో పార్టీ ని ఎలా నడపాలి అనే విషయం లో కానీ , ఇప్పుడు ఎలా పోటీ చేయాలి అనే ఆలోచనపై కానీ , ఆయన "హోమ్ వర్క్ " ఏమీ చేశారనే భావం కలగడం లేదు.

ఒక క్రికెట్ మ్యాచ్‌లో ఆటగాళ్లు మైదానం లోకి దిగేముందు , చాలా "హోమ్ వర్క్ " చేస్తారు . మన బాటింగ్ స్ట్రెంగ్త్ ఏమిటి ? ఎదుటి జట్టు పరిస్థితి ఏమిటి ? స్పిన్నర్లు ఎవరు ? ఫాస్ట్ బౌలర్లు ఎవరు ? ఎవరిని ఎలా హ్యాండిల్ చేయాలి ? ఫీల్డింగ్ బలాబలాలు ఏమిటి ? ఓపెనర్స్ గా ఎవరిని దింపాలి ? వంటి అనేక అంశాల పై బోలెడంత కసరత్తు జరుగుతుంది.

జనసేన రాజకీయ ప్రయాణం చూస్తే , అటువంటి కసరత్తు జరిగినట్టు అనిపించదు . ఆ అనేక తప్పులకు ప్రాయశ్చిత్తమే .....అసెంబ్లీ కి ఈ 24 సీట్లు , పార్లమెంట్ కు మూడు సీట్లు ఆ విషయం చేగొండి హరి రామ జోగయ్యకు , ముద్రగడ పద్మనాభం కు ఎలా అర్థం అవుతాయి ?

- బడా పారిశ్రామికవేత్తలు, నేతలు, బిల్డర్లకూ పెట్టుబడి సాయం ఎందుకు?
- వేలు, లక్షల జీతగాళ్లకూ రైతుబంధు ఇస్తారా?
- వందల కోట్లు ఖర్చు పెట్టే నేతలకూ రైతుబంధు ఇవ్వాలా?
- ఆదాయపన్ను చెల్లించే బడా రైతులకెందుకు పెట్టుబడి సాయం?
- 50 ఎకరాలున్న వారికీ రైతుబంధు ఇవ్వడం సమంజసమా?
- ప్రజల సొమ్ము పప్పుబెల్లాల్లా పంచుతున్న పాలకులు
- పన్ను చెల్లింపుదారులను లూటీ చేస్తున్న సర్కారు
- కష్టం కౌలు రైతులది.. కాసులు బడా రైతులకా?
- పెట్టుబడి సాయం అందిస్తేనే ఫలితం
- రైతుబంధుపై పరిమితులు విధించేందుకు భయమెందుకు?
- 5-10 ఎకరాల రైతులకే రైతుబంధు ఇవ్వడం సమంజసం
- రైతుబంధు పరిమితులపై చర్చకు భయపడుతున్న సర్కార్
- అభిప్రాయసేకరణకు అవకాశం ఇవ్వని పాలకులు
- ఉమ్మడి రాష్ట్రంలో మద్యనిషేధంపై చర్చ పెట్టి నిర్ణయం తీసుకోలేదా?
- రైతుబంధు పరిమితులపై మేధావులు, విద్యావంతులు, రైతుసంఘాలతో చర్చ పెట్టరా?
- ఇంతకూ రైతుబంధు పేద రైతులకా? ధనిక రైతులకా?

# రాబందులకెందుకు... రైతుబంధు?

( మార్తి సుబ్రహ్మణ్యం)

దేశానికి అన్నం పెట్టే రైతుకు ఎంత చేసినా తక్కువే. ఎంతిచ్చినా తక్కువే. ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతుకష్టం వర్ణనాతీతం. ప్రకృతి కరుణిస్తేనే రైతుకు సుఖం. ప్రకృతి సకాలంలో సహకరించకపోతే, పురుగుల అన్నమే పెరుగన్నమవుతుంది. ఎంత కష్టపడినా రైతు సంపాదన గోరంతే. కానీ కష్టాలు కొండంత! ఇక కౌలు రైతు కష్టం హిమాలయమంత!! సర్కారు ఏ పథకం పెట్టినా దానిని అనుభవించేది భూస్వాములే తప్ప కౌలురైతు కాదు. భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసే కౌలు రైతు తన భూమిమీదే నిలబడ్డ ఓ అనాథ. రాష్ట్రాలు ఏవైనా.. ప్రాంతాలు ఏమైనా ఇదీ.. రైతన్న విషాద జీవిత ప్రస్థానం.

మరి అలాంటి రైతుకు పెట్టుబడి సాయం ఇస్తే తప్పేంటి? కచ్చితంగా ఇవ్వాల్సిందే! కానీ... ఎన్నికల్లో వంద కోట్లు ఖర్చు పెట్టి గెలిచే ఎంపీలు.. 50 కోట్లు ఖర్చు పెట్టే ఎమ్మెల్యేలు.. వందలకోట్లున్న పారిశ్రామికవేత్తలు.. లక్షలు జీతం తీసుకునే అధికారులు... భూమి అమ్ముకుని కోట్లు సంపాదించే రియల్టర్లకు పెట్టుబడి సాయం చేస్తే ఎలా ఉంటుంది? పన్నుల రూపంలో పాలకులు, ముక్కుపిండి వసూలుచేసే ధనాన్ని.. పప్పు బెల్లాల మాదిరిగా బలిసిన వారికి ధారాదత్తం చేస్తే ఎలా ఉంటుంది? అది అచ్చం రైతుబంధులా ఉంటుంది!

ఆదాయపన్ను చెల్లించే వారికీ పెట్టుబడి సాయం కింద కోట్లాదిరూపాయలు పుణ్యానికి దానం చేసే ఎలా ఉంటుంది? కడుపు రగిలిపోదూ? చిన్న-సన్నకారు రైతులకు మాత్రమే పరిమితం కావలసిన, సర్కారు పెట్టుబడి సాయం.. సీఎం నుంచి మంత్రులు, ధనవంతులూ అప్పనంగా తీసుకుంటే, పన్నులు చెల్లించే వారి గుండె మండదూ? ఇప్పుడు తెలంగాణలో రైతుబంధు పేరుతో సర్కారు చేస్తున్న పెట్టుబడి సాయం కూడా అంతేనన్నది రైతు సంఘాలు-సామాన్యుల వాదన.

రైతుకు ఏడాదికి రెండు పంటల పెట్టుబడి సాయం కింద నాటి సీఎం కేసీఆర్ .. 10 వేల రూపాయల నగదును ఇస్తామని, 2018 ఫిబ్రవరి 25న రైతు మన్వయసమితి సదస్సులో ప్రకటించారు. చెప్పినట్లుగానే అదే ఏడాది మే 10న కరీంనగర్‌లో ప్రారంభించారు. ఒక రైతుకు 49 వేల కంటే ఎక్కువ బకాయి ఉన్నంత పొలం ఉంటే, మిగిలిన మొత్తాన్ని రెండో చెక్కు వస్తుంది. దీనికోసం 2018-19 బడ్జెట్‌లో 12 వేల కోట్ల రూపాయలు కేటాయించారు.




తెలంగాణలో మొత్తం వ్యవసాయభూమి 1.43 కోట్ల ఎకరాలు. రైతుల సంఖ్య 58.33 లక్షలమంది. వరి, సోయాబీన్, బటానీ, పత్తి, మిరియాలు, భాస్వరం, మొక్కజొన్న, చెరకుగడ పండించే రైతులకు, రైతుబంధు కింద పెట్టుబడి సాయం ఇస్తున్నారు. ప్రతి పంట సీజన్‌లో 5 వేలు ఇస్తున్నారు. అంటే రెండు సీజన్లలో మొత్తం 10 వేల రూపాయలు, రైతుల ఖాతాలో జమ అవుతున్నాయన్నమాట. మొత్తం 31 జిల్లాల్లో 1.43 కోట్ల ఎకరాలకు ఈ పథకం వర్తింపచేశారు. 2023 జూన్ 26న 11వ విడత పెట్టుబడి సాయం కింద 7,624 కోట్లు విడుదల చేసింది. ఎన్నికల కోడ్ కారణంతో విడుదల చేయాల్సిన నిధులను నిలిపి వేసింది. ప్రభుత్వం ఇప్పటివరకూ 11 విడతల్లో ఈ పథకం కింద 72,910 కోట్లు ఖర్చు పెట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

కాగా తెలంగాణలో వ్యవసాయభూముల వివరాలు పరిశీలిస్తే రైతుబంధు పథకం అర్హులకు అందుతోందా? అనర్హులకు అందుతోందా? సంక్షేమం పేరుతో దుబారా జరుగుతోందా? పన్ను చెల్లింపుదారుల జేబు దోపిడీ చేసి, బలిసిన వారికి దోచిపెడుతున్నా? అన్న ఆలోచన-అనుమానం రావడం సహజం.

- ఒక ఎకరం లోపున్న రైతులు 18 లక్షల మంది.
- 1 నుంచి 2 ఎకరాల లోపున్న రైతులు 24 లక్షలమంది.
- 3 నుంచి 5 ఎకరాలలోపు ఉన్న రైతులు 11 లక్షలమంది.
- 5-10 ఎకరాలున్న రైతులు 44 లక్షలమంది.
- 10 ఎకరాలున్న రైతులు 94 వేల మంది అన్నమాట.
- 50 ఎకరాలున్న రైతులు 298 మంది.
- 10 ఎకరాలున్న రైతులు 94 వేల మంది
- 25 ఎకరాలకంటే ఎక్కువ ఉన్న రైతులు 6,488 మంది
- రైతుబంధు పంటల పెట్టుబడి సాయం కింద లబ్దిపొందిన జిల్లాల్లో నల్లగొండ ప్రథమ స్థానంలో ఉంది. నల్లగొండ జిల్లాలో 4,32,059 మంది రైతులు, ఈ పథకం కింద లబ్ధిపొందారు. సంగారెడ్డి, రంగారెడ్డి, ఖమ్మం, నాగర్ కర్నూలు జిల్లాలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఇదీ కేసీఆర్ సర్కారు అమలు చేసిన రైతుబంధు కథ!

ఇప్పటివరకూ రైతుబంధు కింద సర్కారు అంచనా ప్రకారం.. 20 కంటే ఎక్కువ ఎకరాలున్న రైతుకు, 319 కోట్లు చెల్లించిందని స్పష్టమయింది. రియల్ ఎస్టేట్, ఇతర వాణిజ్య అవసరాల కోసం ఖాయిలాపడి, సాగులో లేని భూములకూ, రైతుబంధు 13 కోట్లు 30 వేలరూపాయలు చెల్లించింది. ఇలాంటి వారికి సైతం పెట్టుబడి సాయం చేయడం న్యాయమా? అన్యాయమా? దుబారానా? పన్నుచెల్లింపుదారులపై భారమా? అన్నది సమీక్షించుకోవాల్సిన అంశం.

కేవలం 5 నుంచి 10 ఎకరాలున్న వారికే రైతుబంధు ఇవ్వాలన్నది మేధావులు-విద్యావంతులు-రైతుసంఘాల సూచన. 10 ఎకరాల పైనున్న వారు పేదరైతులు ఎలా అవుతారన్నది ప్రశ్న. నగరాల్లో విలాసవంతమైన జీవితం గడుపుతూ, ఖరీదైన కార్లు, కంపెనీలు, పరిశ్రమలున్న వారికి రైతుంబంధు ఇవ్వడం ఎంతవరకూ సమంజసం?

నిజానికి అసలు వీరెవరూ సొంతంగా వ్యవసాయం చేయడం లేదు. కౌలురైతులే చేస్తున్నారన్నది, మనం మనుషులం అన్నంత నిజం. ఇప్పటికే ఈ పథకం కింద ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ, ఉన్నతాధికారుల వరకూ లబ్ధిపొందుతున్నారు. అసలు ఆదాయపన్ను చెల్లించేవారికి కూడా, రైతుబంధు వర్తింపచేయడం అసమంజసమన్నది రైతుసంఘాల వాదన.

ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్కో రైతుకు 15 వేల రూపాయల పెట్టుబడి సాయం చేస్తానని, ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. అంటే కేసీఆర్ సర్కారు ఇచ్చిన 10 వేల రూపాయలకు, మరో 5వేల రూపాయలు అదనం! 2018-19లో ఈ పథకం కింద నాటి ప్రభుత్వం 12 వేల కోట్లు కేటాయించింది. నిజానికి కోటిన్నర ఎకరాలున్న తెలంగాణలో రైతుబంధు కింద.. 22,500 కోట్లు కేటాయించాల్సిన ఉంది.

అంటే రేవంత్ కొత్త హామీ ప్రకారం.. మరో 750 కోట్ల రూపాయలు దానికి అదనంగా కేటాయించాల్సిన అనివార్య పరిస్థితి. ఖాజానాను కేసీఆర్ సర్కారు ఇనుప చీపురుతో ఊడ్చిపారేసిన నేపథ్యంలో, ఖాళీగా ఉన్న బొక్కసాన్ని నింపడమే కష్టంగా మారింది. దానిని పూడ్చుకునేందుకు తాజాగా ట్రాఫిక్ చలానా రాయితీలు ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి రాయితీలు, ఇంకా చాలా చూడబోతున్నామనడంలో ఎలాంటి సందేహం. లేకపోతే ఖజానా బండి నడపటం కష్టం. ఇవికాక ఉద్యోగులకు జీతాలు, తీసుకువచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపు, కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లకు నిధులు సమకూర్చాల్సిన అనివార్య పరిస్థితి.

ఈ నేపథ్యంలో ఒక్కోరైతుకు అదనంగా ఇస్తామన్న 5వేల రూపాయలు ఎక్కడి నుంచి తీసుకువస్తారు? దానికి సంబంధించి 750 కోట్ల రూపాయల అదనపు నిధులు, రైతుబంధుకు ఏవిధంగా సమకూరుస్తారన్నది ప్రశ్న. ప్రజాధనానికి పాలకులు ధర్మకర్తలు మాత్రమే. పొదుపు పాటించకుండా-అవసరమైన సంక్షేమం మాత్రమే కాకుండా.. ఓట్ల కోసం.. కీర్తి కోసం అమలుచేసే పథకాలు, ఖజానాపై ఎప్పుడూ పెనుభారమే అవుతాయి. అందుకు కేసీఆర్ సర్కారు ఖాళీ చేసిన ఖజానా నిలువెత్తు నిదర్శనం.

రైతుబంధు రెండోవిడతను ఫలితాల తర్వాత, పాత పద్ధతిలోనే లాగించేసిన రేవంత్ సర్కారుకు, మరో విడత అమలు ముళ్లబాటనే. ఈ సమస్యకు 5-10 ఎకరాలున్న రైతులకు మాత్రమే రైతుబంధు అమలు చేయడమే ఏకైక పరిష్కారమన్నది రైతుసంఘాలు-మేధావుల సూచన. ఆ ప్రకారం చూసినా 9లక్షల 40 వేల ఎకరాలకు.. 94 వేల మంది పేద-మధ్య తరగతి రైతులు లబ్ధిపొందుతారు.

అందుకు భిన్నంగా 50 ఎకరాలున్న... 298 మందికి కూడా రైతుబంధు వర్తింపచేయడమంటే, ప్రజాధనాన్ని ధనికులకు అప్పనంగా దోచిపెట్టడమే లెక్క. పన్నులు చెల్లించే ప్రజలకు, 50 ఎకరాలున్న బడారైతులను మేపడం అవసరమా? అని పన్ను చెల్లింపుదారులు సంధిస్తున్న ప్రశ్న. జవాబు చెప్పే ధైర్యం పాలకులకు ఉందా?

అసలు పరిమితులు-నియంత్రణ-ప్రాతిపదిక లేని రైతు బంధుపై... బహిరంగచర్చ-పథకం పరిమితులపై అభిప్రాయ సేకరణకు, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు భయపడుతుందన్నది ప్రశ్న. లక్షల్లో ఆదాయపన్ను చెల్లించే వారికి.. వందలకోట్లు ఎన్నికల్లో ఖర్చు పెట్టే ఆర్థికస్తోమత ఉన్న రాజకీయ నాయకులకు.. వేలు-లక్షలు జీతంగా తీసుకునే ప్రభుత్వోద్యోగులకు సైతం, రైతుబంధు ఇవ్వడమంటే.. పన్నుచెల్లింపుదారులను లూటీ చేయడమేనన్నది, మెజారిటీ ప్రజల అభిప్రాయం.

ఉమ్మడి రాష్ట్రంలో మద్యపాన నిషేదం కొనసాగించాలా? తొలగించాలా? అన్న అంశంపై అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు సర్కారు, బహిరంగ చర్చ నిర్వహించింది. వివిధ వర్గాలతో అభిప్రాయసేకరణ చేశారు. చివరకు ఆర్థికవేత్తలు, జర్నలిస్టులు, లాయర్లు, ప్రజాసంఘాలతో బహిరంగచర్చలు నిర్వహించి..మెజారిటీ వర్గాల అభిప్రాయం ప్రకారం, మద్య నిషేధం తొలగించాలని నిర్ణయించారు.

ఇప్పుడు అనర్హులే ఎక్కువమంది ఉన్నారన్న విమర్శలు ఎదుర్కొంటున్న రైతుబంధు పైనా.. అలాంటి చర్చ నిర్వహించేందుకు, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, ఎందుకు వెనుకడుగు వేస్తోందన్నది ప్రశ్న. బహిరంగచర్చ.. అభిప్రాయసేకరణ ద్వారా.. అసలైన-అర్హులైన రైతుల లెక్క తేల్చే అవకాశాన్ని, కాంగ్రెస్ సర్కారు ఎందుకు సద్వినియోగం చేసుకోవడం లేదెందుకన్నది ప్రశ్న.

# మహానాడు ఈ పేపర్‌కు ప్రముఖుల శుభాశీస్సులు



ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా ప్రజల కోసం ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ పనిచేసే ప్రజావాణిగా మహానాడు టివి,ఈ పేపర్ నిలుస్తాయని... ఆ విధంగా సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రమణ్యం, చైర్మన్ బోడేపూడి వెంకట సుబ్బారావుల సారధ్యంలో మహానాడు ఓ మహోన్నత మీడియాగా దినదినాభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిస్తున్నాను. అలాగే సమాజంలో రుగ్మతల రూపుమాపేందుకు మహానాడు ఒక వేదిక అవుతుందని నమ్ముతున్నా.

**- ధూళిపాళ్ల నరేంద్ర కుమార్**

సీనియర్ టిడిపి నాయకులు

సంగం డైరీ చైర్మన్



ప్రింట్ మీడియాకు ఆదరణ తగ్గి, ఎలక్ట్రానిక్ మీడియాకు ప్రాధాన్యం పెరిగిపోతున్న ఈ కాలంలో నిఖార్సయిన వార్తలు అందించే లక్ష్యంతో, డిజిటల్ రంగంలో అడుగుపెడుతున్న మహానాడు ఈ పేపర్ అనతికాలంలో తన లక్ష్యం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నా. సీనియర్ జర్నలిస్టు మార్తి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో వెలువడుతున్న మహానాడు డిజిటల్ న్యూస్ పేపర్ సక్సెస్ కావాలని ఆకాంక్షిస్తున్నా. ఈ సందర్భంగా ఎండి బోడేపూడి సుబ్బారావుకు హార్థిక శుభాకాంక్షలు

**- ఎన్.రామచందర్‌రావు**

న్యాయవాది, మాజీ ఎమ్మెల్సీ

తెలంగాణ బీజేపీ సీనియర్ నాయకులు



బలహీనులకు గొంతుకగా మారడం ద్వారా, మహానాడు ఈ పేపర్ వారికి ఆలంబనగా నిలవాలన్నది నా ఆకాంక్ష. వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతిభను వెలికితీయడం ద్వారా వారి పాటవాలను ప్రపంచానికి తెలిపే వేదిక కావాలి. అన్ని రంగాలపై విశ్లేషణాత్మక కథనాలతో పాఠకులను మహానాడు ఈ పేపర్ అలరిస్తుందని ఆశిస్తున్నా. సంపాదకుడు మార్తి సుబ్రహ్మణ్యం, సారధి బోడేపూడి సుబ్బారావు ప్రయత్నం ఫలించాలని కోరుకుంటున్నా.

**కవిత**

సినీనటి, తెలంగాణ బీజేపీ నాయకురాలు



సమాజంలో నెలకొన్న రుగ్మతలు, వివిధ వర్గాల మధ్య నెలకొన్న అంతరాలు, సామాజిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న సీనియర్ జర్నలిస్టు మారి సుబ్రహ్మణ్యం సంపాదక సారథ్యంలో వెలువడుతున్న మహానాడు డిజిటల్ న్యూస్‌పేపర్ దిగ్విజయం కావాలని ఆశిస్తున్నా. నిజాలకు మహానాడు వేదిక అవుతుందని ఆశిస్తున్నా. ఎండి బోడేపూడి సుబ్బారావుకు శుభాభినందనలు.

**- కుందూరు రఘువీర్‌రెడ్డి**

తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి



సమస్యలపై గళమెత్తే సరికొత్త ఛానల్ మహానాడు కాగలదని అందుకు చైర్మన్ బోడేపూడి వెంకట సుబ్బారావు, సంపాదకులు మార్తి సుబ్రహ్మణ్యం కృషి ఉంటుందని ఆకాంక్షిస్తున్నా.

**- వల్లూరి గంగాధర్**

బిజెపి సీనియర్ నాయకులు



అణగారిన వర్గాల సంక్షేమం కోసం వారి కనీస అవసరాలను తీర్చేందుకు మీడియా ప్రజల గొంతుకగా మారాలని అది మహానాడు టీవీ కావాలని ఆకాంక్షిస్తున్నాను.

**- నక్కా ఆనంద్ బాబు**

మాజీ మంత్రి



ప్రజల ఆలోచనలు ప్రతిబింబించే విధంగా మీరు తీసుకువస్తున్న మహానాడు ఈ పేపర్, మహానాడు టీవీ ఛానల్ అన్ని మీడియాలకు ధీటుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ..

**- డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**

గుంటూరు టిడిపి ఎంపీ అభ్యర్థి



మహానాడు టివి, ఈ పేపర్ ప్రజలకు సంబంధించిన వాస్తవాలను అటు ప్రభుత్వానికి ఇటు నాయకులకు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ.. పరిష్కారాలు కార్యరూపం దాల్చేలాగా కృషి చేస్తూ, ఆ విధంగా మహానాడు దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.మహానాడు మీడియాతో ఇంతటి మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టిన ఈ మీడియా యజమాని మా వినుకొండవాసి బిఎస్ఆర్ కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నా.

**- మక్కెన మల్లిఖార్జునరావు**

వినుకొండ మాజీ ఎమ్మెల్యే



పత్రికా ప్రచురణకు ఆదరణ తగ్గి డిజిటల్ యుగం శరవేగమైన నేపథ్యంలో.. సీనియర్ జర్నలిస్ట్ మార్తి సుబ్రహణ్యం సంపాదక నేతృత్వంలో, బోడేపూడి సుబ్బారావు సారథ్యంలో మహానాడు డిజిటల్ న్యూస్ పేపర్ తీసుకురావడం గొప్ప సాహసం. రొటీన్ పేపర్లు, ఈపేపర్లకు భిన్నంగా మహానాడును తీసుకురావాలి. వారి ప్రయత్నం ఫలించి, నెంబర్ వన్ డిజిటల్ న్యూస్‌పేపర్‌గా మహానాడు ఎదగాలని ఆశిస్తున్నా.

**- డాక్టర్ ఓ.వి.రమణ**

టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు

బలిజనాడు కన్వీనర్



అణగారిన వర్గాల ఆశాకిరణంగా మహానాడు మారుతుందని... ఎల్లప్పుడూ ప్రజల మీడియాగా ఉంటుందని ఆకాంక్షిస్తున్నాను. ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపుతూ ప్రజలకు అండగా నిలిచే మీడియాగా మహానాడు టివి, ఈ పేపర్ ఉండాలని ఆకాంక్షిస్తున్నా.

**- గరికపాటి వెంకట్**

దర్శి(జనసేన)



అధికార పార్టీ అక్రమాలను, అవినీతిని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ వారి అరాచక పాలనకు వ్యతిరేకంగా మీడియా గొంతుక విప్పాలని, ఆ విధంగా మహానాడు పనిచేస్తుందని నమ్ముతున్నా.

**- ఆలపాటి రాజేంద్రప్రసాద్**

మాజీ మంత్రి



ప్రజల ఆలోచనలు ప్రతిబింబించే విధంగా రూపుదిద్దుకుంటున్న మహానాడు యాజమాన్యానికి సంపాదకీయానికి మా హార్దిక శుభాకాంక్షలు

**- లావు శ్రీకృష్ణదేవరాయలు**

నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు



మహానాడు ఛానల్,మహానాడు ఈ పేపర్ ప్రారంభోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తూ, ఈ మహానాడు మీడియా విజయవంతం కావాలని కోరుకుంటున్నాను. మీడియా ఫోర్త్ ఎస్టేట్ అయితే, సోషల్ మీడియా ఫిఫ్త్ ఎస్టేట్‌గా మారింది. వీటి ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగ లక్ష్యాన్ని కాపాడటం.ఎన్నికలు సమీపించిన ఈ తరుణంలో మహానాడు నిష్పక్షపాతంగా తన బాధ్యతను నెరవేరుస్తుందని ఆశిస్తున్నా..

**- కె.ఎస్.లక్ష్మణరావు**

ఎమ్మెల్సీ



ప్రజల కోసం మా బోడేపూడి వెంకట సుబ్బారావు బిఎస్ఆర్ మరియు సీనియర్ జర్నలిస్టు మారుతి సుబ్రహ్మణ్యంల సారథ్యంలో వస్తున్న మహానాడుకు సాదర స్వాగతం. మహానాడు టివి నిరంతరం ప్రజల సమస్యలపై పనిచేయాలని...నంబర్ వన్ స్థానానికి ఎదగాలని ఆకాంక్షిస్తూ...

**- జీవీ ఆంజనేయులు**

పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు



మహానాడు టివి,మహానాడు ఈ పేపర్ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియపరిచేలా ఉండాలని,ప్రజాస్వామ్య మనుగడకు దోహదం చేయాలని ఆకాంక్షిస్తున్నాను. మహానాడు మీడియా ప్రజా గొంతుకలా మారి మంచి ప్రజాదరణకు నోచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

**-బి.రామాంజనేయులు**

మాజీ ఐఎఎస్



మీడియా స్వేచ్ఛను కాలరాస్తూ.. ప్రభుత్వాల అన్యాయాలు అక్రమాలను ఎత్తిచూపుతున్న మీడియాపై దాడులు జరుగుతూ ప్రజాస్వామ్యం ఖూని అవుతున్న ఈ సమయంలో ప్రభుత్వాల అరాచకాలను సమర్థవంతంగా ఎదుర్కోగల మీడియా ఉండాలి. అలా మహానాడు మీడియా ప్రజల మీడియాగా మారాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

**- కొమ్మారెడ్డి పట్టాభిరామ్**

టిడిపి జాతీయ అధికార ప్రతినిధి

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 02, మార్చి 2024

# గిరిజన మహిళను ట్రాక్టర్‌తో గుద్ది చంపటం దుర్మార్గం

**టీడీపీ వాళ్లకు నీళ్లెందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తే చంపేస్తారా?**

**త్రాగడానికి గుక్కెడు నీళ్లు అడిగితే ప్రాణాలు తీశారంటే జగన్ పాలన రాతియుగం కాక మరేంటి?**

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**



మంగళగిరి,మహానాడు

ఆఖరి రోజుల్లోనూ వైసీపీ కార్యకర్తల అధికార మదం తగ్గడం లేదు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో బాణావత్ సామిని అనే గిరిజన మహిళను ట్రాక్టర్ తో గుద్ది చంపటం దుర్మార్గం. టీడీపీ వాళ్లకు నీళ్లెందుకు ఇవ్వరు అని ప్రశ్నిస్తే చంపేస్తారా? త్రాగడానికి గుక్కెడు నీళ్లు అడిగితే ప్రాణాలు తీశారంటే జగన్ పాలన రాతియుగం కాక మరేంటి?

తాగే నీళ్ల దగ్గర కూడా పార్టీల పేరుతో పక్షపాతం చూపించటం దౌర్భాగ్యం. పార్టీలు చూడం, కులం చూడం అంటూ డబ్బాలు కొట్టిన జగన్ రెడ్డి దీనికి ఏం సమాధానం చెబుతారు? నా ఎస్సీ,ఎస్టీ అంటున్న జగన్ రెడ్డికి వారిపై జరుగుతున్న మారణకాండ కనిపించటం లేదా? జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో ఎస్టీ,ఎస్సీ,బీసీలపై అరాచకాలు పెరిగిపోయాయి.

స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పల్నాడులో వైసీపీ కార్యకర్తలు కిరాతకంగా ప్రవర్తిస్తున్నారు. సామిని బాయిని చంపిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. మరో 50 రోజుల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం వస్తుంది. ఇప్పుడు అధికార మదంతో అరాచకం చేస్తున్న వారందరికీ బడితె పూజ ఖాయం.



## టీడీపీ కార్యకర్త కూతురికి

# ఎన్టీఆర్ ట్రస్టులో ఉచిత విద్య

**భరోసా ఇచ్చిన నారా భువనేశ్వరి**

యలమంచిలి,మహానాడు:

తెలుగుదేశంపార్టీ కార్యకర్త కూతురికి ఉచిత విద్య అందింస్తానని నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. యలమంచిలి నియోజక వర్గం, మునగపాక మండలం, కాకర్లపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త వాస అప్పారావు కుటుంబాన్ని భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు.

అప్పారావు కూతురు సునీత చదువుపట్ల చాలా ఆసక్తిగా ఉందని, ఆర్థిక సమస్యల వల్ల చదువులో ముందుకు వెళ్లలేక పోతోందని కుటుంబ సభ్యులు భువనేశ్వరికి వివరించారు. వెంటనే భువనేశ్వరి స్పందించి కార్యకర్త కూతురు సునీతకు ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఉచిత విద్య అందిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అప్పారావు కూతురు సునీతకు ఉచిత విద్య, వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని భువనేశ్వరి తెలిపారు. తనుకు ఉచిత విద్యను అందిస్తానని చెప్పిన భువనేశ్వరికి సునీత, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


## టెండర్ల ముసుగులో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు

# జగన్ రెడ్డి రూ.1250 కోట్ల భారీ డిస్కౌంట్

- తన దోపిడీకి సహకరిస్తుందనే రాష్ట్ర ఖజానాకు చేరాల్సిన రూ.1250కోట్లను జగన్, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ధారాధత్తం చేశాడు.
- డైరెక్టర్ మైన్స్ & జియాలజీ వెంకటరెడ్డి, డైరెక్టర్ జనరల్ GST ఇంటిలిజెన్స్ (గవర్నమెంట్ ఆఫ్ఇండియా) వారికి రాసిన లేఖతో జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థల మధ్య ఉన్న దోపిడీ బంధం బయటపడింది
- జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ఇసుక కాంట్రాక్ట్ కట్టబెట్టకముందు ఏపీఎండీసీ సెప్టెంబర్ 2019 నుంచి మే 2021 వరకు 20నెలలు ఇసుక అమ్మకాలు సాగించి రూ.1900కోట్ల విలువైన ఇసుక అమ్మినట్టు GST ఇంటిలిజెన్స్ వారికి తెలియచేశారు.
- 4 నెలలు లాక్ డౌన్ సమయం పోతే కేవలం 16నెలల్లోనే ఏపీఎండీసీ రూ.1900కోట్ల విలువైన ఇసుక అమ్మగలిగింది. అంటే నెలకు రూ.115కోట్లు.
- ఆ ప్రకారం 2021లో 2 సంవత్సరాల కాలానికి ప్రభుత్వం ప్రకటించిన ఇసుక తవ్వకాల టెండర్ కు నెలకు రూ.115 కోట్ల చొప్పున 24 నెలల కాలానికి రూ.2,764కోట్ల బేస్ ప్రైస్ గా టెండర్ ధర నిర్ణయించాలి.
- ఆ మొత్తం బేస్ ప్రైస్ కాదని, రూ.1250కోట్ల భారీ డిస్కౌంట్ తో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు, రూ.1528కోట్లకు ఇసుక టెండర్ కట్టబెట్టడం జగన్ రెడ్డి దోపీడీ కోసమేనని తేలిపోయింది.
- డైరెక్టర్ జనరల్ GSTకి వెంకటరెడ్డి రాసిన అదే లేఖలో సెప్టెంబర్ 2023 నాటికి జేపీ పవర్ వెంచర్స్ తాను కట్టాల్సిన సొమ్ములో కేవలం రూ.1059 కోట్లు మాత్రమే చెల్లించి ఇంకా సుమారు రూ.500 కోట్లు బాకీ ఉన్నట్టు తెలిపారు
- జేపీకి దోచిపెట్టిన రూ.1250కోట్లు.. కాలపరిమితి ముగిసినా సదరు సంస్థ ప్రభుత్వానికి బకాయిపెట్టిన రూ.500 కోట్లు రాష్ట్ర ఖజానాకు జగన్ రెడ్డి కడతాడా.. పెద్దిరెడ్డి కడతాడా.. లేక వెంకటరెడ్డి కడతాడో జవాబు చెప్పాలి
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్

మంగళగిరి,మహానాడు

5 ఏళ్లుగా ఇసుకాసురుడు అడ్డగోలుగా సాగించిన ఇసుకదోపిడీ గురించి ప్రజలకు తెలిసిందేనని, జగన్ రెడ్డి సాగించిన రూ.50వేలకోట్ల ఇసుకదోపీడీ గురించి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రజలకు అనేక వాస్తవాలు తెలియచేశారని, మే 2021 నుంచి బూటకపు టెండర్ల ద్వారా బినామీ కంపెనీలను తెరపైకి తెచ్చిన జగన్ రెడ్డి రెండున్నరేళ్లపాటు 2023 నవంబర్ వరకు యథేచ్ఛగా ఇసుకను స్వాహాచేశాడని, తర్వాత కొత్త టెండర్ల పేరుతో మరో రెండు కంపెనీలను ముందుకు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి ఏకంగా తన సోదరుడు అనిల్ రెడ్డికి రాష్ట్రంలోని ఇసుక రీచ్ లను అప్పగించి, తన దోపిడీని మరింత విస్తృతం చేశాడని, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్ వివరించారు.



మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే .. “ జగన్ రెడ్డి కొత్త ఇసుకపాలసీ పేరుతో 2021లో టెండర్లు పిలిచి నప్పుడే టీడీపీ వాటిలోని లొసుగుల్ని బయట పెట్టింది. ముందుగా తాను అనుకున్న విధంగా ఒక కంపెనీని తెరపైకి తెచ్చిన జగన్ రెడ్డి, అడ్డగోలుగా ఇసుకదోపిడీకి పాల్పడు తున్నాడని, రూ.1528కోట్ల నామమాత్రపు చెల్లింపులకు అనుభవం లేని కంపె నీకి టెండర్లు ఎలా కట్టబెడతారని ఆనాడు టీడీపీ ప్రజలపక్షాన వైసీపీప్రభుత్వా న్ని నిలదీసింది. ఆనాడు తాము లేవనెత్తిన అభ్యంతరాలపై మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి గోపాల కృష్ణ త్రివేదీ మాట్లాడుతూ... పారదర్శకంగా టెండర్లు పిలిచామని, రెండున్నరేళ్ల పాటు ఆ కంపెనీకి ఏమీ మిగలదని, ఇసుక తవ్వకాలు నిర్వహించే కంపెనీకి మిగిలేది కేవలం రూ.72కోట్లే నని చెప్పుకొచ్చారు.

రాష్ట్రంలో ఏటా కేవలం 2కోట్ల టన్నుల ఇసుక విక్రయాలు మాత్రమే జరుగుతాయని, తద్వారా సంవత్సరానికి రూ.950కోట్ల వ్యాపారం మాత్రమే జరుగుతుందని, ఆ మొత్తంలో రూ.765కోట్లు జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ప్రభుత్వానికి చెల్లించాలి.. మిగతా సొమ్ములో నిర్వహణ ఖర్చులు తీసేయగా ఆ సంస్థకు మిగిలేది ఏడాదికి రూ36 కోట్లు మాత్రమేనని, రెండు సంవత్సరాలకు మిగిలేది కేవలం రూ.72కోట్లమేనని ఆనాడు గోపాలకృష్ణ ద్వివేదీ కాకిలెక్కలతో ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేశారు.

మంత్రి పెద్దిరెడ్డి కూడా అదే పాట పాడుతూ ఏడాదికి ఇసుక అమ్మకాలు కేవలం రూ.950కోట్లు మాత్రమేనని, జేపీ (జయప్రకాశ్ పవర్ వెంచర్స్) సంస్థ ప్రభుత్వానికి కట్టాల్సింది కట్టగామిగిలేది నామమాత్రమేనని, దానిలో వేలకోట్ల అవినీతి ఎలా జరుగుతుందంటూ వితండవాదం చేశారు. ఆనాడు వారు చెప్పింది.. వాస్తవంలో జరిగింది ఏమిటో ఇప్పుడు చూద్దాం.

డైరెక్టర్ ఆఫ్ మైన్స్ & జియాలజీ వెంకటరెడ్డి, డైరెక్టర్ జనరల్ GST ఇంటిలిజెన్స్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) వారికి రాసిన లేఖతో జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు దోచిపెట్టిన రూ.1250 కోట్ల బాగోతం బట్టబయలైంది

డైరెక్టర్ ఆఫ్ మైన్స్ & జియాలజీ వీ.జీ. వెంకటరెడ్డి స్వయంగా డైరెక్టర్ జనరల్ GST ఇంటిలిజెన్స్ (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) వారికి 11-09-2023న రాసిన లేఖలోని అంశాలను పరిశీలిద్దాం. GST ఇంటిలిజెన్స్ వారు ఆగస్ట్ 31-2023న డైరెక్టర్ మైన్స్ & జియాలజీ వారికి ఇసుక అమ్మకాలకు సంబంధించి సమాచారం కోరుతూ సమన్లు జారీచేశారు. ఆ సమన్లు అందుకున్నాక డైరెక్టర్ మైన్స్ & జియాలజీ విభాగం అడిషనల్ డైరెక్టర్ బాలచంద్రశేఖర్, జనరల్ మేనేజర్ (అకౌంట్స్) నాగేశ్వరరావులు GST ఇంటిలిజెన్స్ ముందు విచారణకు హాజరయ్యా రు. ఆనాడు సదరు అధికారులిద్దరూ GST ఇంటిలిజెన్స్ విభాగం అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పలేక నీళు ్లనమిలారు.

తర్వాత సదరు విభాగం అడిగి న ఆ ప్రశ్నలకు వీ.జీ.వెంకటరెడ్డి 11-09-2023న లేఖద్వారా సమాధానమిచ్చా రు. ఆ లేఖలో GST ఇంటిలిజెన్స్ వారు అడిగిన ప్రశ్నలు..వాటికి వెంకటరెడ్డి చెప్పిన సమాధానాలున్నాయి.

అవన్నీ పరిశీలిస్తే జయప్రకాశ్ పవర్ వెంచర్స్‌కు ఇసుక టెండర్ ఖరారుచేసిన రోజునే జగన్ ప్రభుత్వం ఏవిధంగా ఆసంస్థకు రూ.1250 కోట్ల నజరానా ప్రకటించిందనే వాస్తవం బయట పడింది.

సెప్టెంబర్ 2019 నుంచి జూలై 2023 వరకు రాష్ట్రంలో జరిగిన ఇసుక విక్రయం వివరాలు తమకు తెలియచేయాలన్న GST ఇంటిలిజెన్స్ విభాగం ప్రశ్నకు వెంకట రెడ్డి సమాధానమిస్తూ.. సెప్టెంబర్ - 2019 నుంచి మే :15, 2021 వరకు అంటే 20 నెలల 15రోజుల పాటు జయప్రకాశ్ పవర్ వెంచర్స్ కు ఇసుక కాంట్రాక్ట్ కట్టబెట్టేముందు ఏపీఎండీసీ (ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) దాదాపు 20నెలలపాటు ఇసుక అమ్మకాలు సాగించిందని, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రూ.2,610 కోట్ల విలువైన ఇసుకఅమ్మకాలు జరిపినట్టు చెప్పారు.

రూ.2,610 కోట్లలో డోర్ డెలివరీ ఛార్జీల నిమిత్తం రూ.710,09,74,485 లు వసూలు చేశారని చెప్పారు. ఆ డోర్ డెలివరీ ఛార్జీలను మినహాయిస్తే నికరంగా ఇసుక అమ్మకాలు రూ.1900.49 కోట్లుగా (పంతొమ్మిది వందల కోట్ల నలభై తొమ్మిది లక్షలరూపాయలు) తేల్చారు. ఆ మొత్తానికి ఇసుక అమ్మినట్టు వెంకటరెడ్డి GST ఇంటిలిజెన్స్ వారికి రాసిన లేఖలో చెప్పారు. ఆయన చెప్పిన 20నెలల కాలంలో 2020లో మార్చి నుంచి జూన్ నెలవరకు కరోనా కారణంగా దాదాపు 4 నెలలు లాక్ డౌన్ విధించడమైంది.

ఆ 20నెలల 15రోజుల్లో 4 నెలలుపోతే, మిగి లింది 16నెలల 15రోజులు. ఆ కాలంలోనే రూ.1900.49 కోట్ల విలువైన ఇసుక అమ్మినట్టు ప్రజలు భావించాలి. అంటే ఏపీఎండీసీవారు, తాము ఇసుక అమ్మకాలు జరిపిన కాలంలో నెలకు సుమారు రూ.115.18 కోట్ల విలువైన ఇసుక అమ్మకాలు జరిగినట్టు వెంకటరెడ్డి GST వారికి తెలియచేసినట్టు అయ్యింది.

ఏపీఎండీసీ నెలకు రూ.115.18 కోట్ల ఇసుక అమ్మకాల ప్రాతిపదికన తీసుకున్నయెడల ప్రభుత్వం 2021లో 2 సంవత్సరాల కాలానికి ఇసుక తవ్వకాలను ప్రైవేట్ పరం చేయడంకోసం పిలిచిన టెండర్లలో రూ2,764కోట్లు బేస్ ప్రైస్‌గా నిర్ణయిం చాలి (24X115.18). కానీ రూ.1528 కోట్లకే జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు టెండర్ ఫైనలైజ్ చేయడం ఇసుకాసురుడు జగన్ రెడ్డి తన ఇసుక దోపిడీకోసం చేసిన పనికాదా?

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ వారికి ఇసుక తవ్వకాలు కట్టబెట్టకముందు నెలకు సుమారు రూ.115కోట్ల18లక్షల విలువైన ఇసుకను ఏపీ ఎండీసీ అమ్మడం జరిగింది. ఆ తర్వాత 2021లో 2 సంవత్సరాలకు ఇసుక తవ్వకాలకు సంబంధిం చి టెండర్లు పిలిచినప్పుడు రాష్ట్రప్రభుత్వం, ఏపీఎండీసీ ఒక నెలలో జరిపిన రూ.115.18 కోట్ల విలువైన ఇసుక అమ్మకాలను ప్రాతిపదికగా తీసుకొని 2 ఏళ్ల కు రూ.2,764 కోట్లను బేస్ ప్రైస్ గా తీసుకొని టెండర్లు పిలవాలి. టెండర్లలో పాల్గొనే ఏ కంపెనీ అయినా ఆ మొత్తం కంటే అధిక ధరకు పాడుకోవాలి.

కానీ జయప్రకాశ్ పవర్ వెంచర్స్‌కు రూ.1528 కోట్లకే టెండర్ ఖరారు చేసి, దాదాపు రూ.1250కోట్ల (2764-1528) భారీ డిస్కౌంట్ ప్రకటించారు. ఒకపక్క ఇంత భారీ డిస్కౌంట్ ను జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు అందించి, రూ.1528కోట్లను ప్రీమియం అమౌంట్‌గా ప్రభుత్వం పేర్కొనడం అనేది అత్యంత విడ్డూరం. కేవలం జయప్రకాశ్ పవర్ వెంచర్స్ ను అడ్డుపెట్టు కొని జగన్ రెడ్డి అడ్డగోలుగా ఇసుక దోపిడీ సాగించడానికే ఆ సంస్థకు రూ.1250కోట్ల భారీ డిస్కౌంట్ ఇచ్చారు. ఈ విషయం స్వయంగా వెంకటరెడ్డి GST ఇంటిలిజెన్స్ వారికి రాసిన లేఖలోని గణాం కాల ద్వారా తేటతెల్లమైంది.

రూ.1528 కోట్లకు టెండర్ కట్టబెడితే, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ప్రభుత్వానికి చెల్లించింది రూ.1059 కోట్లే. చివరకు సుమారు రూ.500 కోట్లు ప్రభుత్వానికి బాకీ పెట్టింది.

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ ప్రభుత్వం సమర్పించిన రూ.1250కోట్ల భారీ డిస్కౌంట్ అందుకొని మరీ తాము చెల్లించాల్సిన రూ1528 కోట్లు కూడా సక్రమంగా చెల్లించలేదు. ఈ విషయం కూడా వెంకటరెడ్డి రాసిన లేఖలోనే ఉంది. రూ.1528 కోట్లకు జయప్రకాశ్ పవర్ వెంచర్స్ కు ఇసుక తవ్వకాల టెండర్ కట్టబెడితే, ఆసంస్థ ప్రభుత్వానికి చెల్లించింది కేవలం రూ.1059కోట్లని వెంకటరెడ్డే చెప్పారు. మే 2021 నుంచి మే 2023 వరకు కాంట్రాక్ట్ కాలపరిమితి పొందిన జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ తర్వాత కాలపరిమితి ముగి శాక కూడా దాదాపు 6 నెలలు (నవంబర్ 2023 వరకు) యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరిపింది.

ఆ విధంగా విచ్చలవిడిగా ఇసుకదోపిడీ చేసిమరీ ప్రభుత్వానికి తాను చెల్లించాల్సిన సొమ్ములో మరలా రూ.500కోట్లు బాకీ పెట్టింది. ప్రభుత్వం ఆ సంస్థకు టెండర్ ఇవ్వడమే డిస్కౌంట్ ధరకు ఇస్తే, మరలా ఆ సంస్థ మరింత ఎగ్గొడితే వెంకటరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి ఏం చేశారు? ఏపీఎండీసీ గతంలో నెలకు రూ.115 కోట్ల ఆదాయం అర్జించిందనే వాస్తవం తెలియకుండానే వెంకటరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి ఆ సంస్థకు డిస్కౌంట్ ధరకు కాంట్రాక్ట్ కట్టబెట్టారా?

జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకే ఇంత భారీ మొత్తంలో రూ.1250 కోట్ల డిస్కౌంట్ ఇస్తే, కొత్త ఇసుక టెండర్ల ద్వారా తెరపైకి వచ్చిన ప్రతిమా, జేసీకేసీ సంస్థలకు ఎంత డిస్కౌంట్ ఇచ్చారో బహిర్గతం చేయాలి. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు రూ.1250కోట్లు దోచిపెట్టిన జగన్ రెడ్డిసర్కార్...కొత్తగా పిలిచిన ఇసుక టెండర్లలో పాల్గొని టెండర్ పొందిన కంపెనీలకు ఎంత దోచిపెట్టిందో తక్షణమే వాస్తవాలు బయటపెట్టాలి.

నేటికీ కొత్త టెండర్ దక్కించుకున్న రెండు కంపెనీలకు ఎంతధరకు ఇసుక తవ్వకాలు కట్టబెట్టారనే వివరాలు ఎందుకు గోప్యంగా ఉంచారో జవాబు చెప్పాలని, ఆ వివరా లన్నీ వెంటనే పబ్లిక్ డొమైన్లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. అలానే జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు ఇచ్చిన భారీ డిస్కౌంట్ రూ.1250కోట్లు, ఆ సంస్థ ప్రభుత్వానికి బకాయిపెట్టిన రూ.500కోట్ల సంగతేంటో... ఆ మొత్తం సొమ్ము ఎవరు చెల్లిస్తారో కూడా మంత్రి పెద్దిరెడ్డి సమాధానం చెప్పాలి.

రాష్ట్ర ఖజానాకు గండికొట్టి, జయప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థకు దోచిపెట్టిన రూ.1250కోట్లు, సంస్థ ప్రభుత్వానికి కట్టాల్సిన రూ.500 కోట్లు ఇసుకాసురుడు జగన్ రెడ్డి కడతాడా.. పెద్దిరెడ్డి కడతాడా?

వెంకటరెడ్డి GST ఇంటిలిజెన్స్ వారికి రాసిన లేఖలోని సమాచారాన్ని బట్టే రాష్ట్ర ఖజానాకు మే 2021 - మే 2023 మధ్య రూ.1250కోట్ల నష్టం వాటిల్లింది. ఆ మొత్తం సొమ్ము ముఖ్యమంత్రి కడతాడా... మంత్రి పెద్దిరెడ్డి కడతాడా.. టెండర్లు ఫైనల్ చేసిన గోపాలకృష్ణ ద్వివేదీ కడతాడో సమాధానం చెప్పాలి. ఆ సొమ్ము కట్టేవరకు ఇసుకాసురుడిని, అతని దోపిడీకి సహకరించిన వారిని వదిలేది లేదు. ఇలా ప్రజలసొమ్ము నచ్చిన కంపె నీలకు దోచిపెట్టింది కాక పారదర్శకత అంటూ కబుర్లు చెబుతారా?

అదేవిధంగా నేటికీ జేపీ పవర్ వెంచర్స్ వారు చెల్లించని ఆ రూ.500 కోట్ల సంగతేమిటో కూడా జగన్ రెడ్డి చెప్పాలి.

మేం లేవనెత్తిన అంశాల పై డైరెక్టర్ మైన్స్ & జియాలజీ వెంకటరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి మీడియా సాక్షిగా నోరు విప్పాలి. ఇంకొక 60రోజుల్లో ఏర్పడబోయే టీడీపీ-జనసేన సంకీర్ణ ప్రభుత్వం కచ్చితంగా ఈ ఇసుక దోపిడీ దారుల్ని వదిలిపెట్టదు.

వారు దోచుకున్న ప్రతిరూపాయిని ముక్కుపిండి వసూలుచేసి, వారిని కటకటాల పాలు చేస్తాం” అని పట్టాభిరామ్ హెచ్చరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 02, మార్చి 2024



# ఈమేనట..
# పవన్ నాలుగో పెళ్లాం!

- నా నాలుగో పెళ్లాం నువ్వేనా జగన్ అని ప్రశ్నించిన పవన్
- తర్వాత పవన్ నాలుగో భార్య ఫొటోతో జనసైనికుల హల్‌చల్
- ఇంతకూ ఎవరామె? ఆ ఫొటో ఎవరిది?
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'నాలుగో పెళ్లాం' ఫొటో

(మార్తి సుబ్రహ్మణ్యం)



ఈకాలంలో సోషల్ మీడియా మహా ఫాస్టుగా ఉంది. ఎవరైనా ఏదైనా కామెంట్ చేస్తే.. అది నిప్పు కంటే ఎక్కువగా, వాయువు కంటే వేగంగా సోషల్‌మీడియాలో వైరల్ అయిపోతుంది. సదరు కామెంట్ చేసిన వ్యక్తి పుట్టుపూర్వోత్తరాలు, చిన్న ప్పుడు ఆయన తిన్నదంతా సోషల్ మీడియాలో వాంతులు చేసుకుంటారు. ఆ వ్యక్తి ఘనకార్యం-వెలగబెట్టిన రాచకార్యాలు- శృంగారపురుష లయితే నాలుగుగోడల మధ్య జరిపిన రాసలీలు గ(ట్రాలన్నీ, స'దృశ్యం'గా సోషల్‌మీడియాలో పెట్టేస్తారు.

సోషల్‌మీడియా సైనికులు అంత ఎవ'రెడీ'గా ఉంటారన్నమాట. సరే..తమ ప్రత్యర్థుల పరువు తీసేందుకు రాజకీయ పార్టీలు ఎలాగూ దానికో ప్రత్యేక సెల్స్ పెట్టుకుని, నిమిషనిమషానికీ దానికి చార్జింగ్ చేస్తుంటారనుకోండి. అది వేరే విషయం. అయితే.. ఇలా పోస్టింగులు పెట్టిన వారిపై కన్నేసి, వాళ్ల సంగతి తేల్చేందుకు ఏపీలో అయితే సీఐడీలో ఒక విభాగమే ఉందట. అయితే అది ప్రభుత్వంలో ఉన్న పార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన వారిని శిక్షించడా నికేనట. పోస్టులు పెట్టిన వాళు .. షేర్ చేసిన వాళ్లు వృద్ధులా? పిల్లలా అన్నది వారికి అనవసరం. తీసుకువచ్చి లోపలపడే యటమే వారి వృత్తి ధర్మం. అదే అధికారపార్టీ సోషల్‌మీడియా సైనికులు.. బాబు-పవన్-లోకేష్-రఘురామ కృష్ణంరాజుపై పెట్టే, చండాలమైన పోస్టులకు మాత్రం స్పందించరన్నది విపక్షాల ఉవాచ. అసలై హైకోర్టు జడ్జీలపై పోస్టింగులు పెడితేనే చర్యలు తీసుకునే దిక్కులేక.. అంతలావు జడ్జీలే కేసును సీబీఐకి ఇవ్వాల్సివచ్చింది. అది వేరే కథ.

ఇక తాడేపల్లిగూడెంలో టీడీపీ-జనసేన జమిలిగా నిర్వహించిన జెండా సభ అదిరిపోయింది. వేదికపై జనసేనాని పవన్ కల్యాణ్ పేల్చిన మాటల తూటాలు, ప్రత్యర్థులపై దిగబడ్డాయి. "హలో ఏపీ.. బైబై వైసీపీ" అంటూ ఎలుగెత్తి చాటిన నినాదం గోదావరి నుంచి శ్రీకాకుళం వరకూ వినిపించింది. సరే పవన్ ఎలాగూ పంచ్ స్టార్ కాబట్టి.. ఆయన డైలాగులకు ఈలలు, గోలలు, చప్పట్లూ మామూలే అనుకోండి.

ఆ సందర్భంలో ఏపీ సీఎం జగన్‌పై జనసేనాని చేసిన హాట్ కామెంట్స్‌కు తెగ చప్పట్లు వినిపిం చాయి. తనకు నాలుగు పెళ్లిళ అయ్యాయంటూ జగన్ చేసే విమర్శలకు... పవన్ అదిరిపోయే కౌంటర్ ఇచ్చి, జగన్‌ను ఆత్మరక్షణలో పడేశారు. 'పవన్‌కు సంబంధించినంత వరకూ మూడు పెళ్లిళ్లు, రెండు విడాకులు మాత్రమే. మరి జగన్ నాకు నాలుగు పెళ్లిళ్లు అంటున్నాడు. నా నాలుగో పెళ్లాం నువ్వేనా.. రా" అంటూ చేసిన కామెంట్లకు తాడేపల్లిగూడెం దద్దరిల్లింది. అటు చానెల్స్‌లో కూడా 'జగనే నా నాలుగో పెళ్లాం' అంటూ వ్యంగ్యంగా ట్రోలింగులు పెట్టడం అందరినీ ఆకర్షించింది.

దానితో తమ బాసు కామెంట్లను అందుకున్న సోషల్‌మీడియా జనసైన్యం.. ఒక అందమైన అమ్మాయి ఫొటో పెట్టి, 'ఈమెనే జగన్ నాలుగో పెళ్లాం' అంటూ చేసిన కామెంట్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. అయితే ఆ ఫొటోలోని అమ్మాయిని గతంలో ఎక్కడా చూసినట్లు లేదు. పోనీ ఏదైనా సినిమాలో హీరోయిన్‌గా చేసిందా అంటే అదీ లేదు. బహుశా దూరపు బంధువులు కామోసనుకున్నారు. కానీ తీక్షణంగా పరిశీలిస్తే అది జగన్‌ను పోలి ఉండటం.. వందశాతం జగన్ పోలికలు ఉండటం కనిపిస్తోందన్న కామెంట్లు నెటిజన్ల నుంచి వరదలా వెల్లువెత్తింది. బహుశా దానిని మార్ఫింగ్ కళతో జనసైనికులు కళాత్మకంగా తీర్చిదిద్దారేమో అన్న అనుమానం కూడా కలగక పోలేదు. ఇంతకూ 'పవన్ నాలుగో' పెళ్లాం'గా.. సోషల్‌మీడియాలో ప్రచారంలోకి వచ్చిన ఈ ఫొటో ఎవరిదో మీరూ ఓసారి పరిశీలించి, పరిశోధించండి


# తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపాడు

**అక్రమ అరెస్టులతో జగన్ రెడ్డి, నన్ను అడ్డుకోలేడు**

**చిలకలూరిపేటలో గెలవబోతున్నానని జగన్ నా కుమారుడిపై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపాడు.**

**మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

మంగళగిరి,మహానాడు: తప్పుడు కేసులతో ప్రతిపక్షనేతల్ని తొక్కేయాలన్న దుర్మార్గపు ఆలోచనల్లో భాగంగానే నా కుమారుడు శరత్‌ను అర్ధరాత్రి అదుపు లోకి తీసుకున్నారని, విధ్వంసం...విద్వేషాల కలయికగా మారిన వైసీపీ పాలనలో అక్రమ కేసులతో గిట్టనివారిపై కక్షసాధింపులకు పాల్పడు తున్న జగన్ రెడ్డి.. ముందు శరత్ చేసిన తప్పేమిటో చెప్పాలని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు.



మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ నేతలు వేమూరి ఆనంద్ సూర్య, అంగర రామ్మోహన్ రావులతో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఆ వివరాలు వారి మాటల్లోనే ...చంద్రబాబు నాకు టిక్కెట్ ప్రకటించిన 24 గంటల్లోనే నా కుమారుడు సహా...కుటుంబసభ్యులందరిపై తప్పుడు కేసులు పెట్టారు. ఏపీ స్టేట్ డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ విభాగం ఎవరి అధీనంలో పనిచేస్తోందో ముఖ్యమంత్రి చెప్పాలి. జగన్ రెడ్డి ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి %=×% వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. నాకు సీటు ప్రకటించిన 24 గంటల్లో కేసు పెట్టడం... నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేయడం చేశారు. అర్ధరాత్రి ఎక్కడెక్కడో తిప్పి, ఎప్పుడో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఇలాంటి పనులు జగన్ రెడ్డికి బాగా అలవాటే కదా! తెలుగుదే శం పార్టీలో బలమైన నాయకుల్ని దెబ్బతీయాలన్న ఆలోచన తప్ప, జగన్ రెడ్డికి మరేమీ పట్టడం లేదు. ఎదుటివారిపై పెట్టే తప్పుడుకేసులతో తనకు నష్టం జరు గుతుందని తెలిసినా జగన్ రెడ్డి ఆగడు. తోడబుట్టిన చెల్లిని, బాబాయ్ కూతురినే వేధిస్తున్న వ్యక్తి సామాన్యుల్ని.. ప్రతిపక్ష నేతల్ని వదిలేస్తాడా? పోలీసులు నా కుమారుడును 16 గంటలపాటు 6 స్టేషన్లు తిప్పారు. ఎక్కడ ఎవరిని అడిగినా మాకుతెలియదు.. సీఎం కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలనే చెప్పారు." అని పుల్లారావు తెలిపారు.

ప్రజల్లో తనకు.. తన పార్టీకి ఎదురుగాలి వీస్తోందనే జగన్ ఇలాంటి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాడు : కొల్లు రవీంద్ర పుల్లారావు కుమారుడు శరత్.. ఆయన కుటుంబసభ్యులపై DRI విభాగంతో అక్రమ కేసులు పెట్టించి, రాత్రి ఎప్పటికో మాచవరం పోలీస్ స్టేషన్లో సెక్షన్ 409, 461, 420లు నమోదు చేయించి, న్యాయమూర్తి శరత్ కు రిమాండ్ వేయించారు. ఇది చాలా దుర్మార్గమైన చర్య. తెలుగువారంతా ఈ ప్రభుత్వ తీరుని, ముఖ్యమంత్రి కక్షసాధింపుల్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. తనకు... తన ప్రభుత్వానికి ప్రజల్లో ఎదురుగాలి వీస్తోందనే జగన్ రెడ్డి ఇలాంటి చర్యలకు సిద్ధమయ్యాడు. తాడేపల్లిగూడెం సభ విజయవంతంపై రాష్ట్రమంతా చర్చ జరుగుతున్న తరుణం లో జగన్ రెడ్డి ఇలాంటి కుట్ర రాజకీయాలకు తెరతీశాడు. జగన్ రెడ్డి తప్పుడు కేసులతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా వెనకడుగు వేయం. మొన్నటివరకు సీఐడీ...ఇప్పుడు DRI.. శరత్‌కు న్యాయస్థానాల్లో న్యాయం జరుగుతుంది

తండ్రి అధికారం అడ్డుపెట్టుకొని సూట్ కేసు కంపెనీలు పెట్టి, లక్షలకోట్లు దోచేసిన జగన్ రెడ్డి.. తనలాగే యువపారిశ్రామికవేత్తలు కూడా తప్పుడు మార్గంలో సంపా దిస్తారని జగన్ అనుకుంటున్నాడు. శరత్ కు న్యాయస్థానాల్లో కచ్చితంగా న్యాయం జరుగుతుంది.

తప్పుడు కేసులతో ప్రతిపక్షాల్ని లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నాడు : మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు

జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యంపై.. ప్రజలపై నమ్మకం లేదు. అందుకే తప్పుడు కేసులతో ప్రతిపక్షాల్ని దెబ్బతీయడానికి తన మాట వినే సంస్థల్ని వాడుకుంటు న్నాడు. టీడీపీ-జనసేన పొత్తుని ప్రజలు ఆమోదించారు. తాడేపల్లిగూడెం సభ విజయవంతం కావడంతో జగన్ సహా వైసీపీనేతలకు ప్యాంట్లు తడుస్తున్నాయి. చెల్లె కొడుకు.. సొంత మేనల్లుడినే దీవించలేని జగన్ .. విద్యార్థులకు మేనమామ అవుతాడా?" అని అంగర ప్రశ్నించారు.

# ఈసారైనా రైతు గెలుస్తాడా?

ఢిల్లీలో జరుగుతున్న రైతుల నిరసన ప్రదర్శనల గురించి ఏ పత్రికలోనూ కథనాలు ఇప్పటి వరకూ రాలేదు. మొదటగా 21 తేదీన ఒక యువ రైతు పోలీస్ కాల్పుల్లో మరణించాడని పత్రికలు రాశాయి. లక్షలాది రైతులు ఢిల్లీకి ట్రాక్టర్లు, ట్రక్కులతో తరలి వస్తుంటే , కేంద్ర ప్రభుత్వం రోడ్లను మూసివేయడమే కాక కాంక్రీటు అడ్డ గోడలు కూడా నిర్మించింది. మిగిలిన రోడ్లకు ఇనప మేకులు దించి రైతుల రాకను నిరోధిస్తోంది. పంజాబ్, హర్యానా రైతులే కాక యు.పి, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రైతులు కూడా జతకలిసారు.

2020-21 నాటి ఐక్య కిసాన్ మోర్చా నేతృత్వంలో ఉద్యమం జరగగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉప సంహరించు కుంటున్నామని , రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించింది. ఇవి కాక ఉత్పత్తులకు తగిన ధరల హామీని, రుణ మాఫీని , శ్రామికుల వేతన ధరలు ఎక్కువగా ఉన్నందున ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానించాలని అడుగు తున్నారు రైతులు. దేశ జనాభాలో సగం పైగా వ్యవసాయ రంగంలో వుంటున్నా , దేశ జి.డి.పి లో వ్యవసాయరంగ వాటా 15 % మాత్రమే ఉండడానికి కారణం ఉత్పత్తులకు తగ్గ గిట్టుబాటు ధరలు లేక ఆదాయం కోల్పోవడం వల్లనే. రుణ మాఫీ అన్నది కేవలం బ్యాంకులలో తీసుకున్న రుణాలకే వర్తింప జేస్తూ , ప్రైవేటుగా వడ్డీలు తీసుకున్న వారికి వర్తించడం లేదు.

వ్యవసాయ రుణాలను రెట్టింపు ఇస్తున్నామని బ్యాంకులు చెబుతున్నారు. పట్టణ బ్యాంకుల్లో బంగారం కుదవబెట్టి వ్యవసాయ రుణాలుగా తీసుకుంటున్నారు. పట్టణ , నగరాలలో వ్యవసాయ భూమి ఎక్కడ వుంది ? ఇలాంటి రుణాలన్నింటినీ వ్యవసాయ రుణాలుగా బ్యాంకులు చూపిస్తున్నాయి. దానివల్ల మేము ఇవ్వవలసిన కోటా అయిపోయిందని పల్లె రైతుల రుణాలలో కోత విధిస్తున్నారు బ్యాంకర్లు.

విచిత్రం ఏమిటంటే రైతులకు న్యాయం చేయడు గానీ, రైతుల పక్షాన నిలబడిన స్వామినాథన్ , చరణ్ సింగ్ లకు 'భారతరత్న' ప్రకటించి మేమూ రైతు పక్షపాతిమే అని చూపించు కోవాలని అధికార కేంద్ర ప్రభుత్వం తాపత్రయం పడుతోంది. రైతులకు మేలు చేసిన ఆ మహానుభావులను గౌరవించుకోవడం ఆనందించ దగ్గ విషయమే అయినా , వారు వేటికోసం తమ జీవితాలను ధారబోసి రైతులకు న్యాయం చెయ్యాలని చేసిన సూచనలను మాత్రం గాలికి వదిలేశారు.

రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా మొదటగా స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని ప్రకటించాడు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని కూడా ప్రకటించారు. లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆ ప్రకటన చేసినా కాంగ్రెస్ పార్టీనే మొట్ట మొదటగా చేసిన కీలక ప్రకటనగా గుర్తింపు లభిస్తుంది. అసలు స్వామినాథన్ సిఫార్సులను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలిస్తే , పూర్తి మద్దతు ధర అని కాకుండా కనీస మద్దతుధర అన్నారు స్వామి నాథన్. కనీస మద్దతు ధరకు కూడా ఈ ప్రభుత్వాలు పూనుకోవడం లేదు. అదే పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ పరిచి , వారు నష్టాల పాలయ్యారని 14 లక్షల కోట్ల మేర వారికి రుణ మాఫీ చేశారు.

పారిశ్రామిక ఉత్పత్తులకు ధరలు వారే నిర్ణయించు కుంటారు. కానీ 140 కోట్ల ప్రజల ఆకలి తీరుస్తున్న , ప్రపంచానికి కూడా ఆకలి తీరుస్తున్న రైతులు ఉత్పత్తి చేస్తున్న ధాన్యానికి మాత్రం ప్రభుత్వం ధర నిర్ణయిస్తుంది. ధరలు కొద్దిగా పెరగగానే విదేశాల నుండి దిగుమతులు చేసుకుంటుంది. ఉచిత ఆహార పథకాల కోసం రైతుల నుండి ధాన్యాన్ని సేకరించడం కోసం ధరలను పెంచకుండా ఉండడం , విదేశాలకు ఎగుమతులను నిషేధించడం వల్ల ఉత్పత్తి పెరిగినప్పుడు ఒక్కసారిగా ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. కనీస మద్దతు ధర ( %ఎంఋ%) నిర్ణయంలో అనేక అవక తవకలకు పాల్పడి ధాన్యం ధరలకు కోత విధిస్తోంది కేంద్ర ప్రభుత్వం. %ఎంఋ% నిర్ణయించే దప్పుడు రైతులను పిలవ కుండా కార్పొరేట్ రంగం వారి ఆదేశానుసారం ప్రభుత్వ అధికారులే నిర్ణయాలు తీసుకుంటు న్నారు.

విత్తనాలు , ఎరువులు, క్రిమిసంహారక మందులను మాత్రమే పరిగణ లోకి తీసుకుని , పెరిగిన శ్రామికుల వేతనాన్ని కలపడం లేదు. పెరిగిన శ్రామిక వేతనాలే రైతుకు గుదిబండ అయ్యాయి. అప్పుకు వడ్డీలు చెల్లించాలి. ధాన్యానికి ధర నిర్ణయించాలి అంటే ఖర్చులు , పెట్టుబడి అంతా ఒక పట్టికలాగా వేసుకుని వచ్చి , మొత్తం ఖర్చుకు వడ్డీ కలిపి , మొత్తం ఖర్చును తేల్చి , ఖర్చులో సగం అదనంగా కలిపి కనీస ధరను ఇవ్వాలని స్వామినాథన్ సూచించారు.

రైతుల దుస్థితికి ఒక్క మోడీనే కారణం కాదు గానీ, 2014 నుండి బాగా దిగజారింది రైతు పరిస్థితి. పి.వి. నరసింహా రావు గారి సరళీ కృత ఆర్థిక విధానాలతో క్రమేణా కొద్ది కొద్దిగా సంక్షోభంలోకి వ్యవసాయం నెట్టివేయబడింది. వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించని బి.జే.పి , కార్పొరేట్ రంగం వల్లే దేశం అభివృద్ధి చెందుతుందని నమ్ముతుంది దీనికి అసలు మూలం. కార్పొరేట్ రంగానికి వరుసలు పెట్టించే ప్రయత్నం చేస్తూ, వారికి కాలికి ముళ్లు గుచ్చుకుంటే, తమకు కంట్లో ముళ్లు గుచ్చుకున్నట్లుగా బి.జే.పి ప్రభుత్వం భావిస్తోంది. కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహిస్తూ, వ్యవసాయాన్ని నట్టేట ముంచి వేస్తున్నారు.

ఈ ఎన్నికలకు రామాలయ నిర్మాణాన్ని చూపించి ఓట్లు దండుకోవాలని సర్వరోగ నివారిణి లాగా, అన్ని సమస్యలకు రామాలయం నిర్మాణమే పరిష్కారమని చూపిస్తోంది. రైతులకు ఇవ్వవలసిన రుణాలను కార్పొరేట్ రంగానికి మళ్లిస్తోంది. గత కొంత కాలంగా చేపలు, రొయ్యలు , పామాయిల్ , పళ్లు, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు పెరిగి, అనేక మంది ఈ రంగంలో ఉపాధి పొందుతుంటే , రుణాలు కూడా అదే క్రమంలో పెంచాలి.

ఈ వ్యవసాయాన్ని కూడా గంపగుత్తగా కార్పొరేట్ రంగానికి అప్పగించే ప్రయత్నాలు చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. దానిని రైతు సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తలంచి వారిపై దమన నీతిని ప్రయోగిస్తోంది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ సాధనాలు, ఇతర సాంకేతికత పనిముట్లు, అంతా కార్పొరేట్ రంగం శాసిస్తూ , ఖర్చును తగ్గించే ఆధునిక సాంకేతికతను రైతుకు అందకుండా చేస్తున్నారు కార్పొరేట్లు.



అన్నం పెట్టే రైతుల మీద విష ప్రచారం చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఎ.పి లో వై.సి.పి ప్రభుత్వం పెత్తందార్లకు , బడుగుల మధ్య పోటీ అని ఎలా ప్రచారం చేసుకుంటున్నదో, రైతులు ఉగ్రవాదులని, దేశద్రోహులని అంటోంది కేంద్ర ప్రభుత్వం. ఈ దేశాన్ని ఇప్పటి వరకు పాలించిన ప్రధానుల్లో చరణ్ సింగ్ మాత్రం పూర్తి రైతు పక్షపాతి. కానీ వారు ఎక్కువకాలం పరిపాలించలేక పోయారు. మిగతా అందరూ కార్పొరేట్లకు అనుకూలురే. సమస్యలు అంటే కార్పొరేట్ల సమస్యలే సమస్యలు. రైతుల మొహం చూసే వారే లేరు. స్వామినాథన్ చేసిన సూచనల వల్ల , హరిత విప్లవం వచ్చి స్వయంసమృద్ధి సాధించుకుని , విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నాం.

ఆ క్రెడిట్ అంతా రైతులదే. అప్పులు చెల్లించలేక ఎన్నో వేల ఆత్మహత్యలు జరిగినా, రైతులు మాత్రం ప్రజల నోటికి ఆహారం అందిస్తున్నారు. నేడు ప్రధాని మోదీ మాత్రం రైతుల కోసం శ్రమిస్తానని , రెట్టింపు ఆదాయం వచ్చే విధంగా చట్టాలు చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నాడు. రామాలయం ప్రారంభోత్స వంతో, ఇక గెలిచిపోయామని విర్రవీగే సమయంలో, 400 సీట్లు దక్కించుకోవాలని ఉవ్విళ్లూరుతున్న వేళ హఠాత్తుగా రైతులు నిరసన మొదలుపెట్టడంతో, మరో పక్క కాంగ్రెస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు , చట్టబద్ధత చేస్తామని ప్రకటించడంతో , దిక్కుతోచని స్థితిలో స్వామినాథన్ , చరణ్ సింగ్ లకు 'భారతరత్న' ప్రకటించి, విషయాన్ని ప్రక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మేధావులు భావిస్తున్నారు.

ఒక్కదెబ్బకు రెండు పిట్టలు మాదిరి , చరణ్ సింగ్ కు భారతరత్న ప్రకటించి , ఇండియా కూటమిలో ఉన్న చరణ్‌సింగ్ మనవడు జయంత్ సింగ్‌ను బి.జె.పిలోకి చేర్చుకో బోతు న్నారట. msp ప్రకటిస్తే ద్రవ్యోల్బణం పెరుగు తుందని , దానివల్ల 10 లక్షల కోట్లు ఆర్థిక భారం పెరిగుతుందనే అడ్డగోలు వాదన చేస్తోంది. బి.జె.పి. కేవలం గుప్పెడు కార్పొ రేట్లకు 14 లక్షల కోట్లు రుణ మాఫీ చేయగా , కోట్ల మంది రైతులకోసం స్థూల జాతీయ ఆదాయంలో 1% 10 లక్షల కోట్లు ఏ మూలకు వస్తాయి. దానివల్ల కొనుగోలు శక్తి పెరిగి , అది మరలా కేంద్ర ఆదాయం కింద మారుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ మూడో ఆర్థిక శక్తిగా భారత్ ను తీసుకు వెళతాను అని చిలక పలుకులు పలుకుతున్న బి.జె.పి ప్రభుత్వం దేశ జనాభాలో 60 % పైగా ఉన్న రైతులను పట్టించుకో కుండా, వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యకుండా, ఏ విధంగా మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది ? దేశంలో రైతుకు సరాసరి దినసరి ఆదాయం 30 రూపాయలు మాత్రమే. అంటే భారత్‌లో కడు పేదవాడు రైతే అని అర్థం అవుతోంది. వరి, గోధుమలకు మాత్రమే నియంత్రిత మార్కెట్ వ్యవస్థలు ఉన్నాయి. మిగతా 21 పంటలకు సరైన మార్కెట్ వ్యవస్థ లేదు. 15% మంది రైతులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందని, మిగతా 85% మంది మార్కెట్ దయాదాక్షిణ్యాలపై, కమిషన్ ఏజం ట్లపై, వ్యాపారులపై ఆధారపడుతున్నారని నివేదికలు చెబుతు న్నాయి. వారికి న్యాయం జరగాలి అంటే స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయడమే ఏకైక మార్గం.

రైతులకు ఆదాయం పెరిగితే, ఆర్థిక వ్యవస్థ పుంజుకుని దేశం బలవర్ధకమయి , కొనుగోలు శక్తి పెరిగి , అనుబంధ వ్యాపారాలు పెరిగి, పర్యాటకం కూడా అభివృద్ధి చెందుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వాల భయం , రైతులు తమకు ప్రత్యామ్నాయం అవుతారని , తమను శాసిస్తారని భయపడి అణిచివేత విధానాలను అవలంభిస్తున్నారు. రైతుల ఆందోళనలు ఒక్క భారత్ లోనే కాదు , ప్రపంచంలో చాలా దేశాల్లో ఆందోళనలు జరుగు తున్నాయి. ఏ పరిశ్రమకైనా ముడి సరుకు అందించేది రైతులే. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఎక్కువ చెల్లిస్తే తమ లాభాలు తగ్గిపోతాయని పారిశ్రామిక వేత్తలు భావిస్తారు.

అందుకే రైతులపై విష ప్రచారం చేస్తున్నారు. msp పొందడం అనేది రైతు హక్కు. కాంగ్రెస్ పార్టీ msp చట్టబద్ధత అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేసుకోగలగాలి. కూటమి పార్టీలు ఎక్కువ రైతు మద్దతు పార్టీలే కనుక , పత్రికలు కూడా రైతు ఉద్యమానికి మద్దతు ఇచ్చి ముందుకు నడిపిస్తే స్వామినాథన్ సిఫార్సుల ద్వారా రైతులకు న్యాయం జరుగుతుంది.

వి. ఎల్. ప్రసాద్.

8
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 02, మార్చి 2024



# కాళేశ్వరం కాదు... తెలంగాణ పాలిట శనీశ్వరం

**హైదరాబాద్, మహానాడు:**

**కాళేశ్వరం పండు మింగిండు, జనాలకు తొక్క మిగిల్చిండు.**

**ఇప్పుడు ఛలో మేడిగడ్డ అంటుండు.**

హత్య చేసినోడికి చచ్చినోడి శవం ఎట్లుందో... అని మరుసటిరోజు చూసేదాకా నిద్రపట్టదట... అదే వాడిని పోలీసులకు పట్టిస్తదని చెబుతుంటరు.

ఇప్పుడు "మనోళ్ళ" పరిస్తితి అచ్చం అట్లనే ఉన్నది. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును సర్వనాశనం చేసి, మేడిగడ్డ పర్యటన అంటూ బయలు దేరిన్రు.

జస్ట్ రెండు పిల్లర్లు పర్రెలిచ్చినయ్...దానికి ఇంత లొల్లి చేస్తుంరు...రిపైర్ చేయకుండా మొత్తం బ్యారేజీ కొట్టుకు పోయేలాగా కుట్ర చేస్తుంరు... అని మొత్తం సమస్యను చిన్నదిగా చేసే ప్రయత్నం...ప్రజలను పక్కదోవ పట్టించే ఎత్తుగడ.

లిలిలిలిలిలిలిలిలిలిలి

నిజంగా సమస్య చిన్నదా?

కాళేశ్వరం ప్రాజెక్టులో ఎత్తాల్సిన మొత్తం 215 టిఎంసి నీటిలో 195 టిఎంసి లు ఎత్తాల్సింది మేడిగడ్డ నుండే.

మిగతా 20 టిఎంసి లు గత ప్రభుత్వాలు కట్టిన ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి...

డిపిఆర్ (DPR-Detailed Project Report)లో చెప్పిందిదే.

అంటే కాళేశ్వరం ప్రాజెక్టులో రావాల్సిన మొత్తం నీటిలో 90 శాతం మేడిగడ్డ నుండే ఎత్తాలి.

మేడిగడ్డ పక్కనే కాళేశ్వరం గుడి ఉంటది...అందుకే మొత్తం ప్రాజెక్టుకు కాళేశ్వరం ప్రాజెక్టు అని పేరు వచ్చింది.

ఇప్పుడు మేడిగడ్డ కుంగిందంటే మొత్తం కాళేశ్వరం కుంగినట్టే.

****

ఈ పెద్దమనుషులు మేడిగడ్డను కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయ అని మొన్నటిదాకా చెప్పింరు.

ఇప్పుడు మేడిగడ్డ కుంగడంతో మాట మారుస్తున్నరు.

కాళేశ్వరం అంటే "అదో పెద్ద వ్యవస్థ"... ఇన్ని పంపు హౌసులు అన్ని బ్యారేజీలు...ఇన్ని కిలోమీటర్ల కాలువలు అంటూ జనాలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నరు.

****

మొత్తం కాళేశ్వరం వ్యవస్థనే చెత్త కుప్పగా మారిందనే విషయం ప్రజలనుండి దాయాలని చూస్తున్నరు..

****

మొదట మేడిగడ్డ సంగతి చూద్దాం.

పిల్లర్లు కుంగగానే కాంట్రాక్టరే మొత్తం రిపైర్ చేస్తాడని వాడితో బలవంతంగా స్టేట్ మెంట్ ఇప్పిచ్చింరు... ఇది అబద్ధమని "మనోల్లకు" ముందే తెలుసు.

ఎలక్షన్ కాగానే వాడు మాట మార్చిండు... ఇది ఈపిసి కాంట్రాక్టు కాదు... లంప్ సమ్ (Lumpsum) కాంట్రాక్టు... కాబట్టి మా బాధ్యత ఏం లేదు... మొత్తం ప్రభుత్వమే భరించాలి... అని వాడు బిగదీసుకొని కూర్చున్నడు.

"మనోళ్ళు" ఇప్పుడు మాట మార్చింరు... ఎన్ని వేలకోట్ల ఖర్చైనా ప్రభుత్వమే భరించాలి... మళ్ళీ కట్టాలి... అని ఇప్పుడు లొల్లి.

***

మేడిగడ్డ రిపైర్ ఎక్కడ మొదలు పెట్టాలో ఎవ్వడికీ తెలియట్లే...

ఇందులో కేవలం రెండు పిల్లర్లు కుంగినయని చెబుతున్నరు...

వాస్తవానికి ఈ రెండు పిల్లర్లతో పాటు మేడిగడ్డలో మొత్తం 85 పిల్లర్లు నిలబడిఉన్నది ఒకే శ్లాబు (Raft)పైన ఈ శ్లాబు మొత్తం ఒకేసారి ఒకే నిర్మాణంగా (Monolithic) వేశారు...శ్లాబు కుంగకుండా ఈ పిల్లర్లు కుంగవు.

శ్లాబు కుంగిందంటే మొత్తం పిల్లర్లకు ప్రమాదం ఉన్నట్టే.

కాన్సర్ శరీరం మొత్తం పాకిందా?... లేక ఒక పార్ట్ కే పరిమితమా...? ఇంకా తేలలే...! అప్పుడే పేషంటుకు కీమో తెరపీ మొదలు పెట్టమని గగ్గోలు పెడుతున్నారు.

పాత అలవాటు ఇంకా పోలే.

కాంట్రాక్టర్ కు పని ఇవ్వడం... కమిషన్ మెక్కడం... జనాలకు పనికొస్తదా...లేదా... అనే ప్రశ్నే లేదు.

****

అసలు సమస్య 2019 లోనే మొదలైందనీ...ఎవ్వడూ పట్టించుకోకుండా గాలికొదిలేస్తే సమస్య ఇక్కడిదాకా వచ్చిందని అప్పట్లో ఇంజనీర్లు రాసిన లెటర్లు స్పష్టం చేస్తున్నాయి...విజిలెన్స్ రిపోర్టులో అప్పటి ఫోటోలు కూడా బయటకొచ్చినయ్. కాంట్రాక్టరుకు శాలువా కప్పి నెత్తికెక్కించుకుంటే వాడు ఇంజనీర్ల మాట ఎందుకు వింటడు... రిపైర్...గిపైర్ నై జాంతా ... అని ఆ లెటర్లను చెత్తకుప్పలో పడేసిండు.

మూడేళ్లు నిద్ర పోయి, ప్రాజెక్టులు నిండా మునిగినంక... అధికారం కోల్పోతే కానీ సోయిరాలేదు.

ఇప్పుడు అంటిన బురదను ఎదుటోడికి పూసే ప్రయత్నం.

****

మొత్తం బ్యారేజీకే ప్రమాదం ఉందని కేంద్ర నిపుణుల బృందం తేల్చింది...

మేడిగడ్డ ప్రమాదం ఆషామాషీ కాదు...ఇది ప్లానింగు... డిజైను...నిర్మాణము...నాణ్యతా...నిర్వహణ లోపాలన్నీ కలిసి ఈ ప్రమాదం జరిగిందని కేంద్ర నిపుణుల బృందం తేల్చింది.

పూర్తి స్థాయి ఇన్వెస్టిగేషన్ చేస్తే గానీ రిపైర్ ఎలా చేయాలో తెలియదు.

ప్రమాదం కేవలం మేడిగడ్డకే కాదు... మేడిగడ్డలాగే డిజైన్ చేసి నిర్మాణం చేసిన అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలకు కూడా ప్రమాదం ముంచి ఉన్నదని కేంద్ర బృందం తేల్చింది.

అంటే గోదావరిపై కాళేశ్వరంలో భాగంగా కొత్తగా కట్టిన అన్నిబ్యారేజీలకు ప్రమాదం తప్పదన్న మాట.

****

అసలు కారణం తెలుసుకోకుండా హడావిడిగా రిపైర్ చేస్తే... మళ్ళీ వరదొచ్చి కొట్టుకు పోతే... "చూడండి.. వీళ్ళ పని తనం ఎలా ఉందో..." అని దెప్పిపొడవచ్చు.

పూర్తి స్థాయి ఇన్వెస్టిగేషన్ ఆలస్యమయి రిపైర్ చేయకుంటే... వరదలకు బ్యారేజీ పాడయితే... కావాలని మేడిగడ్డ ను ముంచింరు అని ప్రభుత్వాన్ని బదనామ్ చేయొచ్చు.

"మనోల్ల" తెలివి మామూలుగా లేదుగా?!

****

జనాలకు తెలియని విషయం ఇంకోటుంది... మనోళ్ళు ఫిబ్రవరి 2023లోనే అసలు లోపాలు ఎమున్నాయో అని సెంట్రల్ వాటర్ కమిషన్‌కు (CWC) ఒక లెటర్ రాసింరు...

CWC లెటర్లో ఏమున్నదో తెలుస్తే కళ్ళు బైర్లు కమ్ముతాయి.

మొత్తం మేడిగడ్డకు సెలెక్ట్ చేసిన స్థలమే సరైంది కాదు... మెడకాయమీద తలకాయ ఉన్నోడు ఎవ్వడు కూడా అలాంటి ప్రదేశాలలో బ్యారేజీ కట్టరు అని కుండ బద్దలు కొట్టినట్టు చెప్పింరు.

అంతేనా... మొత్తం పంపు హౌసుల నిర్మాణం లోప భూయిష్టంగా జరిగిందనీ... వరదొచ్చినప్పుడల్లా అవి మునగడం ఖాయమనీ.. ఆ లెటర్లో రాసింరు.

"మనోళ్ళు" ఆ లెటర్ ను అత్యంత రహస్యంగా ఉంచింరు.

****

ఇప్పుడు మేడిగడ్డ బ్యారేజీ రిపేరు చేస్తే, దాని పంపు హౌసు మునగదని గ్యారెంటీ లేదు...

ఈ రెండూ మునగ కుంటె...అన్నారం పంపు హౌసో... సుందిళ్ళ పంపు హౌసో మునగదని గ్యారెంటీ లేదు.

ఈ మూడు బ్యారేజీలలో ఏ ఒక్క దానికి సమస్యొచ్చినా ఏ ఒక్క పంపు హౌసు మునిగినా మొత్తం కాలేశ్వరానికి మరో రెండేళ్ళు మంగళం పాడినట్టే...ఒక్క చుక్కా పైకెక్కదు.

ప్రాజెక్టు దండగ... కాంట్రాక్టర్లకు పండగ.

****

ప్రమాదం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకేనా?

లక్షకోట్లు గుమ్మరించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఈ నాలుగేళ్లలో జరిగిన ప్రమాదాలు చూడండి.

1. మేడిగడ్డ పంప్ హౌజ్ మునిగింది...ఇప్పటికీ 11 పంపులు తుక్కుగానే ఉన్నాయి.
2. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ కాలువలు ఏటా కూలుతూనే ఉన్నాయ్.
3. అన్నారం పంప్ హౌజ్ మునిగింది.
4. సుందిళ్ళ బ్యారేజీ కట్టలు తెగినయ్.
5. మేడారం పంప్ హౌజులు క్రాకులిచ్చినయ్.
6. రామడుగు సొరంగాలు కూలినయ్.
7. మిడ్ మానేరు డ్యామ్ కుంగింది.
8. కొండపోచమ్మ రిజర్వాయర్ కు రంధ్రాలు పడ్డయ్...
9. మల్లన్నసాగర్ కాలువకు బొక్కలు పడ్డయ్... పందికొక్కులు ఈ బొక్కలు పెట్టినయని సమర్ధించుకున్నరు.
10. ఎక్కడికక్కడ పంపు హౌజులకు, సొరంగాలకు, కాలువలకు పెచ్చులూడు తున్నయ్...
11. ఇప్పుడు అసలైన మేడిగడ్డ బ్యారేజి కూడా కుంగింది.
12. అన్నారం బ్యారేజీ కింద బుంగలొచ్చినయ్.

****

100 ఏళ్ళు ఉండాల్సిన ప్రాజెక్టుకు...4ఏళ్లకే వందేళ్లు నిండినయ్...ఖర్మ...!

ఇది కాళేశ్వరం కాదు...నిజంగానే తెలంగాణ పాలిట శనీశ్వరం.

****

సమస్య ఒక్క మేడిగడ్డదే కాదు... మొత్తం కాలేశ్వరానిది... సమగ్ర విచారణ చేయించకుండా తొందర పడి రిపేర్లు చేస్తే వేల కోట్ల రూపాయల ప్రజాధనం మళ్ళీ వృధా అవుతుంది... బాగుపడేది మళ్ళీ "మనోళ్లే".

వీళ్ళ డ్రామాలను ప్రభుత్వం పట్టించుకోకూడదు.

*- తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టిజేఏసి)*

# జగన్‌పై జంగ్!

- జగన్‌పై సర్పంచుల తిరుగుబాటు
- జగన్ ఓడితేనే మన మనుగడ
- అదే నినాదంతో రోడ్డెక్కనున్న సర్పంచ్, స్థానిక ప్రతినిధులు
- ఈ పాపం మాది కాదు.. జగన్‌దే
- జగన్‌పై తిరగబడ్డ స్థానిక ప్రజాప్రతినిధులు
- కలెక్టర్ ఆఫీసుల ముందు నిరాహారదీక్షలు
- జగన్ మోసంపై గ్రామాల్లో ఎక్కడికక్కడ రచ్చబండ
- సర్పంచుల సంఘం,-ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ ఏకగ్రీవ తీర్మానం
- సర్పంచులలో 60 శాతం వైసీపీకి చెందిన వారే
- పార్టీకి మూకుమ్మడి రాజీనామా చేసిన వైసీపీ సర్పంచుల సంఘం
- నిరాహారదీక్షలకు వారు సైతం
- వైసీపీకి ముందస్తు 'గ్రామగాయం'

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ ఓడితేనే మన మనుగడ నినాదంతో ఏపీలోని సర్పంచులు-ఎంపీటీసీ-జడ్పీటీసీ-కౌన్సిలర్లు సీఎం జగన్‌పై కదం తొక్కనున్నారు. జగన్ ఓడితేనే మన మనుగడ నినాదంతో జగన్‌పై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు. వీరిలో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు కూడా ఉండటం వైసీపీకి కలవరం కలిగించే అంశం.

ఆమేరకు సర్పంచుల సంఘం-ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, జగన్ ఓడితేనే మన మనుగడ అంటూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడం సంచలనం సృష్టిస్తోంది.

కొన్నేళ్ల నుంచి తమకు రావలసిన బకాయిల కోసం, వివిధ రూపాల్లో ఆందోళన-నిరసనలు చేస్తున్న సంఘం.. జగన్‌ను ఓడించాలంటూ ఎన్నికల ముందు తీర్మానం చేయడం వైసీపీకి శరాఘాతమే. ఈ సంఘంలో అధికార వైసీపీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఉండటం మరోషాక్. నిజానికి రాష్ట్రంలోని సర్పంచులలో 60శాతం వైసీపీకి చెందిన వారే ఉండగా.. అందులో రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారు 50 శాతానికి పైగా ఉన్నారు. ఇప్పుడు వీరంతా సొంత పార్టీ సీఎం జగన్‌కు వ్యతిరేకంగా గళం విప్పి, రోడ్డెక్కడం ఆసక్తికరంగా మారింది.

గ్రామాభివృద్ధికి కేంద్రం నేరుగా ఇస్తున్న నిధులను సైతం



జగన్ ప్రభుత్వం దొంగిలించిందంటూ, సంఘం కోర్టుకెక్కి న్యాయపోరాటం చేసింది. పెండింగ్ బిల్లులపై జరిపిన సుదీర్ఘ న్యాయపోరాట ఫలితంగా, జగన్ ప్రభుత్వం కొంతమేరకు నిధులు చెల్లించాల్సి వచ్చింది. తర్వాత వాటిని కూడా ప్రభుత్వం నిలిపివేయడంతో సర్పంచులు రోడ్డెక్కి, భిక్షాటన కూడా చేసిన దృశ్యాలు వైసీపీని అప్రతిష్టపాలు చేశాయి. మరికొందరు సర్పంచులు అప్పులపాలై హైదరాబాద్, బెంగళూరుకు వలస వెళ్లి, హోటళ్లలో పనిచేస్తున్న దయనీయ దృశ్యాలు మీడియాలో దర్శనమిచ్చాయి.

ఇవన్నీ కేంద్రం నుంచి వచ్చిన నిధులను, జగన్ సర్కారు దారిమళ్లించిన ఫలితమేనంటూ సర్పంచులు ప్రచారం చేస్తున్నారు. ఈ పరిణామాలు సహజంగా వైసీపీకి కలవరం కలిగించేవే. ప్రధానంగా రోడ్డెక్కి నిరసన ప్రకటిస్తున్న వారిలో, వైసీపీకి చెందిన స్థానిక





ప్రజాప్రతినిధులు కూడా ఉండటం, అధికారపార్టీని ప్రాణసంకటంగా పరిణమించింది. ఈ నేపథ్యంలో వైసీపీకి అనుబంధంగా ఉన్న సర్పంచుల సంఘం మొత్తం, ఆ పార్టీకి సామూహికంగా రాజీనామా చేయడం జగన్‌కు షాక్ ఇచ్చినట్లయింది.

రెండు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయి. గ్రామాల్లో వైసీపీకి సర్పంచులే బలం. ఎంతమంది వాలంటీర్లు ఉన్నా, గ్రామాల్లో సర్పంచులకే విలువ ఎక్కువ. ఈక్రమంలో జగన్‌ను ఓడించాలంటూ.. స్థానిక ప్రజాప్రతినిధులంతా మూకుమ్మడి తీర్మానం చేయడం, వైసీపీ అభ్యర్ధులను మింగుడుపడకుండా ఉంది. అందులో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు కూడా ఉండటం, వైసీపీని కలవరపాటుకు గురిచేస్తోంది. పెండింగ్ బిల్లుల కోసం వైసీపీ ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్చార్జి మంత్రులు, చివరకు సీఎంఓచుట్టూ కాళ్లరిగేలా తిరిగినా, ఎలాంటి ఫలితం లేకుండా పోయింది.

దానితో ఇక జగన్‌ను ఓడించడమే, తమ సమస్యకు ఏకైక పరిష్కారం అన్న తెగింపు నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తోంది. తాము అధికారంలోకి వస్తే , సర్పంచులకు బిల్లులు చెల్లిస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు-యువనేత లోకేష్ తరచూ హామీలిస్తుండటమే, వారి తెగింపునకు కారణంగా కనిపిస్తోంది.

జగన్ నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలోని 12,918 గ్రామాల్లో.. 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజల, రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడిందన్నది వారి ఆవేదన." జగన్ వల్ల ప్రజాప్రతినిధులు ప్రజల ముందు అసమర్ధులుగా నిలబడాల్సి వస్తోంది. ఈ పాపం మాది కాదు. జగన్‌దే. అందుకే మేం తిరగబడాలని నిర్ణయించుకున్నాం. ఇది చాలా సాహసోపేత నిర్ణయం అని తెలుసు. కష్టాలు వస్తాయని తెలుసు. అయినా ఎదుర్కొంటాం. మా సంఘంలో టీడీపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐతోపాటు వైసీపీ ప్రజాప్రతినిధులు కూడా ఉన్నారు. అంతా కలసి జగన్‌ను గద్దె దించేందుకు సమిష్టిగా పోరాడతాం. అందుకే జగన్ ఓడితేనే మన మనుగడ అన్న నినాదం తీసుకున్నాం" అని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.

జగన్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు.. 'జగన్ ఓడితేనే మన మనుగడ' నినాద అవసరం గురించి, వారి పరిధిలోని ప్రజలతో చర్చకు పెట్టనున్నారు. జగన్ ఏవిధంగా తమ గ్రామాలకు వచ్చిన నిధులను పక్కదారి పట్టించారు? దాని వల్ల గ్రామంలో అభివృద్ధి ఎలా ఆగింది? గ్రామానికి వచ్చే నష్టాల గురించి స్థానిక ప్రజలకు, రచ్చబండ ద్వారా వివరిస్తున్నారు. 26వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద చేస్తున్న ఆందోళన సర్కారుకు శిరోభారంగా మారింది.

తాజా పరిణామాలు జగన్ సర్కారుకు తలనొప్పిగా పరిణమించాయి. గ్రామాల్లో బలం ఉన్న సర్పంచులు తిరుగు బాటు చేస్తే.. కొన్ని కీలక గ్రామాల్లో పోలింగ్ రోజు, బూత్ ఏజెంట్లు కూడా దొరకరన్న ఆందోళన, వైసీపీ అభ్యర్ధులలో మొదలయింది. గ్రామాల్లో వాలంటీర్ల వ్యవస్థ బలంగా ఉన్నప్పటికీ, సర్పంచులు చెబితేనే ఓట్లు వేసే వర్గాలు చాలా ఉంటాయని గుర్తు చేస్తున్నారు. గ్రామాల్లో పేద-మధ్య తరగతి వర్గాలు, సర్పంచుల మాట జవదాటరని గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచులతో పెట్టుకుని.. తమ అధినేత తప్పు చేసి, తమ విజయంతో ఆడుకుంటున్నారని వైసీపీ అభ్యర్ధులు తలపట్టుకుంటున్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 02, మార్చి 2024

## ఏపీకి కేంద్రం ఇస్తున్న నిధుల లెక్క ఇదీ..

"ఏపీకి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం ఇస్తుందో చెప్పండి? మేం ఇస్తున్న నిధులే మాకు ఇస్తున్నారు. మాకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేసి, అప్పుడు మీ గొప్పల గురించి చెప్పుకోండి. అయినా మీరు కూడా అప్పులు చేస్తున్నారు కదా".. అప్పుడెప్పుడో కొడాలి అండ్ ఆళ్ల నాని పత్రికాముఖంగా రాష్ట్ర బీజేపీ నేతలకు సంధించిన ప్రశ్నలివి.

అటు కాంగ్రెస్ సైతం, రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపిస్తోందని విమర్శలు గుప్పిస్తోంది.

ఈ నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. రాష్టానికి ఏయే రంగాలకు నిధులు కేటాయిస్తుందో ఓసారి చూద్దాం. వీటిలో ముప్పావు శాతం పథకాలు.. కేంద్ర నిధులతో నడుస్తుండగా, మరి కొన్ని కేంద్ర నిధులు మళ్లించి.. జగన్ సర్కారు అమలుచేస్తున్నవి.

ఆంధ్రప్రదేశ్ కి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న పథకాలు

1 గ్రామాల్లో సిమెంట్ రోడ్లు
2 కట్టిన సచివాలయం బిల్డింగులు
3 కట్టిన విలేజ్ క్లినిక్స్
4 కట్టిన రైతు భరోసా కేంద్రాలు
5 ఇంటింటికి కుళాయి నీళ్లు
6 ప్రధానమంత్రి ఉచిత ఇల్లు కట్టుకోవడానికి డబ్బు
7 గ్రామాల్లో వాటర్ ట్యాంకులు
8 డ్వాక్రా మహిళలకు రుణాలు
9 ఐదు లక్షల వరకు చికిత్స పొందే కార్డులు ఆయుష్మాన్ భారత్
10 పిఎం కిసాన్ నిధులు సంవత్సరానికి 6000
11 స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజనం, క్లాసురూము ఆధునీకరణ, యూనిఫామ్స్ , స్కూల్ డెవలప్మెంట్. వీటికి 75% వాటా సెంట్రల్ గవర్నమెంట్ ఇస్తుంది
12 గర్భిణీ లకు పౌష్టిక ఆహారం మరియు ప్రసవ సమయంలో 5000 రూపాయలు
13 అంగన్వాడీలో అందరికీ ఇస్తున్న పౌష్టిక ఆహారం
14 పల్లెటూర్లలో డ్రైనేజీ వ్యవస్థ సైడు కాలువలు



15 జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక్కరు పనిచేసినందుకు 169 రూపాయలు పంచాయతీకి నిధులు ఇవ్వటం
16 పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేయడం
17 ప్రతి నెల ప్రతి గ్రామానికి వైద్య సదుపాయం
18 పశువుల కి సంబంధించి అంబులెన్సులు
19 గ్రామాల్లో వీధి దీపాలు
20 అందరికీ ఉచిత రేషన్
21 104 వాహనాలు
22 భూములకు డిజిటల్ ధృవపత్రం
23 వీధి వ్యాపారులకు 10,000 రూపాయల రుణం ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. వీటిలో ఏదైనా కేంద్ర ప్రభుత్వ వాటా లేదు అని మీరు చెప్పగలరా?

**- పుల్లార్కట్ దిలీప్, బీజేపీ సీనియర్ నేత, విజయవాడ**

## ఏపీకి 465 కంపెనీల

# సీఏపీఎఫ్ బలగాలు

**- మరో 26 కంపెనీల ఎస్ఏపీ బలగాలు**

**- చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి అభ్యర్థన**


**- కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాతో వీడియో కాన్ఫరెన్స్**

**విజయవాడ,మహానాడు:**

పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన చేశారు. ఎన్నికల సమయంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్ల కోసం ఏపీకి 465 కంపెనీల సీఏపీఎఫ్ (సెంట్రల్ ఆర్మర్డ్ పోలీసు ఫోర్సెస్) బలగాలు అవసరమవుతాయని కోరారు.

కేంద్ర హెూంశాఖ కార్యదర్శికి ఈ విషయాన్ని తెలిపారు. కేంద్ర హెూంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జనవహర్ రెడ్డి పాల్గొన్నారు. రానున్న ఎన్నికల్లో 58 కంపెనీల ఏఎస్పీ (స్పెషల్ ఆర్మర్డ్ ఫోర్సెస్) బలగాలు అవసరమవుతాయని కోరారు.

ఎస్ఏపీకి సంబంధించి ప్రస్తుతం 32 బలగాలు మాత్రమే ఉన్నాయని వివరించారు. మరో 26 కంపెనీల ఎస్ఏపీ బలగాలను పంపాలని అజయ్ భల్లాకు జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వివిధ రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలు, సీఈవోలు,



హెూం సెక్రటరీలతో అజయ్ భల్లా ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశారు. ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా, హెూంశాఖ కార్యదర్శి హరీశ్ కుమార్ గుప్తా, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కితే సరిపోదు.. అనుభవం కూడా అవసరం!

ఒకడు విమానాశ్రయంలో విమానాలు తుడిచే పనిలో ఉన్నాడు. అలా తుడుస్తున్నప్పుడు కాక్పిట్ లో, 'విమానం నడపడం ఎలా?' అన్న పుస్తకం కనపడింది.

అతనిలో ఆసక్తి కలిగి పుస్తకం తెరిచాడు.

మొదటి పేజీలో 'విమానం ఇంజన్ స్టార్ట్ అవ్వాలంటే ఆకుపచ్చ బటన్ నొక్కాలి' అని ఉంది. అతడు అది నొక్కాడు. విమానం ఇంజన్ స్టార్ట్ అయింది.

అతడికి ఆసక్తి పెరిగింది. రెండో పేజీ తిప్పాడు.

'విమానం కదలాలంటే 'పచ్చ బటన్ నొక్కండి' అని ఉంది. అతడు నొక్కి చూసాడు. విమానం కదిలింది.

అతడు మరింత ఆసక్తిగా మూడో పేజీ తెరిచాడు.

'విమానం వేగం అందుకోవాలంటే నీలం బటన్ నొక్కండి' అని ఉంది. అతడు నీలం బటన్ నొక్కాడు. విమానం వేగం అందుకుంది.

అతడు మరింత ఉత్సాహంగా నాలుగో పేజీ తిప్పాడు.

'విమానం గాలిలోకి ఎగరాలంటే ఆరెంజ్ బటన్ నొక్కండి' అని ఉంది. అతడు ఆరంజ్ బటన్ నొక్కాడు. విమానం గాల్లోకి లేచింది.

యమా వేగంగా గాల్లో తేలుకుంటూ పోతున్న విమానంలో ఉన్న అతను ఐదో పేజీ తిప్పాడు.

'విమానం కిందకు దిగాలంటే 'ఈ పుస్తకం 2వ వాల్యూమ్ ' కొనండి' అని ఉంది.

ఇందులో నీతి ఏంటంటే... విమానం అయినా... అధికారం అయినా... ఒక్క అవకాశం వచ్చింది కదా అని అనుభవం లేకుండా ఎక్కితే... సర్వ నాశనం కాక తప్పదు.

నడపడం అంటే బటన్ నొక్కడమే కాదు... సమర్ధత అనుభవం కూడా ఉండాలి.

**- రావి రామ్మోహన్‌రావు**

# క్రేజు పాయె.. కామెడీలా మారె!

- **పాపం ఉద్యోగులు**
- **ఉద్యోగసంఘ నేతలకు పోయిన విలువ**
- **బాబు హయాం వరకూ వెలిగిన సంఘాలు**
- **జగన్ జమానాలో కరిగిపోయిన వైనం**
- **బాబు హయాంలో నేతలకు ఎప్పుడంటే అప్పుడు అపాయింట్‌మెంట్లు**
- **జగన్ జమానాలో నేతల ముఖం చూడని అవమానం**
- **బాబు హయాం వరకూ పాలకులను బెదిరించిన సంఘాలు**
- **జగన్ హయాంలో జీతాల కోసం దేబిరించే దయనీయం**
- **భజన సంఘాల్లా మారిన కొన్ని ఉద్యోగ సంఘాలు**

**(ఎం.ఎస్ రాజు)**

ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులంటే పాలకులకు హడల్. ఇక ఉద్యోగ సంఘ నేతలంటే వణికిపోవలసిందే. మొండివాడన్న పేరున్న ఎన్టీఆర్ లాంటి నేతనే, సెక్రటేరియేట్‌లో రోడ్డుమీద పడుకునేలా చేసిన ఘనత ఉద్యోగ సంఘాలది. దానితో ఉద్యోగులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా, మళ్లీ అధికారంలోకి రాదన్న భావన స్థిరపడింది.

దానితో పాలకులెవరైనా ఉద్యోగులను ఇంటి అలుళ్లలెక్క చూసుకునేవారు. ఒకసారి చేదు అనుభవం చవిచూసిన చంద్రబాబు.. ఆ అనుభవంతో విభజిత రాష్ట్రంలో వారికి ఎలాంటి కష్టం కలగకుండా చూసుకున్నారు. సచివాలయ ఉద్యోగులకు వారానికి ఐదురోజులు పనిచే స్తే చాలన్నారు. వారికోసం హైదరాబాద్ నుంచి అమరావతికి ట్రైె లు కూడా వేయించారు. అడిగిన వెంటనే ఉద్యోసంఘ నేతలకు అపాయింట్‌మెంట్లు ఇచ్చారు.

అయితే ఆ గౌరవం వారికి ఏమాత్రం సరిపోలేదు. ఎన్నికలకు ముందు.. మీకు' నేనున్నా, నేను విన్నా'నంటూ జగన్ వేసిన దీర్ఘ ప్రసంగం, వారిని ఆనందపరవశులను చేసింది. దానితో ఉద్యోగులు రెండుచేతులతో ఓట్లేసి జగనన్నను గెలిపించారు. ఆ మాట ఓ ఉద్యోగనేత వేదనాపూరిత స్వరంతో వెల్లడించారు.

మరి ఉద్యోగులు ఏమైనా సాధించారా అంటే శూన్యం. ఉద్యోగ నేతలను జగనన్న దేకిందే లేదు. కానీ ఈ ఐదేళ్లలో జగనన్న ఉద్యోగుల దూల తీర్చేశారన్న కితాబు.. ఎగబడి గెలిపించినందుకు తగిన శాస్తి జరిగిందని, మెటికలు విరిచేస్తున్న సౌండ్లు మాత్రం జనక్షేత్రంలో వినిపిస్తున్నాయి. చివరాఖరకు దశాబ్దాల నుంచి పోరాడి సాధించుకున్న క్రేజు స్థానంలో ఉద్యోగ నేతలు కామెడీపీసుల్లా మారిన విషాదం!

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి చూసి మిగతా ప్రపంచం అంతా విస్తుపోతోంది. మొన్నటి దాకా వాడు మగాడ్రా...బుజ్జీ అన్నోళ్లే , ఇప్పుడు వాళ్ల అవస్థలు చూసి నవ్వుకుంటున్నారు. కొంతమందేమో .. సర్కార్ నౌకరీ చూసుకొని రెచ్చిపోయారుగా మీకు ఇలాగే జరగాలంటూ అసూయతో ఆనందపడుతున్నారు. మరికొంతమంది మాత్రం.. అయ్యో పాపం ప్రభుత్వం ఉద్యోగులకు ఈ పరిస్థితి ఏంటి?...ఇలా ఇంతకుమెందెప్పుడూ మిమ్మల్నిట్లా చూడలేదే అని జాలి చూపుతున్నారు.

మొత్తంగా చూస్తే గతమెంతో వైభవంగా సాగిన ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి.. నేడు ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేనంతగా విషాదంగా దిగజారిపోయింది. గవర్నమెంట్ ఉద్యోగులు జీతాల ఆలస్యం, సిపిఎస్,జిపిఎఫ్ ఇలా సమస్యల వలయంలో చిక్కుకొని సతమతమవుతున్న సంగతి సామాన్యులకు కూడా తెలిసిపోయిది. దీంతో ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగుల ఇక్కట్ల గురించి మెయిన్ స్ట్రీమ్ మీడియా సింపతీ స్టోరీలు రాస్తుంటే.. మరోవైపు సోషల్ మీడియాలో మాత్రం లెక్కనేనన్ని జోక్స్, మీమ్స్,స్పూఫ్స్ తో వీళ్ల ఫుల్ కామెడీ ఐటెమ్స్ గా మారిన పరిస్థితి కనిపిస్తోంది.

సుమారు రెండేళ్లుగా సోషల్ మీడియాలో ఫన్ క్రియేషన్ కు తామే ముడిసరుకుగా మారతామని, ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడూ ఊహించి ఉండరు.ఇలా ఈ రకంగా ప్రభుత్వ ఉద్యోగుల క్రేజ్ ని దారుణంగా దెబ్బతీసిన ప్రభుత్వంగా, జగన్ సర్కార్ హిస్టరీలో ఒక స్పెషాలిటీని సొంతం చేసుకుంది.

అసలు ఎపిలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎందుకీ పరిస్థితి వచ్చింది?...అందుకు కారణాలు ఏమిటి?...ఇందుకు బాధ్యులు ఎవరు?...కారణాలేమైనా కోల్పోయిన తమ పునర్వైభవాన్ని గవర్నమెంట్ ఉద్యోగులు తిరిగి పొందగలుగుతారా?...అలా జరగడం సాధ్యమేనా?...అంటే ఈ ప్రశ్నల అన్నింటికీ సమాధానం వైసీపీ ప్రభుత్వమేనని ఉద్యోగ సంఘాలన్నీ ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల రాష్ట్ర ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. ఆ ఫ్రస్టేషన్ ని కొంతకాలంగా తప్పదన్నట్లుగా ఎలాగోలా ఓర్చుకున్న ఉద్యోగులు



ఇక మావల్ల కాదంటూ బరస్టయిపోతున్నారు. ఉత్తరాంధ్ర,కోస్తా, రాయలసీమ అని తేడా లేకుండా అన్ని చోట్లా ఉద్యోగులు తమ అసహనాన్ని పలు రూపాల్లో ప్రదర్శిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) నేరుగా ఏపీ ప్రభుత్వం పైనే గవర్నర్ కు ఫిర్యాదు చేయడంతో సమస్య తీవ్రతను ప్రపంచం మొత్తానికి ఎలుగెత్తి చాటినట్లయింది. గవర్నర్ హాఫీజ్ ని కలిసి తమ జీతాల విషయంలో ఒక కొత్త చట్టం చేయాలని కోరుతూ, ఆయనకు ఏపీజీఈఏ వినతిపత్రం అందించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది.

గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ విధంగా ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వంపైన ఫిర్యాదు చేసే పరిస్థితి రావడం వింతగా మారింది. ఎన్నికలు సమీపించిన తరుణం కావడంతో ఈ విషయం రాజకీయంగానూ దుమారం రేపుతోంది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల ఈ చర్య ఏపీ ప్రభుత్వానికి గట్టి షాక్ ఇచ్చింది.

ఈ పరిణామాన్ని అసలు ఊహించని వైసీపీ ప్రభుత్వం ఉద్యోగుల సంఘం తీరుపై నారాజ్ అయింది. ఏపీజీఈఏ గవర్నర్‌ని కలిసి ఫిర్యాదు చేయడం, ఆ వెంటనే మీడియాతో మాట్లాడటంపై మండిపడిన జగన్ సర్కార్ , ఆ సంస్థ గుర్తింపుని రద్దు చేసే చర్యలను చేపట్టింది. ఆ క్రమంలో మీపై ఎందుకు చర్యలు తీసుకోరాదంటూ ఏపీజీఈఏని సంజాయిషీ కోరుతూ నోటీసులు జారీ చేయడం కూడా జరిగింది.

ఉద్యోగ సంఘాల నేతల ఫిర్యాదుపై ఏపీ ఆర్థిక శాఖ ప్రధాన



కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ స్పందిస్తూ.. అసలు ఏ రాష్ట్రంలో ఒకటో తారీఖునే జీతాలు ఇస్తున్నారో చెప్పండి?...అని ఎదురుదాడికి దిగారు. గత ప్రభుత్వం ఏమైనా ఫస్ట్ తారీఖునే జీతం ఇచ్చిందా?..పోనీ ఇప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకటో తేదీనే వేతనాలు వస్తున్నాయా..?..ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఎప్పుడూ ఒకటో తేదీనే జీతాలు వచ్చిన దాఖలాలు లేవు అని సూక్తిముక్తావళి వినిపించారు.

అయినా బిల్లుల అప్ లోడింగ్..ప్రాసెసింగ్ చేయటానికి కొంత సమయం పడుతుంది...దాన్ని కూడా తగ్గించే ప్రయత్నంలో ఉన్నాం...ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపించాలని చూడడం సరికాదన్నారు. కోవిడ్ సంక్షోభంలో కూడా క్రమం తప్పకుండా జీతాలు ఇచ్చిన విషయం ఒక్కసారి గుర్తు చేసుకోమన్నారు. రావత్ గారు వైసీపీ నేతలు కూడా ఈర్ష్యపడేలా చేసిన ఆ ప్రకటన ఉద్యోగులను హతాశులను చేసింది.

దీంతో అసలే సకాలంలో జీతాలు అందక నానా అవస్థలు పడుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు, రావత్ స్పందనతో మళ్లీ మండిపోయింది. ప్రభుత్వం తమని ఎంత బెదిరించినా తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకూ పోరాడుతూనే ఉంటామని మరోమారు స్పష్టం చేశారు. జగన్ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సీపీఎస్ రద్దు, పీఆర్సీ సమస్యల పరిష్కారం విషయంలో అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా మడమ తిప్పేశారని ఒక్క వైసీపీ అనుకూల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తప్ప, మిగతా అన్నీ యూనియన్లు ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి.

నెలల తరబడి తమ జీపీఎఫ్ బిల్లులు, పెండింగ్‌లో ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం తమ జీపీఎఫ్‌కి సంబంధించిన సొమ్మును సైతం దారి మళ్లించిందని, అందుకే ఈ పరిస్థితి నెలకొందని వివిధ ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపిస్తుండటం గమనార్హం.

ప్రభుత్వ ఉద్యోగుల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తి ఆయా ఎంప్లాయిస్ యూనియన్ నేతల మీద ఒత్తిడిని పెంచుతోంది. ఉద్యోగుల ప్రశ్నలవర్షం ధాటిని తట్టుకోలేకపోతున్న యూనియన్ల నాయకులు, ప్రభుత్వం పై తమ విమర్శల దాడిని మరింత తీవ్రం చేశారు. వీరిలో గతంలో పీఆర్సీ సహా వివిధ ఒప్పందాల విషయంలో, జగన్ సర్కార్ వైఖరిని సమర్థించిన నాయకులు కూడా ఉండటం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది.

ఏపీ ఎన్జీవో, అమరావతి జేఏసీ వంటివి కూడా వైసీపీ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేస్తుండటమే ఇందుకు నిదర్శనం.

ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన గురించి ఉపాధ్యాయ సంఘం నేత, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు విశ్లేషిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల విషయంలో ఏపీ ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా ఉందనే అభిప్రాయం కలుగుతోందని అభిప్రాయపడ్డారు. అందుకు వైసీపీ ప్రభుత్వ తీరు అనుసరిస్తున్న విధానాలే ప్రధాన కారణంగా ఆయన విశ్లేషించారు. ఉద్యోగుల జీపీఎఫ్ బిల్లులు, డీఏ చెల్లింపు వంటి విషయంలో జరుగుతున్న తీవ్ర జాప్యం వారిని ఇక్కట్లపాలు చేస్తోందన్నారు.

ఒకవైపు సామాజిక పెన్షన్లు ప్రతి నెలా ఒకటో తేదీన అందించడం ద్వారా మంచి పేరు తెచ్చుకున్న జగన్ సర్కార్.. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్ల విషయంలో ఎందుకు ఇంత ఆలస్యం చేస్తుందనే అభిప్రాయం కలగడంలో వింతేముందన్నారు. సీపీఎస్ తో సహా అనేక విషయాల్లో ఉద్యోగులకు వ్యతిరేకంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మరి ప్రభుత్వం తన తీరు మార్చుకోకుండా, ఉద్యోగ సంఘాలను తప్పుబట్టడం వల్ల నష్టమే గానీ ఏ మాత్రం ప్రయోజనం ఉండదని తేల్చేశారు.

ఒకప్పుడు పాలకులను గడగడలాడించిన ఉద్యోగనేతలు, ఇప్పుడు జగనన్నను చూసి గడగడ వణికిపోవడమే ఉద్యోగ సంఘాల ఇమేజీని డామేజీ చేశాయి. పోరాటాలు చేసినా ఫలితం లేకపోవడంతో ఇచ్చిందే పదివేలనుకుని భయంతో బతుకుతున్న ఉద్యోగుల విషాదం ప్రజలను విస్మయపరుస్తోంది.

ఇదంతా ఒక ఎత్తయితే ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి గురించి ఏకంగా పార్లమెంట్ లో ప్రస్తావన రావడం జగన్ సర్కార్ ప్రతిష్టను మరింత దెబ్బతీసింది. ఫిబ్రవరి 4న లోక్ సభలో శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా సరిగ్గా చెల్లించట్లేదని అన్నారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి పనుల కోసం రూపాయి కూడా వినియోగించడంలేదని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం ఆర్థిక క్రమశిక్షణను పాటించడం లేదని,ఎఫ్ఆర్‌బీఎం పరిధిని మించి అప్పులు తీసుకుంటోందని దుయ్యబట్టారు.

ఇక లోక్‌సభ సమావేశాలున్న ప్రతి సందర్భంలోనూ.. వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు, ఉద్యోగులకు సక్రమంగా జీతాలివ్వలేని జగన్ ప్రభుత్వ వైఫల్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు.

ఉద్యోగులు దాచుకున్న డబ్బులను కూడా వాడుకున్న జగన్ ప్రభుత్వం పై చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేయడం, అప్పట్లో ప్రభుత్వానికి తలకొట్టేసేలా చేసింది.

ఇదండీ ఎపిలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. ఇక ఇప్పుడు ఎన్నికల ఘంటారావానికి సమయం ఆసన్నమయింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. మరి ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు ఏమి చేస్తారు? ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు తమకు ఏవైతే హామీలిచ్చారో అవి ఇప్పటికిప్పుడు తేల్చేయాల్సిందే అని పట్టుబడతారా?

లేక ఇంక చేసేదేముందిలే.. మళ్లీ కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అప్పుడు చూసుకుందాం అని చతికలబడతారా?... ఒకవేళ జగన్ ప్రభుత్వం ఏవైనా కంటితుడుపు చర్యలు చేపడితే వాటితో సర్దుకుంటారా? చూడాలి. ఏదేమైనా ఏమి చేసినా పాపం ఉద్యోగుల ఇజ్జత్ తీసిన గవర్నమెంట్ గా, జగన్ చరిత్రలో నిలిచిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 02, మార్చి 2024



## టిడిపి జనసేన కూటమి జోరు

# వైసిపి బేజారు...



## గుంటూరు జిల్లాలో సీన్ రివర్స్

## వచ్చే ఎన్నికల్లో వైసీపీకి కేవలం ఒక్క సీటు మాత్రమే

## అంతర్గత సర్వేలలో వెల్లడి

(వాసిరెడ్డి రవిచంద్ర)

రాజకీయ ఉద్దండుల జిల్లా గుంటూరు జిల్లా. చైతన్య వంతమైన ఓటరున్న ప్రాంతంగా అనేకమంది మహనీయులను అందించింది ఈ ప్రాంతం.విలక్షణమైన తీర్పునిచ్చే మిర్చి ఘాటుతో ఉంటుంది గుంటూరు ఓటర్ నాడి. వైసీపీ పరిస్థితి 2024 ఎన్నికల్లో గత ఎన్నికలతో పోలిస్తే సీన్ రివర్స్ గా కనిపిస్తుంది.రాజధాని అమరావతి ప్రాంతం ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 అసెంబ్లీ స్థానాలు మూడు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. నరసరావుపేట గుంటూరు బాపట్ల పార్లమెంట్ ల పరిధిలో ఈ జిల్లా ఉంది. ఇందులో బాపట్ల ఎస్సి రిజర్వ్ ఎంపీగా ఉంది.ఎమ్మెల్యేల 17 లో తాడికొండ, పత్తిపాడు రిజర్వ్ నియోజకవర్గం.2019 ఎన్నికలలో వైసీపీకి 15 అసెంబ్లీ రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించిన ప్రాంతం. కేవలం తెలుగుదేశంకు గుంటూరు-2, రేపల్లె మాత్రమే దక్కాయి అయితే గుంటూరు పశ్చిమ నుండి గెలిచిన మద్దాలగిరి ఆ తరువాత వైసీపీ పంచన చేరారు. మూడు ఎంపీలలో జగన్ ప్రభంజనంలో సైతం గుంటూరు ఎంపీగా గల్లా జయదేవ్ విజయకేతనం ఎగరవేశారు. నరసరావుపేట వైసీపీ ఎంపీగా కృష్ణదేవరాయలు, బాపట్ల వైసీపీ ఎంపీగా నందిగం సురేష్ గెలుపొందారు. ఈసారి పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. మూడు ఎంపీలు తెలుగుదేశం ఖాతాలో పడనున్నాయి ఇలా గుంటూరు జిల్లాలో ఈ ఐదేళ్లలో వైసిపి చేసిన అరాచక పాలనతో ప్రజలు గొంతెత్తి చాటుతున్నారు. అంతేకాక తెలుగుదేశానికి బలమైన ప్రాంతం రాజధాని ప్రాంతం కావడం గమనార్హం. ప్రధానంగా రైతుల త్యాగ ఫలితంగా 33 వేల ఎకరాలు భూమిలో విశాలంగా నిర్మించాలని అమరావతి రాజధానిని తలపెట్టారు. దీన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విచ్ఛిన్నం చేయడం గుంటూరు జిల్లాలో ఓటర్ వ్యతిరేకతకు ప్రధాన కారణమైంది. మూడు రాజధానులు పేరుతో భూములు ఇచ్చిన రైతుల పై జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా దాష్టికం ప్రదర్శించడం, న్యాయస్థానా లను నమ్ముకొని రాజధానిని కాపాడుకోవడం వంటి అంశాలు అధికార పార్టీకి ఎదురు దెబ్బ తగిలే విధంగా ఉంది. కాపు సామాజిక వర్గం బలంగా ఉన్న ఈ గుంటూరు జిల్లాలో జనసేనతో పొత్తు తెలుగుదేశానికి ఎదురులేని విజయానికి సంకేత%శీ% కానుందని వినిపిస్తున్నాయి. మరోవైపు అధికార వైసిపి అభ్యర్థుల ఎంపిక కూడా గందరగోళంగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలను పలువురిని వేరే నియోజకవర్గాలకు మార్చడం వికటించటం ఖాయం గా కనిపిస్తోంది.అంతేకాక ప్రకటించిన అభ్యర్థులను కూడా మరోసారి మార్పులు చేశారు. ఇలా అభ్యర్థులు ఎంపికలు కూడా వైసిపి గందరగోళంగా ఉండడం, తెలుగుదేశం జనసేనలో అనుకూల వాతావరణానికి దారితీస్తుంది.

ఇప్పటికే జిల్లాలో తెలుగుదేశం 17 నియోజకవర్గాల్లో 12 నియోజకవర్గాలు ప్రకటించింది అనేకమంది ఉద్దండులు తెలుగుదేశం నుండి గుంటూరు జిల్లాలో పోటీలో ఉన్నారు. టిడిపి సీనియర్ నాయకులు నారా లోకేష్, దూళిపాళ్ల నరేంద్ర కుమార్, జీవి ఆంజనేయులు,కన్నా లక్ష్మీనారాయణ, తెనాలి శ్రావణ్ కుమార్, అనగాని సత్యప్రసాద్, పత్తిపాటి పుల్లారావు వంటి అనేక మంది ముఖ్య నేతలు ను తెలుగుదేశం రంగంలో



దించింది. వీరి గెలుపు నల్లేరు మీద నడకగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. మరో ఐదు కూడా వచ్చే వారంలో తెలుగుదేశం ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసింది. అదేవిధంగా ఎంపీ అభ్యర్థుల విషయంలో కూడా తెలుగుదేశం బలమైన అభ్యర్థులను రంగంలో దించుతుంది. గుంటూరు ఎంపీ అభ్యర్థిగా ఎన్నారై డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ను రంగంలో దింపింది. అదేవిధంగా నరసరావుపేట ఎంపీగా గతంలో వైసీపీ ఎంపీగా పనిచేసి అసంతృప్తితో ఆ పార్టీకి రాజీనామా చేసిన యువకుడు విద్యావేత్త లావు శ్రీకృష్ణదేవరాయలను రంగంలో దింపుతుంది. ఇక బాపట్ల ఎంపీ అటు అధికార పార్టీ ఇటు తెలుగుదేశం ఇంకా ప్రకటించాల్సి ఉంది.వైసీపీ నరసరావుపేట ఎంపీగా సామాజిక నేపథ్యమంటూ నెల్లూరు నుండి అనిల్ కుమార్ యాదవ్ ను తీసుకురావడం ఆ పార్టీలో వివాదాస్పదంగా మారింది. ఇక గుంటూరు ఎంపీ అభ్యర్థిగా సీనియర్ వైసీపీ నేత ఉమారెడ్డి వెంకటేశ్వర్లు కొడుకు వెంకటరమణాను రంగంలోకి దించినప్పటికీ ఆయన పోటీకి నిరాసక్తత ప్రదర్శించడంతో ఆయన బావ ప్రస్తుత పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య ను పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించారు. గతంలో గుంటూరు అభ్యర్థిగా ప్రముఖ క్రికెట్ అంబటి రాయుడును పరిచయం చేయడం, ఆయన వైసీపీలో చేరడం చేరిన వారంలోపే పార్టీకి గుడ్ బై చెప్పడం ఇలా వైసీపీ ఎంపీ అభ్యర్థుల ఎంపిక గందరగోళంగా మారింది. ఇక బాపట్లకు సిట్టింగ్ ఎంపీ నందిగం సురేష్‌కి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా సత్తెనపల్లి చెందిన మంత్రివర్యులు అంబటి రాంబాబు సోదరుడు అంబటి మురళికి ఇవ్వడం కూడా అక్కడ అధికార పార్టీలో అసంతృత్తులు మొదలయ్యాయి.

గతంలో పోటీ చేసి ఓడిపోయిన రావి వెంకటరమణ మురళి కూడా ఎంపిక పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అదేవిధంగా గుంటూరు 2 అభ్యర్థిగా చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రస్తుతం మంత్రివర్యులు విడుదల రజినిని ప్రకటించడం కూడా ఇక్కడ ఉన్న కొందరు వైసిపి ముఖ్య నేతలకు మింగుడు పడని విషయంగా మారింది. తెలుగుదేశాన్ని వీడి వైసీపీలో చేరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వైశ్య సామాజిక వర్గానికి చెందిన మద్దాల గిరిని పక్కన పెట్టడం కూడా ఆయన వర్గం జీర్ణించుకోలేక పోతుంది. వైసీపీ ముఖ్య నేతలు లేళ్ల అప్పిరెడ్డి వంటి ముఖ్య నేతలు రజిని ఎంపిక పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇక చిలకలూరిపేటలో నూతన అభ్యర్థిగా రాజేష్ ను నియమించడం కూడా అక్కడ పార్టీలో నేతలు ఇష్టపడడం లేదు. పత్తిపాడు ఎస్సీ నియోజకవర్గం నుండి బాలకోటయ్యను తీసుకువచ్చారు.

ఇలా అనేక నియోజకవర్గాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర అసంతృప్తి ఉంది. మంగళగిరిలో సిట్టింగ్ ఎమ్మెల్యే సీనియర్ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కనపెట్టి గంజి చిరంజీవిని ప్రకటించడం, ఆయన పార్టీకి రాజీనామా చేయడం కాంగ్రెస్ పార్టీలో చేరడం, తిరిగి బుజ్జగింపులపర్వంతో తిరిగి వైసీపీలో చేరడం వంటి పరిణామాలు పార్టీలో ఉన్న గందరగోళ పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇక సత్తెనపల్లి నుండి అంబటి రాంబాబు కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డిని పోటీలో దించుతారని కూడా ప్రచారం జరుగుతుంది.

ఇలా అనేక నియోజకవర్గాల్లో వైసీపీలో అసంతృప్తులు రగిలిపోతుండగా తెలుగుదేశం జనసేన కూటమి దూసుకుపోతుంది. ఒక్క గుంటూరు 1,నరసరావుపేట నియోజకవర్గాల్లో మాత్రమే వైసిపి పోటీని ఇచ్చే పరిస్థితి.మిగితా అన్ని నియోజకవర్గాల్లో జనసేన టిడిపి కూటమి అభ్యర్థుల సానుకూల గాలివీస్తుండడం స్పష్టంగా కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో జిల్లాలో 16 స్థానాలు ఈ కూటమి అభ్యర్థులు గెలుచుకునే అవకాశం స్పష్టంగా ఉన్నట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి. ఎంపీలు మూడు వీరికి ఖాతాలోనే పడే అవకాశాలు ఉన్నాయి. వ్యూహాత్మకంగా గుంటూరు జిల్లాలో తెలుగుదేశం జనసేన కూటమి అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు అన్నింటిలో ముందుండి పనిచేస్తుంది.ఇలా గత ఎన్నికలతో పోలిస్తే 2024 ఎన్నికల్లో వైసీపీ సీన్ రివర్స్ అని చెప్పవచ్చు.

# వందెకరాల చెరువు మాయం

### మా చెరువు కనిపించడం లేదు సారూ..

### వంద ఎకరాల చెరువు మాయం

### ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు

### ఎమ్మెల్యే చెవిరెడ్డి సుందరీకరణ పేరుతో ఆ చెరువులో కోట్లు తగలేశారు

### 48 గంటల్లో చర్యలు చేపట్టకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక

### ఏపీ ఓబీసీ ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ వినూత్న రీతిలో నిరసన

### అవాక్కయిన పోలీసులు

### తిరుపతిలో విచిత్రమైన కేసు

తిరుపతి, మహానాడు:

మనుషులు మాయమవుతుండటం చూశాం. నగలు మాయమవుతుండం చూశాం. ఇళ్లలో పెంపుడు జంతువులు మాయవవుతుండటం చూశాం. మొన్నామధ్య మంత్రి కాకాణి నియోజకవర్గంలో ఏకంగా కోర్టులో పత్రాలే మాయమవడం చూశాం. కానీ ఏకంగా ఒక వందెకరాల చెరువు.. అది కూడా 180 ఎకరాల ఆయకట్టుతో పచ్చటిపొలాల మధ్య కనిపించే సువిశాల చెరువు మాయమవడం మీరెప్పుడైనా విన్నారా? కన్నారా? లేదు కదా?.. కానీ చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోకవర్గంలో, అచ్చంగా వందెకరాల చెరువును కాకులు ఎత్తుకెళ్లాయట. డజన్ల సంఖ్యలో వచ్చిన మొసళ్లు మింగేశాయట.

సహజంగా కనిపించకుండా పోయిన వారి గురించి పోలీసులకు ఫిర్యాదు చేస్తారు కాబట్టి.. ఆ సుధాయాదవ్ అనే అమాయకుడు కూడా.. ఉద్యోగం కావాలని స్వాతిముత్యం








సినిమాలో సోమయాజులు చుట్టూ కమలహాసన్ తిరిగినట్లు... "మా చెరువు కనిపించడం లేదు. కొంచెం కనిపెట్టి మాకు ఇప్పించండి" అని అభ్యర్ధించారట.

దానితో బిత్తరపోయి, జుట్టుపీక్కున్న పోలీసులు 'ఒరే సామి.. ఇది మా పనికాదు. పోయి ఆర్డీఓను కలువు. అయినా చెరువు కనిపించకపోవడమేమిట్రా సామి' అని సర్దిచెప్పి పంపేశారట. ఇంతకూ కనిపించని ఆ వందెకరాల చెరువు కథేమిటి?.. అసలు లేని చెరువు సుందరీకరణ పేరుతో, అదే చెరువులో కోట్లు తగలేయడమేమిటి? ఎవరీ సుధా యాదవ్? ఆయన బాధేమిటో ఓసారి చూద్దాం రండి!

తిరుపతిలో విచిత్రమైన మిస్సింగ్ కేసు నమోదైంది. తమ చెరువు కనిపించడం లేదని, తప్పిపోయిందంటూ ఓ వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. చెరువును వెతికిపెట్టాలంటూ ఎమ్మార్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 48 గంటల్లో దీనిపై చర్యలు తీసుకోవాలని లేకపోతే పోరాటం ఉద్ధృతం చేస్తామంటూ హెచ్చరిస్తున్నారు.

తిరుపతిలో ఇదొక వెరైటీ మిస్సింగ్ కేసు.. పోలీసులే ఈ ఫిర్యాదు చూసి షాక్ అయ్యారు. సాధారణంగా పిల్లలు తప్పి పోయారనో లేదా ఇంట్లో వాళ్లు కనిపించలేదంటూనో పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులు రావటం చూస్తుంటాం. తప్పిపోయిన తమవారిని వెతికిపెట్టాలంటూ వారి కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ గడప తొక్కుతుంటారు. కానీ.. తిరుపతి జిల్లా ఎమ్మార్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విచిత్రమైన ఘటన జరిగింది.

చిన్నప్పటి నుంచి తాను చూస్తూ పెరిగిన చెరువు కనిపించడం లేదంటూ ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. మా చెరువు కనిపించడం లేదు.. ప్లీజ్ వెతికిపెట్టండి సార్.. అంటూ పోలీసులను ఆశ్రయించాడు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో సుమారు వంద ఎకరాల చెరువు కనిపించకుండా పోయిందనీ.. వెతికి పెట్టాలంటూ ఏపీ ఓబీసీ ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

ఈఎస్ఐ హాస్పిటల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు చెరువు ఎక్కడున్నావ్.. చెరువు మిస్సింగ్ అంటూ ప్లకార్డులు చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో చెరువు కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశారు. దీంతో ఎమ్మార్ పల్లి పోలీసులు షాక్ అయ్యారు. ఇలాంటి భూమికి సంబంధించి విషయాలు రెవెన్యూ అధికారుల వద్ద తేల్చుకోవాలంటూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు సుందరీకరణ పేరుతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోట్ల రూపాయలు తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) నిధులు ఆ చెరువులో పోశారని సుధాయాదవ్ ఆరోపించారు.

గతంలో పేరూరు చెరువు, స్వర్ణముఖి నుంచి కాలువలు ద్వారా తుమ్మలగుంట చెరువుకు నీళ్లు వచ్చేవని అన్నారు. తుమ్మల గుంట చెరువు కారణంగా ఆ చుట్టుపక్కల సుమారు180 ఎకరాల ఆయకట్టుతో పొలాలు పచ్చగా, గ్రామాలు పుష్కలంగా ఉండేవన్నారు. అయితే ప్రస్తుతం చెరువులోకి నీళ్లు వచ్చే మార్గం లేకుండా పోయిందని సుధాయాదవ్ విమర్శించారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయి చుట్టుపక్కల గ్రామాల్లో తాగునీటికి కూడా ఇబ్బందులు వస్తున్నాయని ఆరోపించారు.

వరదలు వస్తే ఆ నీరంతా తిరుపతిని ముంచెత్తుతోందన్న సుధాయాదవ్.. తుమ్మలగుంట చెరువు విషయంలో ఇటీవలే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చర్యలు తీసుకోవాలని సూచించిందని చెప్పారు.ఈ నేపథ్యంలోనే కనిపించకుండా పోయిన తుమ్మల గుంట చెరువును వెతికిపెట్టమని పోలీసులను, ఆర్డీవోను కోరినట్లు సుధాయాదవ్ చెప్పారు. తమ ఫిర్యాదుపై 48 గంట ల్లోగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు